ఆంధ్ర సచిత్ర వార పత్రిక

40. పైసల
14-6-68



లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ





మేలిరకం "డస్ట్" టీలలో సాటిలేనిది

ఈ టీతో మీరు కమ్మని,
చిక్కని బంగారు
ఛాయగల టీ
కప్పుల వెంబడి కప్పులు అతి త్వరలో
తయారుచేయగలుగుదురు. ఈ పానీయమును
మీరే త్రాగి చూడండి అతిధులకుకూడా
ఇవ్వండి మీరు తప్పక సంతోషముతో
వికసిస్తారు అవును మీ ఆనందభరితులైన
అతిధులుకూడాను. లిప్టన్స్ హిమాలయన్
గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం టీలలో
నిజంగా అద్వితీయమైనది.

లిప్టన్స్ అంటే మంచి టీ

LIPTON

LHGC-5(TEL)

మీరు కొనువాటిలో నమ్మకం ఎలా కుదురుతుంది?



దీనివల్ల!


బట్టలు కొనేటప్పుడు కేవలం రంగు, డిజైను మాత్రము చూడవద్దు. బట్టయొక్క శ్రేష్ఠత మాటేమిటి? ఉతుకులకు తట్టుకోగలదా? కొన్ని నెలల తర్వాత కొత్తదనం నిలిచియుంటుందా?

బట్టమీద లాల్‌భాయ్ ట్రేడ్‌మార్కు ఉంటే పై ప్రశ్నలన్నిటికి "అవును"ని జవాబీయవచ్చును. లాల్‌భాయ్ గ్రూపుకు చెందిన మేము సంవత్సరాల తరబడి శ్రేష్ఠమైన బట్టలు తయారుచేయుచున్నాము. మా ఏడు మిల్లులలో మూడు శతాబ్దాల అనుభవాన్ని ఆధునిక సాంకేతిక పద్ధతులతో చేర్చి వర్తమానకాల వైఖరులకు అనుకూలంగా నుండు బట్టలను తయారుచేయుచున్నాము. కొనువాటిలో నమ్మకముండాలంటే, బట్టలమీద లాల్‌భాయ్ ట్రేడ్‌మార్కు కోసం వెతకండి.

లాల్‌భాయ్ గ్రూప్

ది అర్‌విండ్ మిల్స్ లిమిటెడ్
ది రాయ్‌పూర్ మ్యాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్
ది అశోక మిల్స్ లిమిటెడ్
ది సరస్‌పూర్ మిల్స్ లిమిటెడ్
ది అరుణా మిల్స్ లిమిటెడ్
ది అహమ్మదాబాద్ న్యూకాటన్
ది నూతన్ మిల్స్ లిమిటెడ్


మెత్త-మెత్తటి ఇడ్లీలు



అంతటా సరిసమానంగా వండబడతాయి


అల్లాగ PREETT ప్రీట్ స్టీమ్-ఇట్ మాత్రమే వాటిని అల్లాగ చెయ్యగలదు!

అమూల్యమైన వంట పదార్థములను పాడుచెయ్యకండి. ప్రీట్ స్టీమ్-ఇట్ ప్రతిసారి సరియైన ఇడ్లీలను తయారు చెయ్యగలదు. ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్‌యొక్క అదనపు సదుపాయము మీకు వున్నట్లయితే సరిగ్గా 7 నిమిషాలలో అవుతుంది. లేకపోతే మీ మామూలు పాత్రలు చాలును. అన్ని ఇబ్బందులు లేకుండా చేస్తుంది!



ప్రెస్టీజ్ కుక్కర్‌యొక్క ఏ మోడల్‌లోనైనా పట్టే విడదీయగలిగే పెల్లి మన్నికైన, సులభంగా శుభ్రపరచి, పాలిష్ చేయగలిగే అల్యూమినియంతో అది తయారుచేయబడినది. 12 ఇడ్లీలు '77' మరియు '777'లోను, 16 హై-డోమ్ మరియు సూపర్ హై-డోమ్‌లోను, 24 సీనియర్‌లోను తయారవుతాయి. ప్రీట్ స్టీమ్-ఇట్ కేక్‌లు, పుడ్డింగ్‌లు మీకు కావలసినవి వేటినైనా తయారుచేస్తుంది.

షాపులో మీరు ప్రీట్ స్టీమ్-ఇట్ కొనాలని చూస్తుంటే,
ప్రీట్ సాస్‌పాన్‌లు మరియు స్కిల్లెట్‌ల శ్రేణిని చూడండి.



PREETT ప్రీట్ డీలర్ నుండి Prestige ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్ కొనండి

ఉత్పాదకులు: టిటి. (ప్రైవేట్) లిమిటెడ్ బెంగుళూరు-16

ఉత్తరాలు

గతవారం ప్రారంభించిన 'రాగమయి' సీరియల్ నవల రచయిత్రి శ్రీమతి ఝాన్సీ లక్ష్మిగారు పంపిన ఫోటో, జీవిత వివరాలని ఈ దిగువ ప్రచురిస్తున్నాము. —సం.

'కళాశాల జీవితం రుచిచూశాను. మా వారు రైల్వేలో ఇంజనీరు. మాకో పాప వుంది. మేము ప్రస్తుతం జయపూర్ (రాజస్థాన్)లో ఉంటున్నాము.

'నా మొదటినవల 'అమృతహృదయాలు' సాహితిలో ప్రచురింపబడింది. రెండవ నవల



శ్రీమతి ఉలమంచిలి ఝాన్సీలక్ష్మి

'జీవనవీణలు' యువలో ప్రచురింపబడింది. 'ఆ రెంటినీ పెంటగానే అభిమానించి నాకు లేఖలు వ్రాసిన పాఠకులకు కృతజ్ఞతలు. ఇప్పటికీ వ్రాస్తున్నవారికి వేవేమిన్నపాలను?

'అలాగే యీ నా 'రాగమయి'ని కూడా ఆదరించగలరని భావిస్తున్నాను.

'శరత్ నవల, స్నేహితులకు జాబులు వ్రాయడమన్నా నా కెంతో ఇష్టం.'

ముఖచిత్రం

24—5—68 నాటి పత్రికలో న్యాయదర్శిలేఖ చదువుతుంటే, "స్వర్గారోహణపర్వం"లోని అర్థం ఇదా? అని తెల్లముఖం వేయాల్సి వచ్చింది! భేష్! యీనాటికి మహాభారతాన్ని ఇంతగొప్పగా అర్థం చేసుకొన్నవారున్నారు లభించారు—మన అదృష్టంతోద్ది!! అనుమరి — 'పదిహేడు రోజుల కురుక్షేత్ర యుద్ధం' చదివిన వారుఅంతకన్నా మరేమివ్రాస్తారు?

'ధర్మపథం' బాగున్నది. "సీతాలు సమర్పించుకోవడంలోని అంతరార్థం విషయంలో నాకో సందేహం —అది బులుసువారి ద్వారా కూడా తీరలేదు. "ఆరు కొండలవంటిపుడరి పర్వాలనా అధిగమించి, దేవదేవునికి అర్పణ చేసుకోవడమే" తీని అర్థమని నా మిత్రులు కొందరు అన్నారు—నిజమా?!

సి. లలితమ్మ (హైదరాబాద్)

సీరియల్

మీరు ప్రచురించిన సీరియల్ "హృదయం చిగిర్చింది" మాకెంతో నచ్చింది. తే 31.5.68ది పత్రికలో దాని ముగింపుచూడగానే మేము విచారించేము. ఇంతతొందరగా అయిపోకుండా మరికొంచెం పొడిగించిఉంటే బాగుంటుందనిపించింది. అయినా నడిచినంతవరకు మంచి 'సస్పెన్సు'తో నడిపించిన రచయిత్రి కె. రామలక్ష్మిగారు తాను గొప్ప రచయిత్రినని మరొకసారి నిరూపించుకొన్నారు. కె. రామలక్ష్మిగారు యెంతేని అభినందనార్హురాలు.

అయిలవరపు సత్యవతి, కామేశ్వరి,
వెంకటశ్రీనివాసరావు (హైదరాబాదు)

* * *

'చీకటికడుపున కాంతి' 'హృదయం చిగిర్చింది' రెండు సీరియల్స్ చాలా చక్కగా నడుస్తున్నాయి. ఒకవారం వివరీతం శీర్షికలో కార్టూనులు నన్ను ఆకర్షిస్తున్నాయి. యిందుకు మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

మంకెల రామారావు, (కొంతమంచిలి)

విజ్ఞప్తి

కొంతమంది పాఠకులు తమ జాతకాల్ని రాయమంటున్నారు. అందునిమిత్తం డబ్బు పంపిస్తామని ఉత్తరాలు వ్రాస్తున్నారు. జ్యోతిషం నాకు వృత్తి కాదు. ఈశాస్త్రంలో పరిశోధన కేవలం నా కొక హాబీ. అందుచేత డబ్బుకోసం జాతకాలు రాయడం అనే ప్రశ్న ఉదయించదు. ఉచితంగానైనా ఫలితాలు చెప్పడానికి నాకు ప్రస్తుతం తీరుబడిలేదు. కాబట్టి యీ విషయాన్ని గమనించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మహేశ్, (మద్రాసు)

నెల్లూరులో 'నెఫ్కా' నాటక పోటీలు

నెల్లూరు ఫిలిం క్రిటిక్స్ అకాడమీ [నెఫ్కా] ఆధ్వర్యాన నెల్లూరులో 1968 అక్టోబరులో రాష్ట్రస్థాయిన నాటక, నాటిక, ఏకపాత్ర, బహుపాత్రాభినయాలలో పోటీలు భారీఎత్తున జరుగుతాయి. దరఖాస్తుఫారాలు, నిబంధనావళికి కార్యదర్శి, 'నెఫ్కా' నాటక కళాపరిషత్, నెల్లూరుకు వ్రాసి పొందవచ్చు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 14—6—'68
కీలకనామ సం॥ జ్యేష్ఠ మాసం బహుళ చవితి
సంపుటము: 60 సంచిక: 40

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక


ఫ్రాన్సులో కమ్యూని
నిష్టుల పథకాలు
కోరి తెచ్చుకునే
కష్టాలు
భాషా సమస్య
(పేలుడు పదార్థం)
కేంద్రంతో పోరాడాలని
నంబూద్రిపాద్ కోరిక కాని
మిశ్రమ ప్రభుత్వ
పక్షాలు దానికి
వ్యతిరేకం
మిశ్రమ
ప్రభుత్వం
పాంటిచేలోని
మైసూర్
ముఖ్యమంత్రి
గా నియ
మింబారు
నిజలింగప్ప

పాకిస్తాన్ పన్నాగాలు: మన కర్తవ్యం

పాకిస్తాన్ మళ్ళీ తన పాతపాట ప్రారంభించింది. ఫరక్కా బారాజిసమస్య గురించి భారత-పాకిస్తాన్ బృందాలు కుస్తీలు పడుతున్నాయి ప్రతిసారి లాగా ఈ సమావేశంలో శ్రీ సయ్యద్ సయిద్ జాఫ్రీ ఘులాన్ మహమ్మద్ వాడిన పదాలను అన్నిటినీ వాడారు.

ఇంతకిముందే భారత పాకిస్తాన్‌ల మధ్య నదీజలాల వివాదం ఒకటి ప్రారంభమయింది. అది సింధునదీ జలాలకి సంబంధించినది. తనకి రావలసిన నీటి కిమ్మత్తు అని పాకిస్తాన్ చెల్లించక పోవటంతో భారతదేశం పాకిస్తాన్‌లోకి నీరు పోకుండా ఆపివేసింది వెంటనే శ్రీ ఘులామ్ మహమ్మద్ ఢిల్లీకి పరిగెత్తుకు వచ్చారు (ఈయనే తర్వాత పాకిస్తాన్ అధ్యక్షులయ్యారు.)

మహమ్మద్ ఎత్తులు :

శ్రీ ఘులామ్ మహమ్మద్ ఒకప్పుడు 'ఇండియన్ ఆడిట్ ఎండ్ ఎడ్మినిస్ట్రేటివ్ సర్వీస్'లో పనిచేశారు; విభజనకి ముందు భారత ప్రభుత్వంలో కార్యదర్శి ఉద్యోగంచేశారు. ఆయనకి ఢిల్లీలో ఎందరో స్నేహితులు ఉండేవారు! కీ. శే. డాక్టర్ అన్సారీ వీరిలో ఒకరు, పండిత నెహ్రూ మరొకరు వీరందరినీ శరణుకోరి, మానవాభ్యుదయం కోసం అని వాదించి, కాలవల లాకులు తెరిపించి పాకిస్తాన్‌కి నీరు రప్పించారు. అప్పటి 'వర్క్స్' మంత్రి శ్రీ గాడ్గిల్, డా. అంబేద్కర్ వద్దన్నప్పటికీ పాకిస్తాన్‌కి నీరు లభించింది తర్వాత జరిగిందంతా చరిత్రాంశం. పాకిస్తాన్ తనమాట నిలపెట్టుకోలేదు. ప్రపంచ బాంకు మధ్యవర్తిత్వం కోరింది.

సింధు నదీప్రాంతం ఒప్పందం మీద సంతకాలు పెయ్యటం జరిగింది. భారతదేశం ఈ ప్రాంతం మొత్తం అభివృద్ధి ఖర్చులలో భాగం భరించవలసి వచ్చింది లాహోరువద్ద సైనికంగా అతి ముఖ్యమయిన కాలువ ఒకటి ఈ ఖర్చులతోనే కట్టారంటారు. భారత-పాక్ యుద్ధంలో ఈ కాలువ దాటటం జరిగింది.

అదేమంత్రం :

తాష్కెంట్ ఒప్పందం తర్వాతకూడా రాజకీయ వాతావరణం అంత అనుకూలంగా లేకపోయినా శ్రీ జాఫ్రీ ఘులామ్ మహమ్మద్- మంత్రాన్నే పఠిస్తున్నారు అంతా 'మానవ-సమస్య' అంటున్నారు. ఎవరో అంతర్జాతీయ నిపుణులు తూర్పు పాకిస్తాన్‌కి బారాజివల్ల ప్రమాదం ఉంది అన్నారుట. మళ్ళీ ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో గంగానదీప్రాంతాన్ని పూర్తిగా సర్వే చేయించి పాకిస్తాన్‌కి 'న్యాయంగా' రావలసిన నీటి వాటాగురించి మాట్లాడుదా మంటున్నారు శ్రీ జాఫ్రీ. గంగానదీ మూలప్రాంతంలో జరిగే అభివృద్ధి పథకాలనిగురించి ఆయనకి తెలియదుట భారత పత్రికలు కోసీ, గండక్ ప్రాజెక్టులు పూర్తి అవుతున్నాయని వేసిన వార్తలు ఆయన చదివారుట. అవి రెండూ గంగానదిలో పాకిస్తాన్‌కి రావలసిన నీటివాటాని తగ్గిస్తున్నాయుట.

స్వేచ్ఛ :

'తెలియదుట' అన్నారన్నాను ఎందుకంటే భారతదేశం, పాకిస్తాన్‌లాగ, నియంతృత్వపు పరిపాలంకింద లేదు ఇక్కడ పత్రికలకి స్వేచ్ఛఉంది. నీటి పారుదలకి సంబంధించిన సమాచారం ఎంత కావాలన్నా ఉంది. కోసీ ప్రాజక్టులో నేపాల్ కూడా భాగస్వామి దీనికి సంబంధించిన సమాచారం అంతా బహిరంగమే.

శ్రీ జాఫ్రీ భారతదేశం కోసం వలలే వేశారు. అంతర్జాతీయ సంస్థలు భారతదేశం పట్ల సంతృప్తికరంగా ప్రవర్తించటం లేదు. (చివరికి పాకిస్తాన్ దురాక్రమణ దారుఅనే ఆరోపణనికూడ ఐక్య. రా. స. స్వీకరించలేదు)

ప్రపంచ న్యాయస్థానానికివెళ్ళి భారతదేశం కచ్‌లో భాగం పోగొట్టుకుంది.

పెరుగుతున్న కోరికలు :

నెల నెలకీ పాకిస్తాన్ గంగానదీ జలంలో తనకి రావలసిన వాటా లెక్కలని పెంచుతోంది. తాజా కోరిక 49000 క్యూసెక్కులు. హుగ్లీనదిని శుభ్రంచేసే ముందు నీటి పారుదల, నౌకాయానపు సమస్యలని పరిశీలించా లంటోంది.

పాకిస్తాన్ పథకంగనుక నెగ్గితే గంగానది ప్రాంతం అభివృద్ధి పథకాలు ఆదేశం చెప్పు చేతల్లో ఉంటాయి. అంతర్జాతీయ నిపుణుల బృందం తూర్పు పాకిస్తాన్‌ని కూడా లెక్కలోకి తీసుకొనవలసి వస్తుంది. శ్రీ జాఫ్రీ కోసీ, గండక్‌ల ప్రస్తావన చేశారు. యమునానదిమీద, గాంధీ సమాధి దగ్గిర కూడా బారేజి కట్టారు — దాని సంగతి ఎత్తరేమి ?

ఉత్తరప్రదేశం, బీహారులలో ట్యూబు బావులు ఎన్నో తవ్వారు. వాటికి కావలసిన విద్యుచ్ఛక్తి గంగానదీ జలాలమీద ఆధారపడిఉంది అదీకాక, వీటినీరు గంగానదీ ప్రాంతంలో నీటి సరఫరాని హెచ్చిం

...యి కదా ? దాని మాటేమిటి ? భారత దేశపు వాటాని ఇంకా తగ్గిస్తారా ?

గంగాస్నానాలు:

గంగానదిలో ఎందరో హిందువులు స్నానం చేస్తారు తూర్పు పాకిస్తాన్‌లో మహమ్మదీయులు చెయ్యరు అందుకని పాకిస్తాన్ వాటాని మరింత పెంచుతారా ? ఇదీ మానవ-సమస్యేకదా ?

పాకిస్తాన్ ఆప్తమిత్రులలో ముఖ్యులయిన అమెరికన్లుకూడా ఈ వాదనలని నమ్మరేమో !

ఆప్తమిత్రులు:


శ్రీ జాఫ్రీ పాకిస్తాన్ మన ఆప్తమిత్రులలో ఒకరన్నట్లు మాట్లాడుతారు. అందుకనే కాబోలు కాంటోన్‌మెంట్లు, కాలువలు మన ఎల్లలమీద కట్టించారు; మిజోలని, నాగాలని మన మీదకి ఉసికొలుపుతున్నారు ; చైనాతో స్నేహం చేస్తున్నారు, మన రెండు దేశాల మధ్య ఇటీవల జరిగిన యుద్ధంలో పట్టుబడిన సామానుని ఇంకా తిరిగి ఇవ్వలేదు.

ముందు పేచీని మధ్యవర్తులదాకా తీసుకు వెళ్లకుండా ఉండేట్లు జాగ్రత్త పడాలి

శ్రీ దేశాయి బాధ్యత:

మన కేంద్ర మంత్రివర్గం, రష్యా ధోరణి ఇవీ ముఖ్యమయినవి - ప్రమాదం ప్రపంచ బాంకువద్దనుంచికాదు, శ్రీ కోసిజిన్ ధోరణినిపట్టి ఉంటుంది వార్తలని పట్టి, శ్రీ మొరార్జీదేశాయి ఆ సొంత వ్యవహారం చట్ట, భద్రతలకి సంబంధించినవి అవారని ఊహించవచ్చు; ఫరక్కా బారేజి ఇంకా పెద్ద వ్యవహారం. శ్రీ దేశాయి పాకిస్తాన్‌కి లొంగాలనే వారితో ఇంకా పెద్దయుద్ధం చెయ్యవలసి వస్తుందేమో

శ్రీ జె జె సింగ్‌వంటివారు-ఈయన పడకకుర్చీ రాజకీయ వాదులలో ఒకరు - షేక్ అబ్దుల్లాతో చేరి పాకిస్తాన్‌ని సమాధాన పరచాలంటారు. పాకిస్తాన్‌తో యుద్ధం మంచిపనికాదు భారతదేశ శాంతి భద్రతలు అన్నిటికన్నా ముఖ్యంకదా !



గోదురుకప్ప అంటేనే అందరికి అసహ్యం, ఏవగింపు-ఇంగ్లీషు వాళ్లు దీన్ని టోడ్ అంటారు. మనం నాగుబాము తలమీద మణి ఉంటుందని ఎలా భావించుకొంటామో, ఇంగ్లీషు వాళ్లు టోడ్ నెత్తిమీద మణి ఉందని అనుకొంటారు. షేక్స్పియరుకవి దీనిని ఇంతో చక్కగా వర్ణించాడు. ఎంతకూ దీనికి కారణం టోడ్ కన్ను మిల మిలా మెరుస్తుంది. అదే వారికి ఆ భావం కల్గించింది. నాగుబాము కన్నుకూడా అలాగే మెరుస్తుంది. సునకుకూడా అదే ఆ భావం కల్గించిందేమో !


గోదురుకప్ప చర్మం తడిగా ఉండదు (కప్ప కున్నట్లు). పొడి చర్మంమీద బొడిపెలుంటాయి. వాటినుంచి తెల్లటి, పాలలాటి ద్రవంవస్తుంది. అది మనకు హాని చెయ్యదు కాని, కొంచెం బాధ కల్గిస్తుంది -చర్మానికి తగిలితే. ఎంతైనా పురుగులమీదనే ఆధారపడతాయి కాబట్టి, ఇవి మనకు పూర్తిగా ఉపయోగమైనవే.

గోదురుకప్పలు చాలాకాలం జీవిస్తాయని ప్రసిద్ధి. ఒకానొక గోదురుకప్ప 36 సంవత్సరాలు బతికిందిట! గోదురుకప్ప సంగీతం వినడానికి సొంపుగా ఉంటుంది ! నిజంగానే ! అయితే చిత్రం ఆడదానికి సంగీతం రాదు !

— జమ్మి కోనేటిరావు.

క్షేమేంద్రుని బృహత్కథామంజరి కథలు

అనువాదం: తిరుమలరామచంద్ర



పద్మావతీ పరిణయ గాథ

ఉదయనుని లావాణక ప్రాంతం యాత్రకో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉదయనుడు ఒకనాడు కొలువుదీరి ఉండగా, గగనమార్గంనుంచి నారదుడు ఉదయనుని ఆస్థానానికి వచ్చాడు. నారదుని దేహ కాంతికి ఆకాశమంతా చిత్రవర్ణపింజరితమ్మైంది

నారదుడు రాగానే ఉదయనుడు ఆశ్చర్యపడి వాసవదత్తతోపాటు ఆదేవర్షికి నమస్కరించి సత్కరించాడు నారదుడు తనదంతకంటి చంద్రికను దిక్కులకు వెదజల్లుతూ రాజుతో ఇలా అన్నాడు:—

"వత్సరాజా, నిన్ను, ఈరాజీవలోచన అయిన వాసవదత్తను చూస్తూవుంటే, పూర్వం నేను, పాండుపుత్రుడైన ధర్మరాజుకు, ద్రౌపదికి చెప్పిన కథ జ్ఞాపకానికి వస్తున్నది. ఆకథ ఏమిటంటే సుందోపసుందులకథ పాండవులు ఐదుగురు: వారు ఒక్క ద్రౌపదినే వరించారు. సుందోపసుందులలో వనితకోసం భేదభావంవచ్చినట్లు వారిలోను భేద భావం రాగూడదని తార్కాణగా నేను ఆకథచెప్పాను.

"పూర్వం సుందోపసుందులనే అన్నదమ్ములు ఉండేవారు వారు అసురులు. బలవంతులు. వారి పరాక్రమానికి హేమంత ఋతువు మలమలమాడ్చే గ్రీష్మఋతువయ్యేది వట్టి పగలే వెన్నెల కాచేది వారి పరాక్రమానికి దేవతలు భయపడి ఎట్లాయినా వారిని నాశం చేయవలసిందని బ్రహ్మతో మొరపెట్టుకొన్నారు

"బ్రహ్మ వారిని నాశం చేయడానికి తిలోత్తమ అనే సురకాంతను సృషించాడు ఆమెనవ్వు, పగలు విలాసరసానికే జన్మ స్థానాలన్నట్లు ఉండేది. కోకిలలు, తుమ్మెదలు మదించిన కాలంలో ఆ తిలోత్తమ సుందోపసుందులున్న ప్రాంతానికి వచ్చి, విహరించింది తిలోత్తమ తిరుగుతూవుంటే ఆమె విశాలమైన శ్రోణీభారం కదలాడుతూ వారిని రెచ్చగొట్టింది. గాలికి ఆమె ధరించిన వలువలు ఎగిరిపోతున్నాయి వారు మనసునుపట్టలేక పోయారు 'ఆమె నాది' అని ఒకరంటే, "ఆమె నాదే" అని మరొకరు అనుకున్నారు. ఇద్దరిమనసులలోను సోదరభావం ఐకమత్యభావంపోయి, భేదభావం పుట్టింది ఇద్దరూ పోరాడడంలో సమర్థులు. తమ కరాళబాహుదండాలతో పరస్పరం కొట్టుకొని మరణించారు భేదభావం వల్ల కలిగినది యిది"

నారదుడు ఈకథ చెబుతూ, ప్రణమిల్లిఉన్న వాసవదత్తను చూచి, దివ్యదృష్టికలవాడు గనుక, "అమ్మా, నీవు విద్యాధరేంద్రుని తల్లివి అవుతావు!" అని ఆశీర్వదించి, అంతర్హితుడై పోయాడు.

ఉదయనుడు వాసవదత్తతోపాటు లావాణక ప్రాంతానికి బయలుదేరాడు అతని సైన్యాలు దిక్చక్రాన్ని కప్పివేశాయి. లావాణకంచేరి అక్కడ విడిశాయి ఉదయనునికి లావాణకం బాగా నచ్చింది. అతడు తన ప్రియురాలు వాసవదత్తసాంగత్యమనే అమృతంలో తనిసిపోతూ లావాణకపురం ఉద్యానవనంలో ఆమెతోపాటు, రతీదేవితో మన్మథుడు విహరించినట్లుగా విహరించాడు.

వత్సరాజా తన రాజ్యం ఎల్లలవద్ద విడిసినాడని మగధేశ్వరుడయిన ప్రద్యోతునికి దూతలవల్ల తెలిసింది అతని రాకకు కారణమేమిటో తెలియలేదు. మంత్రివర్గాన్ని పేనలమ సన్నద్ధంగా వుండమని

[illegible] ఉన్నాడు.

ఒకనాడు వత్సరాజు వేటకువెళ్లాడు ఆ సమయంలో యౌగంధరాయణుడు గోపాలకుడు మొదలయినవారితో పాటు వాసవదత్త ఉన్న విడిదికి వెళ్లాడు ఆమెకు తాను చేయదలచిన పనిని తెలియజేశాడు వాసవదత్త ప్రాణాలు ఒడ్డిఅయినాసరే తన భర్త హితం కోరేటట్టిది. యౌగంధరాయణుని మాటలకు ఒప్పుకొంది

యౌగంధరాయణుడు రూపపరావృత్తి యోగంతో ఒక బ్రాహ్మణ యువతిగా రూపం మార్చాడు ఉదయనుని నర్మసచివుడైన వసంతకుడు ఒంటి కంటివటువయ్యాడు. తాను వృద్ధబ్రాహ్మణుడుగా మారిపోయాడు. తర్వాత ఆ బ్రాహ్మణయువతిని, వటువును వెంటబెట్టుకొని రహస్యంగా మగధకు వెళ్లాడు

వారు ముగ్గురూ మగధకు బయలుదేరిన తర్వాత,

...బృహత్కథా—కథావళి

గోపాలకుడు రుమణ్వంతునితోపాటు లావాణకంలోని రాజు విడిదికి నిప్పుపెట్టి కాల్చివేశాడు తర్వాత యౌగంధరాయణుడు రహస్యంగా తనకు తెలిపిన ఆలోచనను పూర్తి చేయడానికి వేచి ఉన్నాడు

వృద్ధ బ్రాహ్మణ వేషధారి అయిన యౌగంధరాయణుడు మారువేషంలో వున్న వాసవదత్త వసంతకునితో మగధదేశం చేరి, దానికి రాజధాని అయిన మగధపట్టణం ప్రవేశించాడు. ప్రౌఢమతి కావడంవల్ల మగధరాజు కన్యకాంతఃపురంలో ప్రవేశం సంపాదించి, నెమ్మదిగా, రాజకుమారి అయిన పద్మావతి సన్నిధి చేరాడు ఆమెకు తనస్థితిగతులన్నీ విన్నవించుకొని "రాజపుత్రీ రూపవంతురాలయిన ఈమె నా కుమార్తె. పేరు అవంతిక వీడు నా కుమారుడు. పేరు ప్రియంవదుడు ఈ అమ్మాయి భర్త ఈమెను వదలిపెట్టి ఎక్కడికో వెళ్లిపోయాడు. చాలకాలం గడిచింది. అతనిని వెదుకుకొని రావడానికి వెళ్లుతున్నాను ఈమెను, ఈ కుమారుణ్ని నీవద్ద ఉంచుకపెట్టి పోతున్నాను నేను ఈమె భర్తను వెదుకుకొని వచ్చేవరకు వీరిని కాపాడేభారం నీది" అని విన్నవించాడు ఆమె సరేనని వారిరక్షణకు అంగీకరించింది యౌగంధరాయణుడు కన్యాంతఃపురం నుంచి వెళ్లిపోయాడు.

వాసవదత్త పద్మావతిని చూచింది పద్మావతి వాసవదత్తను చూచింది. "ఆహా, ఏమిరూపం! ఏమి రూపం!" అని ఇద్దరూ పరస్పరం ఎంతో ఆసక్తితో మనస్సులో అనుకున్నారు "ఈ రూపలావణ్యరాశిని చూస్తే, మగధరాజ్య దేవతా ఏమో అన్నట్టు ఉంది. పాపం! నలమహారాజు భార్య అయిన దమయంతి కష్టాలు పడలేదా? పాండవపత్ని అయిన ద్రౌపది వనవాసం చేయలేదా? అలాగే ఈమెకూడా భర్తవియోగంతో ఇడుములు కలిగాయేమో!" అని మనసులో అనుకొన్నది పద్మావతి. తర్వాత, ఆమెకు నమస్కరించి దేవతకు చేసినట్టుగా ఉపచారం చేసింది.

పద్మావతి తల్లి మగధదేశపురాణి అవంతికను చూచింది ఆమె సౌందర్య గాంభీర్యాలకు ఆశ్చర్యపడింది కుమార్తెతో ఇలా అన్నది — పుత్రీ, పూర్వం భోజుని కుమార్తె కుంతి అనేది ఉండేది. ఆమెతండ్రి ఆదేశంతో దుర్వాసమునిని సేవించి ఆయనమంచి గొప్పవరం పొందింది అందవల్ల నీవు ఈ అవంతికను ఆరాధించుతల్లీ ఈ పతివ్రత మనస్సు, దేహసౌందర్యమూ దివ్యోచితమైనవిగా తోస్తున్నది ఈమెను శ్రమపడి శ్రద్ధతో ఆరాధించు ఈమె సేవ మహాఫలాలు ప్రసాదిస్తుంది" పద్మావతితల్లి హితవు ప్రకారం అవంతికను ఉపచరించింది

అవంతిక పేరుతో ఉన్న వాసవదత్త పద్మావతి ఉపచారాలతోను, ఆమె ఆదర సత్కారాలు తోడ్పడగా తన దుఃఖం కొంచెంగా తగ్గించుకుంది. అయినా తరచు విరహానలసంతాపంతో మూర్ఛితురాలై పడిపోయేది కాని, భర్తశ్రేయస్సునే తన సంకల్పంతో దర్శిస్తున్నది గనుక కొంత నిబ్బరం వహించింది

అక్కడ లావాణకంలో ఉదయనుడు వేటనుంచి తిరిగివచ్చాడు లావాణకంలో శిబిరం శూన్యంగా కనిపించింది పరివారమంతా దిగులుపడి వున్నట్టు కనిపించింది శిబిరానికి నిప్పు అంటుకుందని, వాసవదత్త, వసంతకుడు మంటలలో కాలిపోయారని భయపడుతూ భయపడుతూ చెప్పారు, గోపాలకులు మొదలయినవారు

ఆవార్త వినగానే వత్సరాజు భూమిపై నిలువునా పడిపోయాడు. పడుతున్నప్పుడు చేతులలోని కనకరత్న కటకాలు మెరిశాయి మెడలోని ముత్యాల హారాలకాంతిలో ఆయన సహజ మందహాసం మరుగైపోయింది పిడుగుపాటుతో కూలిపోయిన పర్వతం లాగ నిలువునా కూలిపోయాడు

పరిజనులు హా అందోళనపడ్డారు. వెంటనే హిమజలం, చందనజలం ముఖంమీద చిలకరించారు కొంచెం సేపటికి ఆయనకు స్మృతి కలిగింది "హా! ప్రియే!" అని విలపిస్తూ భూమి మీదనుంచి లేచాడు. "భూమి వాసవదత్త సపత్నిగదా!

మహీధరోక్తులు

మహీధర నళినీమోహనరావు

పైకమొకడుగోరు పదవినొక్కడుగోరు
నటివగోరు నొకడు యశమొకండు
కార్యదీక్ష వెనుక కాంక్షలేకుండునా ?
హృదయవర్తి యూ మహీధరోక్తి.



కూరగాయలందు కొత్తదనము లెస్స
ధాన్యమందు పాతదనము లెస్స
పిడుగు బియ్యములకు వేర్వేరు
మంత్రాలు
హృదయవర్తి యూ మహీధరోక్తి.

కతువుసేయు దేవకాంత పాత్తుమగోరి
మగువవోచు మంచి మగనిగోరి
కామిగానివాడు కష్టితో సమమయా!
హృదయవర్తి యూ మహీధరోక్తి

అల్లసాని తొలుత యల్లిన కావ్యమ్ము
మూసవంటిదయ్యె పోను పోను
అనుకరింపు కోతి కనువైన విద్యరా
హృదయవర్తి యూ మహీధరోక్తి.

ప్రభువు మోసగింప రాజనీతియటండ్రు
నీవు మోసగింప నేరమండ్రు
పదవి గలుగువాని పక్షమే ధర్మమ్ము
హృదయవర్తి యూ మహీధరోక్తి.

ఆలింగనం చేసుకుంటే ఏమనుకుంటుందో వాసవదత్త!" అనే భయంతో నేలమీదినుంచి లేచినట్లు కనిపించింది. గోపాలకుడు మొదలయిన వారు అతనికి ఎంతో వూరట కల్గించారు.

ఉదయనుడు వారి మాటలకు, దయహీనుడు సంపదను పొందినట్లు ధైర్యం పొందాడు. వాసవదత్త విద్యాధరేంద్రునికి జననీ అవుతుందని నారద మహాముని పలికిన మాటలు స్మరించి, కొంచెం మనస్సు చిక్కబట్టుకొని, ఆ ఆశతోనే జీవితం నిలుపుకుందామని అనుకున్నాడు. గోపాలకుని ముఖం యౌగంధరాయణ మంత్రిముఖం పరికించాడు ఉదయనుడు. వారికి వాసవదత్త వినాశం అంత దుఃఖం కలిగించినట్లు కనిపించలేదు. తన సోదరి మరణం శోకకారణం కాకుండా వుంటుందా? ఇందేదో రహస్యం వుంది. అని ఇంగితజ్ఞుడైన ఉదయనుడు ఊహించాడు. అందువల్లనూ కొంత శోకం తగ్గింది.

వాసవదత్తా విరహార్తుడైన ఉదయనుడు కొంత కాలానికి శోకం తగ్గి యథాస్థితికి వచ్చాడు. వాసవదత్త మంటలలో కాలిపోయిందనే వార్త దిక్కులన్నిటికీ వ్యాపించింది. మగధాధీశుడైన ప్రద్యోతుడు తన కుమార్తెను ఉదయనునికి, పర్వతరాజ పౌత్రిని వివాహానికి ఇస్తానన్నట్లుగా దూతతో [illegible] వార్త పంపాడు. "దేవ, ఈ పద్మావతిని పాణిగ్రహణం చేయడంవల్ల మీకు మేలు చేకూరుతుంది" అని యౌగంధరాయణుడు రాజుకు ఆలోచన చెప్పాడు. ఉదయనుడు, విరహవేదనం దుస్సహంగా వున్నప్పటికీ మంత్రిమాటల ప్రకారం పద్మావతితో వివాహానికి అంగీకరించాడు.

ఉదయనుడు వివాహానికి అంగీకరించగానే, మగధాధిపతి వివాహసన్నాహాలు చేయించాడు. ఉదయనుడు గుర్రమెక్కి గుర్రపుదండుతో మగధదేశరాజధానిని చేరాడు.

వివాహమహోత్సవం ప్రారంభమయింది. ఉదయనుడు మగధరాజపుత్రి పద్మావతితోసహా అగ్నిదేవునికి ప్రదక్షిణం చేయడానికి లేవగా యౌగంధరాయణుడు ప్రద్యోతునితో "ప్రభూ పద్మావతి పూర్వదిగ్విజయానికి తోడ్పడుతానని మాట యివ్వండి" అని అభ్యర్థించాడు. అతడు మాట ఇచ్చిన తర్వాత వివాహమంగళం యథావిధిగా కొనసాగింది.

అవంతిక పద్మావతికి వివాహ మంగళంకోసం వాడని పూవులదండ అల్లి మెడలో వేసింది. నొసట, అపూర్వమైన తిలకం దిద్దింది. వత్సరాజు ఆమ్లానపుష్పమాలికను, అపూర్వ తిలకాన్ని చూశాడు. మరికొంత వూరట కలిగింది మనస్సుకు "దాని వాసవదత్త జీవించేవుందా? ఇలాటి మాలను గుచ్చడం ఇలాటి తిలకం దిద్దడం మరొకరికి చేతకాదు కనుక దేవి జీవించే ఉంటుంది" అని ఆలోచనా నిమగ్నుడై సంతోషించాడు. పురుషోత్తముడైన మహావిష్ణువు పద్మాదేవిని పొందినట్లు పురుషోత్తముడైన ఉదయనుడు పద్మావతీదేవిని పాణిగ్రహణం చేసుకున్నాడు. కాని, మనసులో వాసవదత్తనే

ఉదయనుడు నూతన వధువుతో కౌశాంబీనగరం చేరి అంతఃపురం ప్రవేశించాడు. పద్మావతివంటి లోకోత్తరసుందరి ఉన్నా, కామకేళి కుముద్వతివంటి తన ప్రియురాలు వాసవదత్తనే స్మరిస్తూ, పద్మావతీ సాహచర్యంతో సంతోషం అనుభవించలేకపోయాడు.

పద్మావతి వెంట అరణంగా వచ్చిన దాసదాసీజనంతోపాటు అవంతిక కూడా కౌశాంబికి వచ్చింది. కాని, అవంతిక పయనించిన గుర్రాలు కప్పిన రథం గోపాలుని అంతఃపురంలోకి వెళ్ళింది. ఈ సంగతిని పద్మావతి వద్దనుండే ఇష్టమైన పరిచారికలు పద్మావతికి తెలియ చెప్పారు.

వత్సరాజు ఒకనాడు గోపాలుని అంతఃపురానికి వెళ్ళాడు. వాసవదత్తను చూశాడు. వాసవదత్త ఇప్పుడు అవంతికా బ్రాహ్మణివేషం మానివేసింది. స్వస్వరూపంతోనే వుంది. రాజు ఆమెను చూడగానే విరహాతురుడై మూర్ఛపోయాడు. రాజు వెంట వచ్చిన మంత్రి యౌగంధరాయణుడు విహ్వలుడైన రాజును, ఉత్కంఠితయయిన వాసవదత్తను చూచి, "దీనికంతా కారణమయిన పాపిష్ఠివాడిని నేనే" అని అన్నాడు.

వాసవదత్త నేత్రాలనుంచి కన్నీళ్ళు ధారలు [illegible] ప్రవహిస్తున్నాయి. ఆ అశ్రు[illegible] స్తనమండలం మీద ముత్యాల హారాలతో కలిసిపోయి, ఏవి అశ్రుకణాలో ఏవి ముత్యాలో తెలియరావడం లేదు. నిట్టూర్పులతో [illegible] పెదవి వాడిపోయింది. "ఆర్యపుత్రుని హితం కోసం ఈ దుస్సహ్య స్థితి అనుభవించాను. పరిస్థితిని దాటాను. ఆర్యపుత్రునికి స్వస్తి. దుఃఖమయమైన నాదేహాన్ని ఇక అగ్నికి సమర్పిస్తాను" అని వాసవదత్త శోకగద్గదమైన పలుకులతో అన్నది.

వాసవదత్త బతికి వచ్చిందని పద్మావతీదేవివద్ద అవంతి అనే పేరుతో ఉన్న బ్రాహ్మణే వాసవదత్త అని అంతఃపురంలో వదంతులు వ్యాపించాయి. పద్మావతీదేవి దాసీజనంతో గోపాలుని అంతఃపురానికి వచ్చి, పరిస్థితిని చూచింది.

వాసవదత్త తన దేహాన్ని అగ్నికి సమర్పిస్తాననే మాటలు విని గోపాలుడు మొదలయిన వారు, పద్మావతి, రాజు, మంత్రి, దుఃఖించారు, విలపించారు. ఇప్పుడు ఆకాశంనుంచి ఇలా వినిపించింది: "వత్స[illegible], ధన్యురాలివి నీవు [illegible] మహేశ్వరుడివి [illegible] ఈ వాసవదత్త మహేశ్వరుని కోసం తపస్సు చేసిన సతీదేవి వంటిది".

వాసవదత్త పతివ్రతాం పరిశుద్ధమని నిరూపిస్తూ ఇలా ఆకాశవాణి వినిపించగానే, ఉదయనుడు వారు సంతోషించారు. అక్కడ వున్నవారంతా [illegible] సంతోషిస్తూ, [illegible] ఆమెకు [illegible] మహోత్సవం [illegible] ఆనందం [illegible] మరిచిపోయారు.

ఉదయనుడు వాసవదత్తా సుందరనేత్రాల [illegible] కాంతి అనే మధువును, పద్మావతి మందహాస కాంతులనే పూవులతో మరింత పరిమళించగా, [illegible] (ఇంకా వుంది)

భార్య ప్రాణం తీసిన సిగరెట్

అదేపనిగా సిగరెట్లు కాల్చే అలవాటు మానుకోకుండా ఉన్నందుకు, ఆ సిగరెట్టు పీక వెళ్ళి తన భార్య కట్టుకున్న నైలాను చీర మీదపడి భగ్గున అంటుకుని, ఆవిడ చనిపోయిందట. సిగ



రెట్టు (వినయ్ అనే పద్ధెనిమిదేళ్ళ ఢిల్లీ వ్యాపారి)కి కూడా ఒళ్ళు కొంచెం కాలిందట (మే ఇరవై రెండు) ఈయన ఆస్పత్రిలో కోలుకుంటున్నాడట—పిరి

86 అడుగుల ఎలక్ట్రిక్ టవర్ పైకెక్కిన 11 ఏళ్ళ అమ్మాయి

ఎడకొండేళ్ళ ఉషా బెనర్జీ అనే అమ్మాయి క్రిస్ఢిల్లీలో 86 అడుగుల ఎలక్ట్రికల్ టవర్ మీదికి ఎక్కి కూర్చుని దిగమంటే ససేమిరా అందట. ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఒకాయన ధైర్యంగా ఆ టవర్ ఎక్కి ఆమెను, ఎలాగో నచ్చచెప్పి, బుజ్జగించి దించాడట

రైలు దోపిడీ

మొరదాబాద్— పెద్ద వఝారి (బీహార్) స్టేషనుల మధ్య 16 వ తేదీ రాత్రి 8—30 గంటలకు ఒక రైలు నాపి, 41 మంది దోపిడీదారులు మొత్తం రైలుపెంతా కొల్లగొట్టారట. 75 వేల రూపాయల నష్టాన్ని అంచనా వేశారట. రైలు బయలుదేరేముందే ఆ ముఠాదారుల్లో కొంతమంది రైలు ఎక్కి, నిర్ణీత స్థలానికి రాగానే గొలుసులాగి రైలు నాపగానే వారి బృందం రైలంతా ఆక్రమించిందట

*　　*　　*


సహరన్‌పూర్— గుర్సాస్టేషనుల మధ్య ఒక గూడ్సుబండి ఆపి, ధాన్యం, బార్లీ మొదలయిన వస్తు లూటీ చేశారట. ఈ లూటీ చేసినవారిలో స్త్రీలు, పిల్లలూ కూడా వున్నారని పోలీసులు కని పెట్టారట

కష్టార్జితం!

50 రూపాయల జీతంతో ఆరు సంవత్సరాల క్రితం చేరిన ఒక గవర్నమెంటు వుద్యోగికి యీనాడు 400 రూపాయలయ్యిందట అయితే అతని ఆస్తి 2 లక్షల పైచిలుకు వుందని ఆ స్థితికి అతను ఎలా వచ్చాడు అన్నది విచారణీయాంశమని ఒరిస్సా ముఖ్యమంత్రి అన్నారట అతనికి తండ్రి వైపు ఎకరంనర, భార్య వైపు నాలుగున్నర ఎకరాలూ వుండట ఈ రెండు లక్షల సంపాదన అంతా కష్టార్జితమేనట! ఈడబ్బు యితను ఎనిమిదిగా—అంచెల వంటి వాటితో సంపాదించి వుండాలని ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించింది.


వేసవి మంటలు

విజయవాడ దగ్గర వెల్లూరులో జరిగిన అగ్ని ప్రమాదం (మే 8) లో 5 లక్షల ఖరీదు చేసే 3 వేల ధాన్యం బస్తాలు, 320 ఇళ్ళు—వాటితో పాటు 30 వేల నగదు కాలి బూడిదైపోయాయట వేసవి అంటే యీ అగ్నిహోత్రుడికి యిష్టమా, లేక అగ్నిదేవుడంతో వేసంకి యిష్టమా!



అసభ్యతా - ఆకర్షణా?

ఒంటి ఒంపుల సొంపున్నీ చక్కగా కనుపించేలాగ వీలైనంత పలుచని బట్టలు ధరించి, మగవారలను వెర్రెత్తించే పద్ధతిలో ఒకావిడ ఢిల్లీలో ఒక హోటలుకు వెళ్ళి కూర్చుందట.



చుట్టూ వున్న మగవాళ్ళు తీవ్రంగా ఆకర్షింపబడి ఆమె మీద విరుచుకుపడ్డారట ఒకతను జేబులో దువ్వెన్నతీసి ఆమె జుట్టు దువ్వితే, మరొకడు వుద్రేకంతో ఆమె వీపు నిమిరాడట ఇంకా జనం ఎక్కువయ్యేసరికి ఆమె తన వెరికొప్పుతో జనాన్ని తప్పించుకుని బయట పడిందట—అయ్యో యిది నిజంగా జరిగినదే!

*　　*　　*

ఢిల్లీలో సద్దిమాండీ పళ్ళబజారులో వున్న 120 కొట్లు అగ్నికి ఆహుతి అయ్యాయట. ఒక కొట్టులో లోపల నిద్రపోతున్న 13 ఏళ్ళ కుర్రాడు కాలి, మసి అయిపోయాడట ఇంత ప్రమాదానికి అరంగుళం బీడీకాని, సిగరెట్టు పీకగాని కారణమని తేల్చారు (మే 11 మధ్యాహ్నం)

—ఫాలాక్షుడు



మల్లన్నమంత్రి అసలు-నకలు

కోటిపల్లి

ఒకప్పుడు దక్షిణదేశపు రాజు మల్లన్న మంత్రిని బంధించడానికి కొంతమంది సైనికులను నియమించాడు. ఆ సైనికులు మారు వేషాలను వేసికొని మల్లన్న మంత్రి సైన్యంలో చేరిపోయారు. దక్షిణదేశపు సైనికులు తమ సైన్యంలో చేరిన సంగతిని మల్లన్న మంత్రి చారుల ద్వారా తెల్సుకొన్నాడు. దక్షిణ దేశపు సైనికులు యెంతమంది తమ సైన్యంలో చేరినదీ తెలియక పోవడం వలన వారిని వెంటనే బంధించడం మంచిది కాదనుకొన్నాడు మల్లన్న మంత్రి.

ఇంతలో అత్యవసరమైన పనిమీద మల్లన్నమంత్రి చక్రవర్తివద్దకు వెళ్ళవలసివచ్చింది. తాను రాజధానినుండి బయటకువెడితే దక్షిణదేశపు సైనికులు తనను బంధించడానికి ప్రయత్నం చేస్తారని మల్లన్నమంత్రి ముందుగానే ఊహించాడు.

మల్లన్న మంత్రి రాజధానినుండి చక్రవర్తి నగరానికి వెళ్ళేదారిలో చంద్రపురం ఉంది. అక్కడనుంచి చక్రవర్తి నగరానికి వెళ్ళడానికి రెండు దారులు ఉన్నాయి. అందులో ఒకటి దగ్గరదారి. రెండవది దూరపు దారి. చంద్రపురంలో ఒక రాజభవనం ఉంది. అక్కడ తనకు భోజనానికి యేర్పాట్లు చేయడానికి మల్లన్న మంత్రి కొంతమంది భటులను ముందుగా పంపించాడు.

మల్లన్న మంత్రి చక్రవర్తి రాజధానికి సాయంత్రంపూట గుర్రంమీద బయల్దేరాడు. మల్లన్న మంత్రివెంట ఒక్క అంగరక్షకుడుమాత్రం ఉన్నాడు. కొంచెం రాత్రి అయ్యేసరికి మల్లన్న మంత్రి చంద్రపురం భవనానికి చేరుకొన్నాడు. మల్లన్న మంత్రి అక్కడ భోజనంచేసి అంగరక్షకునితో సహా దూరపుదారిగుండా చక్రవర్తి నగరానికి బయల్దేరాడు.

మల్లన్న మంత్రి సైన్యంలో చేరిన దక్షిణదేశపు సైనికులు మల్లన్న మంత్రి చక్రవర్తివద్దకు వెడుతున్న సంగతిని నగరం బయటఉన్న తమ సైనికులకు తెలియజేశారు. వారు చంద్రపురంవద్ద మల్లన్న మంత్రికోసం కాచుకొని ఉన్నారు

మల్లన్న మంత్రి చంద్రపురందాటి కొంతదూరం వెళ్ళగానే దక్షిణదేశపు సైనికులు గుర్రాలు యెక్కి అతనిని వెంటాడడం ప్రారంభించారు. మల్లన్న మంత్రి, అంగరక్షకుడుకూడా తమ గుర్రాల్ని వేగంగా పరుగెత్తించడం ప్రారంభించారు. దక్షిణదేశపు సైనికులు వారిని వెంటాడుతూనే ఉన్నారు. దక్షిణదేశపు సైనికులు చాలాసేపు వెంటాడి చివరకు మల్లన్న మంత్రిని అంగరక్షకునితో సహా పట్టుకొన్నారు.

ఆ సైనికులు మల్లన్న మంత్రిని దక్షిణదేశం పంపివేయడానికి రథం దగ్గరకు తీసికొనివచ్చారు. అక్కడ ఉన్న దివిటీల కాంతిలో వారు మల్లన్న

(౬౪వ పేజీచూడండి)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. టి. వి. ఖర్గపూరు

ఒక్క మంచిపనైనా చేయలేనప్పుడు మనిషిగా ఎందుకు జన్మించాలి?

అవును—ఎందుకు జన్మించాలి?

కె. ఎ. ఆర్. సాలూరు

అనురాగపు నీడలే ఆడదానికి మేడలు మనసిచ్చి చేసుకొన్న బాసలే మాసిపోని ఆశలు

నిజమే అవి గాలిమేడలూ, నీటిమూటలూ కానంతవరకు

ఎ. ఆర్. గద్వాల్

ప్రతిఫలాపేక్ష లేదే ఎవరూ ఏపనీ చేయరు అంటాడు వామిత్రుడు. మీరేమంటారు?

నిజం నిజం.

వి. ఆర్. కె. ఖర్గపూరు

ఎటువంటి ఆడది తగిన సహచరి?

మంచి ఆడది మగవాణ్ణి ఉత్తేజపరుస్తుంది తెలివైన ఆడది మగవాడి కుతూహలాన్ని రేకెత్తిస్తుంది అందమైన ఆడది ఉత్సాహం కల్గిస్తుంది అయితే—అభిమానించ కల ఆడది అతగాణ్ణి పొందకలుతుంది—అంటుంది హెలెన్‌రోలెన్.

వి. ఆర్. డి. కాకినాడ

మనసుకు తగిలిన దెబ్బలకి మందేమిటి?

మరిచిపోవడమే, జ్ఞాపకం తెచ్చుకోకపోవడమే

ఎమ్. వి. ఆర్. విజయవాడ.

వాళ్లందరికి ఎంతో సహాయంచేశాను కూలిపోతూన్న సంసారాన్ని నిలబెట్టాను...

ఒక మంచి పనిచేస్తే ఎవరైనా దాన్ని కనుక్కోవాలేగాని నీకు నీవై చాటడంలో—నీకు ఆనందం లేదు, అది ఘనతా కాదు సోదరీ, కుడిచేత్తో చేసిన మంచి పని ఎడంచేతికి తెలియనివ్వని ఘనులు ఎందరో ఉంటారు.

ఎస్. ఎస్. ఎమ్, ఖమ్మం

దయచేసి ఆంగ్ల ఛందస్సుకు సంబంధించిన బుక్సు ఎక్కడ దొరుకుతాయో ఎడ్రసు చెప్పకలరా?

ఏ మంచి పుస్తకాల కొట్లోనయినా దొరుకుతాయి లేకుంటే హిగిన్ బాతమ్స్‌కి వ్రాయండి

కె. ఎమ్. పి. ఆర్, గార

'కామి గానివాడు మోక్ష కామిగాడు' అంటారుకదా కామం పతనహేతు వయినప్పుడు మోక్షం ఎలా సిద్ధిస్తుంది?

మన దేవుడు గమ్మత్తయినవాడు అటు పూర్తిగా చెడి పతనపుటగాధాలు చూసి కలుసుకోవచ్చు నంటాడు లేదా ఇటు పూర్తిగా దాపుడై కలుసుకోవచ్చు నంటాడు ఎవరి కేదారి ఇష్టమో ఆదారి చూసుకోనిస్తాడు రావణుడూ హిరణ్యకశిపుడూ కక్ష కట్టి మోక్షం సాధించారు ఇటు పవిత్ర భాగవతోత్తముడు విప్రనారాయణుడేం చేశాడు— కామి మోక్షగామీ అవలేదా?

పి. జి, కరీంనగరు

మేము పంపే వ్యక్తిగత ప్రశ్నలకు ప్రాధాన్యత ఇస్తారా?

అంటే?

ఆర్. ఎస్, మద్రాసు

కొంతమంది సలహా లిచ్చేవాళ్లు తమ నిజ జీవితంలో వాటిని పాటించరు?!

అంతేమరి చెప్పడం సులభమా? చేయడం సులభమా? మీరే ఆలోచించండి సోదరీ.

ఎమ్. ఎస్. ఆర్, సంగంజాగర్లమూడి

నేను వివాహ సందర్భంలో ఒక సంచిక అచ్చు వేయించాలని, అందుకుగాను దాంపత్య జీవితం గురించి వ్రాయవలసిందిగా.

పంచరత్నాలు అచ్చు వేయించడమే ఎబ్బెట్టుగా అనిపిస్తుంది నాకు ఇక వివాహ ప్రత్యేక సంచిక వేయిస్తానంటూంటే ఏం బదులు చెప్పను?? కొన్నాళ్లు ఓపిక పట్టి స్వానుభవాలు పుస్తక రూపంలో తేకూడదా?

జె. ఓ. కె. పి. శె. ఎస్, విజయవాడ

ఏ పనిచేసినా పబ్లిసిటీ ఆశించే మనుష్యుల పై మీ అభిప్రాయం ఏమిటి?

కాలానికి తగిన వ్యాపారస్తులు నో పబ్లిసిటీ. నో హెల్ప్!

డి. ఎమ్. ఆర్, చిట్వేలి

కత్తి గొప్పదా? కలం గొప్పదా?

అన్నిటిని తూచే త్రాసు కదా గొప్పది!

ఎ. ఎమ్. ఆర్, పిఠాపురం

17-5-68 వారపత్రికలోని పాఠకుల ప్రశ్నలకి మీరు చెప్పిన సమాధానాలు చూస్తే, సమాధానాలు మీరుఇవ్వడం లేదేమోనని నా అభిప్రాయం? మీరేమంటారు?

ఏం? కొంచెం పాండిత్యం వెంగ బెటాని అనుమానం వచ్చిందా మీకు?

ఐ. వి. ఆర్. కె. ఆర్, తణుకు

ప్రేమించి మోసంచేసిన వ్యక్తి వేమనా లక్కయ్యా?

ఆడదైతె మోసకత్తె మొగవాడైతే మోసకాడు

సి. వి. ఆర్, హైదరాబాదు

మీ పేరిట సచిత్ర వారపత్రికలో ప్రచురితం అవుతున్న 'హృదయం చిగిర్చింది' సీరియల్ మీరే స్వయంగా వ్రాశారా? మీ భర్తగారు వ్రాశారా?

నిజం చెప్పొద్దూ, నేనూరికే సరదాపడి పోతున్నాని మా వారు నా పేరు పెట్టుకో విచ్చారు!

కె. ఎస్. ఆర్, జయపురం

అక్కయ్యా మీరు శ్రీమతియా? కుమారియా? ఏం చదివారు? ఇలా అడిగానని ఏమీ అనుకోవద్దు.

అడగడంలో తప్పేం లేదు తమ్ముడూ, నేను శ్రీమతినే బి ఏ వెలిగించాను బ్రాహ్మణులం. కౌండిన్యస గోత్రంట. జన్మస్థలం తూర్పు గోదావరి అత్తవారు విశాఖ స్థిరాస్తులు లేవు. ఇంతే సంగతులు

పి. ఆర్. పలమనేరు

ఆలోచనలకు చోటివ్వడం మంచిదంటారా?

మరి బుర్రలో పేటికి చోటిస్తావు చెల్లెలా!

సి. హెచ్. ఎల్. ఆర్, భువనేశ్వర్

మగవాళ్లంత స్వేయిలుగా, అందంగా ఆడవాళ్లు వ్రాయలేరు సంతకం చెయ్యలేరు, ఎందుచేత నంటారు?

ఎలా రాస్తేనేం? రాసిన దేమిటో అదికదా ప్రధానం!

ఎస్. ఆర్, హైదరాబాదు

ఒక సామాన్య మానవుడు దేశానికి చేయగల సహాయమేమిటి?

బ్రహ్మచారైతే పెళ్లి పోస్టుపోను చేయడం. వివాహితుడైతే కుటుంబ భారం పెంచకుండా ఉండడం— ఈనాడు సామాన్యుడు చేయగల సహాయం.



2

రాజశేఖరంగారు ఏలూరులో పేరుమోసిన డాక్టరు. ఆయన హృదయం నవనీతం అవే వాళ్ళ మిత్రులంతా, బీదవాళ్ళ దీవించని రోజు లేదాయన జీవితంలో. అలా అని ధనవంతులాయన్ను దూరంగా వుంచలేక పోయారు.

అనుభవం గలవాడూ, హస్తవాసి చల్లని దవ్వించుకున్నవాడూ గావటం వలన రాజశేఖరంగారెన్నో కుటుంబాలకు 'ఫామిలీ డాక్టర'య్యారు.

కొడుకు రవికాంతుడు నాలుగేళ్ళ ప్రాయంలో వుండగా ఓనమాల్లో వున్న ఆయన 'ప్రాక్టీసు' భానుమతి పుట్టుకతో లకారాన్నందుకుంది. మేడ ఒకటి కొన్నారు. పదెకరాల భూమి సంపాదించారు. స్వంతంగా యిల్లు కట్టుకోవాలని ప్లాను గీయించుకున్నారు. కానీ దైవం అంత అదృష్టానికి నోచుకో నివ్వకుండా తన సన్నిధికి జేర్చుకున్నాడాయనను.

అప్పటికి రవికాంతుడు పదేళ్ళవాడు. భానుమతికి ఆరో సంవత్సరం.

తిరువాత రాజ్యలక్ష్మమ్మగారూ ఆస్తిని నద్వినియోగమే జేసిందని అందరూ అంగీకరించారు.

రవికాంతుడు యింటరు పూర్తిచేసి, యం. బి. బి. యస్. లో ప్రవేశించాడు. మూడవ సంవత్సరం పరీక్షలు వ్రాసి యింటికి వచ్చాడు.

భానుమతి యింటరుతో చదువుకు స్వస్తి జెప్పింది 'ఈ ముసలి తల్లికి పాయంగావాలమ్మా' యిక అన్న తల్లి కోరికను నిరాకరించలేక.

రవికాంతుడు తల్లి యీ ఏటికి వద్దంటున్నా పట్టుబట్టి స్నేహితుడైన 'కృష్ణమోహన్' ఫోటో తెచ్చి చూపించి, భానుమతి అంగీకారాన్ని కూడా విన్పించి 'పెళ్లి' జరిపించాడు.

మరుచటి రోజువే ప్రయాణం నిశ్చయమైంది.

రాజ్యలక్ష్మమ్మగారి మనస్సు మనస్సులో లేదు. ఆమెలోని మమకారం నిలువనీయడంలేదు. వయోభారాన్ని కూడా త్రోసిరాజని రాట్నంలా తిరుగుతున్నదామె.

'అమ్మా! వెళ్ళేది దూరంగదా! పులిహోర జేసిపెడుతాను రైల్లోకి' అన్నదామె.

భానుమతి తల్లి కోరికను త్రోసివుచ్చలేక పోయింది.

'భానూ! ఈ డబ్బుకూడా వుంచమ్మా! క్రొత్తగదా నీ కక్కడ' ఎప్పుడేమి అవసరం వస్తుందో' అంటూ మరొక నూరు రూపాయలనోటు కుమార్తె చేతికిచ్చింది అంతిక్రితమే ఒకవంద యిచ్చినా,

'అమ్మా! నీ స్థితి చూస్తూంటే నాగుండెలే తరుక్కు పోతున్నాయి. నీకెలా వుండాలిక?'

నవమాసాలు మోసి కని పెంచి పెద్దజేసి ఎవరియింటికో పంపించడం తల్లికి తప్ప మరొకరికి సాధ్యంగాదు అబ్బ! ఎంతబాధ!! ఎంత దుఃఖం వున్నదా త్యాగంలో, తల్లికి ప్రణామంచేస్తూ అనుకున్నది భానుమతి.

గదిలోనుంచి వస్తుతిసికొని వస్తూంటే రవికాంతు డెదురుగా వచ్చాడు.

అతని కళ్ళు జ్యోతుల్లా ఎర్రబడి పోయాయి. ఏకాంతంగా ఎంతసేపు దుఃఖించాడో భానుమతి గ్రహించగల్గింది.

అన్నకళ్ళల్లోకి సూటిగా చూడలేక తల వంచుకుంది.

'భనూ!' పెదవులు కొరుక్కుంటూ వుండిపోయాడతడు దుఃఖవేగాన్ని పువతమింప జేయడానికి.

'ఈ అన్నయ్యను అపార్థం జేసికోవను కుంటాను.' కళ్ళు తుడుచుకుని రుద్ధకంఠంతో అన్నాడు.

'నాకాలికి ముల్లుగుచ్చుకుని రక్తం గారుతుంటే భయపడి ఏడ్చిఏడ్చి సొమ్మసిల్లిపోయిన అనురాగ పూర్ణహృదయా న్నెలా మరిచిపోగల నన్నాయ్?' అన్నదామె దుఃఖాన్ని దిగమింగుతూ

'నాకు తెలుసమ్మా!...తెలుసు. కా. నీ' అంటూ అతడు చెల్లెల్ని గుండెల కదుముకుని భోరున ఏడ్చాడు, భానుమతి శోకభారంతో తలను పైకెత్తలేక పోయింది.

'చదినా! టైమ్‌లేదిక బయల్దేరదామా?' అన్న మాధవి హెచ్చరికతో రవి

కాంతుడు 'పద. భానూ!' అని తాను ముందు నడిచాడు.

'కృష్ణా! ఎంత విలువైన రత్నాన్ని నీకు హృదయపూర్వకంగా ఏ వుద్దేశ్యంతో యివ్వగలిగానో దాన్ని మన్నించుతావనుకుంటున్నాను' అన్నాడు రవికాంతుడు స్నేహితునివంక చూస్తూ.

'ఈ క్షణంనుంచి నా కర్తవ్యమే అది నీకెలా కృతజ్ఞత తెలుపుకోవాలో తెలియకుండావుంది రవీ! బహుశః రుణగ్రస్తుడగానే మిగిలిపోతానేమో' అన్నాడు కృష్ణమోహన్.

రాజ్యలక్ష్మమ్మగారి గొంతునుంచి మాట రావడమే అతి కష్టమైపోయింది.

'బాబూ! చిన్నతనం. ఏదైనా పొరపాటు జరక్కుండా వుండదు. అదినాదిగా భావించి క్షమించు నాయనా!' అన్నదామె. కృష్ణమోహన్ మాట్లాడలేకపోయాడు. వంచిన తల ఎత్తలేకపోయాడు.

'ఏ లోకంనుంచి దిగివచ్చారీ అమ్మూర్తులు' అనుకున్నదతని మనస్సు ధన్యవాదాలర్పిస్తూ.

'అదేవిటా వుండదత్తయ్యగారూ! వదినే మమ్మల్ని క్షమించాలి ఎందుకంటారా? తప్పులు చేసిందీ చేయబోయేదీ మేమేగనుక అన్నది మాధవి యదార్థాన్ని, పరిహాసంతో జోడించి

రాజ్యలక్ష్మమ్మగారికి దూరాన్నుంచే నమస్కరించాడు కృష్ణమోహన్

ముగ్గురూ హైదరాబాద్ వెళ్ళేరైలు ఎక్కారు.

* * *

వెంకట్రామయ్యగారిది మొదటినుంచీ కలిగిన కుటుంబంగాదు అందువలన ఆయన పెద్దచదువుల జోలికేబోక గుమాస్తాకు కావలసిన అర్హతను సంపాదించుకుని సంతృప్తి జెందారు

భార్య మాణిక్యాంబ కూడ కాలుమీద కాలువేసికొని కూర్చునేటంత కట్నం తేలేదు

కాని వారిరువురి మధ్యా అన్యోన్యానురాగాలకే మాత్రం కొదువలేదు

పెండ్లి జరిగిన సంవత్సరంలోనే కృష్ణమోహన్ పుట్టాడు తమకున్నంతలో కొడుకును ముచ్చటగానే చూచుకొనేవారు తర్వాత మూడేళ్లకు మాధవి జన్మించింది.


ఆడపిల్లలంటే అమితంగా యిష్టపడే వెంకట్రామయ్యగారు 'మాధవి' అంటే ప్రాణాలిచ్చేవారు.

కృష్ణమోహన్ ఎనిమిదవ తరగతిలో వుండగా రవికాంతునితో స్నేహం ఏర్పడింది. అప్పటికి వెంకట్రామయ్యగారు కూడ ఏలూరులోనే వున్నారు ఆ సంవత్సరమే మాణిక్యాంబకు జబ్బుచేసింది

నెలరోజులు మంచాన్నే అంటిపెట్టుకుని వుండిపోయిందామె. తన శక్తిసామర్థ్యాలున్నంతవరకు వెంకట్రామయ్యగారు భార్యను ఎంతమంది డాక్టర్లకో చూపించారు.

కాని ఆమె భర్తను ఏకాకిగా మిగిల్చి యీ లోకాన్నుంచి తరలి వెళ్లిపోయిందో పుణ్యక్షణాన.

ఆ నాటినుంచి ఆయన పిల్లలకోసమే బ్రతికారు. ఆ హృదయాంతరాళంలో వున్న దివంగత పత్నిస్మృతులను సడలించి మరొక స్త్రీని నిల్పాలని బంధువులెంతో



ప్రయత్నించారు. అందుకాయన సమాధానం యిలా అనేవారు.

'స్త్రీ సంత ఆటబొమ్మగా చూడలేను' దానితో ఎవ్వరూ నోరు మెదపలేక పోయారాపైన. తరువాత ఆయన కావాలనే హైదరాబాద్ బదిలీ చేయించుకున్నారు కృష్ణమోహన్ వివాహం యింకా నెలరోజు లుండనగా రిటైరయ్యారాయన.

కోడలిని చూడగానే ఆయన హృదయంలో అమృతం ప్రవాహమై పొంగింది.

'మాణిక్యం! నీ యింటికి తగిన కోడలే లభించింది' అనుకున్నారు మనస్సులో భానుమతిని దీవించుతూ.

'చూడమ్మా! ఈ యింట్లో ఆనందం పరిపూర్ణ రూపందాల్చి ఎన్నో సంవత్సరాలయింది. ఆ లోటు యిక వుండదనుకుంటాను. లక్ష్మీ సరస్వతులిద్దరూ యిూనాటి గృహాన్ని పావనంజేశారు గాబట్టి' అన్నారాయన భానుమతి రాగానే.

ఆమె వినమ్రమయ్యి నమస్కరించి లోపలికి వెళ్లిపోయింది.

హిమానంతా సరిగా అమర్చేసరికి మార్యాహ్నమయింది. కాని చీకటులింకా పూర్తిగా అలుముకోలేదు.

మాధవి స్నానం చేయబోయింది కృష్ణమోహన్ తండ్రితో మాట్లాడుతూ కూర్చున్నాడు.

భానుమతి గదిలోకూర్చుని పూలు గ్రుచ్చుతున్నది.

'మాధవీ! ఎక్కడే మీ అందాలవదిన?' తిరస్కారంగా వ్యంగ్యంగా ఒత్తిపలుకుతూ పద్దెనిమిదేళ్ల యువతి ప్రవేశించింది.

రాగమయి

భానుమతి ఆ యువతివంక చూసింది రెప్పవాల్చకుండా

'ఓ; ఇక్కడే వున్నావా?' ఆ అపరిచిత యువతి ఏకవచన ప్రయోగం జేసినందుకు ఆమె ధైర్యానికి సంస్కారహీనతకు భానుమతి చకితురాలయ్యింది. కానీ ఆ సుందర వదనంలో కించిత్‌కూడా మార్పురాలేదు.

మాట్లాడకుండా కుర్చీ ముందుకు జరిపింది.

'వూ! ఫర్వాలేదులే! అయినా ఏం సుఖపడాలని మా గ్రుడ్డిబావని జేసికున్నావో నా కర్థం గాకుండా వుంది.'

భానుమతి పూలు గ్రుచ్చడం ఆపి ఆ యువతికేసి తీక్ష్ణంగా చూసింది.

'అసలు నేనే రావలసిందీయింటి కోడలుగా. చ్ఛ! కానీ బావకంత అదృష్టంలేదు.'

తల ఎత్తికూడా చూడకుండా భానుమతి తన పనిలో నిమగ్నమైపోయింది!

'ముప్ఫయివేలు కట్నంకూడా యిచ్చారనే సరికి మాఅమ్మ పగలబడి నవ్వింది ఎందుకో చెప్పనా? అసలే గ్రుడ్డి. ఆపైన ఆస్తిపాస్తులు శూన్యం. అయినపుడెందుకని?

ఇంతకన్నా మంచివాళ్లెవరూ లేరా అని నాన్న అన్నాడు.'

ఆమె వాగ్ధార అడ్డులేకుండా అవిచ్ఛిన్నంగా ప్రవహించిపోతోంది.

ఎదురుగా కూర్చున్నామె అవునని తల వూపడమూ లేదు కాదని వాదించడమూ లేదు. మధ్య మధ్యలో ఆమె వున్నదా, లేదా అని తెలుసుకునేందుకు గాబోలు కళ్లు పైకెత్తి చూస్తోంది.

'బహుశః పెళ్లి నీకు తెలియకుండా జరిగిందేమో? ఏం?'

భానుమతి నోటినుంచి చిన్న శబ్దం కూడా వెలువడలేదు.

ఆ యువతి ఉపన్యాసం తిరిగి ఆరంభమయింది. సమాధానం రాలేదన్న నిరాశ లేదా వుపన్యాసంలో.

'ఆ జన్మాంతం కళ్లులేని మనిషితో జీవితాన్నెలా గడపగలవ్? ఏమో బాబూ! నేనయితే వదిలేసి పారిపోయి వుండేదాన్ని. పాపం! నీకు చాలా అన్యాయం జరిగింది'

ఏమనుకుందో మరి ఒక్క నిమిషం ఆపింది తన వాక్ప్రవాహాన్ని.

'అసలీ సంబంధం తెచ్చిన ప్రబుద్ధుడెవరు? ఆ మనిషికి మెదడు వుండి వుండదు'

ఎవరినుద్దేశించి ఆయువతి యీవిధంగా నిష్పక్షికంగా విమర్శిస్తుందో, అనవసరంగా సానుభూతి వర్షాన్ని కురిపిస్తుందో ఆమె పూర్తిగా నిశ్శబ్దమే అయ్యింది.

'ఏమిటి? నువ్వేమీ మాట్లాడ్డమే లేదు?'

ఇప్పటికి స్ఫురించిందామెకు తన ఎదుటనున్న వ్యక్తి నోరుమెదపనే లేదన్న విషయం.

పూలు గ్రుచ్చడం పూర్తయింది. లేచి మాల దేవునిముందుంచి ప్లేటులో పాలకోవాపెట్టి ఆయువతి ముందుంచి, మంచినీళ్లగ్లాసు పెడుతూ అన్నది భానుమతి.

'తీసుకోండి'

చాపమీద కూర్చుందామె.


'ఆ! యిక చెప్పండి. ఇంతవరకూ మీరేం జెప్పారో నా కర్థమవనే లేదు. ఎందుకంటారా?

మృదువైన యీ మల్లెమొగ్గల్ని కరకుగా, వాడిగావున్న సూదితో గ్రుచ్చుతూంటే అవెంతగానో విలవిలలాడిపోతూంటే చూస్తుండి పోయాను' మృదువుగానే ఉందా వ్యంగ్యోక్తి.

ఆ యువతి విస్మయంతో వెలవెలబోయింది.

'సరే! ముందవి తీసికోండి' అన్నదామె లేచివెళ్లి కిటికీలోనుంచి బయటకు దృష్టి సారిస్తూ.

ఆ యువతి మెల్లగా లేచివెళ్లి ఎదురుగా,






క్రొత్త సూత్రం 'గోయా' మీరు కనే కలల టాల్కుం పౌడరు. తక్కిన టాల్కులకన్న ఇది శీతలకగా, ఆహ్లాదకరంగా ఉంటుంది.

ఇంకను, 'గోయా' నిపుణుల సాయంతో, సుగంధితమైన యీ 'టాల్క్' రోజంతా హాయినిస్తూ, పరిమళాన్ని వెదజల్లుతుంది.

అందాల 'బ్లాక్ రోస్' పువ్వుల్లా పరిమళించే గార్డీనియా, 'మురిపించే' 'పాస్‌పోర్ట్'లలో మీక్కావలసింది ఎన్నుకోండి!

జ్ఞాపకం వుంచుకోండి. ఈ మూడున్నూ చిరకాలం మన్నే క్రొత్త నిడుపాటి డబ్బాలలో దొరుకుతున్నాయి.

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్.
(ఇంగ్లండులో స్థాపితం)




క్రొత్త సూత్రంతో తయారయిన ఆహ్లాకరమైన టాల్క్ ఇప్పుడు పొడుగైన క్రొత్త టిన్నులలో లభిస్తోంది

AGC.5 TB

సుగంధముతో గూడిన టాల్కు తయారుచేసే

గోయా



వొస్తున్న మాధవిని రహస్యంగా అడిగింది.

'మాధవీ! మీవదిన పిచ్చిదనుకుంటానే'

'షోర్మయ్! రంజనీ!' అని పెద్దగా అరిచింది మాధవి

'వదినా! యీ మనిషితోనా నువ్వింత మర్యాదగా మాట్లాడింది?'

మాధవిలో ఆగ్రహం కట్టలు త్రెంచు కుంది

'నేంతా విన్నాను రంజనీ! నీవన్న మాటలకి నేనయితే నీ రెండుచెంపలు చెళ్ళు మన్పించేదాన్ని అయినా మించిపో లేదులే. ఇప్పుడు — యిప్పుడే వాయించగలను నా కక్ష తీరేవరకూ! కానీ వదిన వుండి పోయింది" ఆమె తీవ్ర క్రోధ దృష్టిలో రంజని భస్మమైపోతుందన్పించింది భానుమతికి.

"ఏమిటమ్మా!? అరే! రంజనీ! మాధవీ! ఏమిటిది" మాధవి కేకలు విని వచ్చిన వెంక ట్రామయ్యగారు ఆతురతతో ప్రశ్నించారు.

"ఏం లేదు నాన్నా! వీనా ముద్దుల మేన కోడలికి బుద్ధి జెప్పుతున్నాను" అన్నది మాధవి కోపంతో పళ్ళునూరుతూ

రంజనిలో చైతన్యమే లేదన్పించింది ఆమె వదనం విమూఢభావం తొలగిపోగానే

క్రోధంతో ఎర్రబడింది కందగడ్డలా.

"నాకేం జెప్ప నవసరంలేదు ముందు నువ్వునేర్చుకో" అని రంజని కోపంతో విసవిసా నడిచిపోయింది.

వెంకట్రామయ్యగారు ఆశ్చర్య చకితు లయ్యారు.

అరగంటవరకూ మాధవి కోపం చల్లారనే లేదు

తరువాత తండ్రికి జరిగిన సంగతి చెప్పి అన్నది.

"ఇన్ని అన్నా వదిన జవాబుచెప్పలేదు సరి గదా పైగా ఫలహారంపెట్టి మర్యాద జేసింది నాన్నా."

"జవాబు చెప్పడంవలన లాభంలేదు మాధవీ!" అన్నది భానుమతి గదిగుమ్మం దగ్గర నిలబడి.

"ఏం? ఎందుకులేదు?"

'రంజని అతి సామాన్యమైన మనిషి. నేనేదన్నా అన్నట్లయితే మన కుటుంబ గౌరవం, అన్యోన్యానురాగాలు అందరి నోళ్ళలోబడి అపహాస్యం పాలయ్యేవి."

తండ్రీ కూతుళ్ళిరువురూ స్తబ్దం

లయ్యారామాటల్లోని సత్యానికి. తరువాత భానుమతి మాధవితో అన్నది.

"నామీద కోపం వచ్చిందా మాధవీ?" వదిన కళ్ళలోకి చూసి అన్నదామె.

'కోపమెందుకురావాలి? వున్న యదా ర్థాన్ని చెప్పినపుడు నీనుంచి నేనెంతో నేర్చుకోవాలి వదినా!'

'అసలు నీకెలా కోపం రాకుండావుంది? ఆ రంజని అర్థంలేని వాగుడంతసేపు ఎలా ఓపిగ్గా వినగలిగావ్? నువ్వేమన్నా అంటా వేమో నని బాత్‌రూమ్‌లో వుండి చెవులు కొరుక్కున్నానుకో!'

'ఒకవేళ నేను రంజనికి ప్రతిగా విమ్మ రంగా అనివుంటే నువ్వింత ప్రేమగా నాతో మాట్లాడలేవు మాధవీ!'

'ఎందుకని?'

'వినడం రానివాళ్ళంటే నాకు వచ్చదు మాధవీ! గొంతు చించుకోవడం వివేకం వున్నవాళ్ళు చేయలేరు.'

'ఏమోబాబా అంత సహనం నాలోలేదు'

'ఎవరి సహనం వాళ్ళకు కన్పించదులే' అన్నది భానుమతి

'సరే! మాధవీ! అసలు మీ అన్నగారు కళ్ళులేని వారెలా అయ్యారు?'


'అది తలపుకు వస్తేనే భయమేస్తుంది వదినా! మీ యింటిదగ్గరే చెప్దామను కున్నాను. కానీ సమయం లభించలేదు.

అపుడు స్కూల్ ఫైనల్లో వున్నాడన్నయ్య. ఆఖరిపరీక్ష వ్రాసి వస్తూండగా హెడ్ మాష్టరు పిలిచి వాళ్ళ సైన్సుమాష్టర్ని పిలవమని చెప్పారు. అన్నయ్య లేబొరేటరీ రూమ్‌కు వెళ్ళాడు. నేను బయటే నిల్చు న్నాను' రెండుమూడు నిమిషాల తర్వాత 'అమ్మో!' అన్నకేక విన్పించి లోపలికి పరుగెత్తాను.

అన్నయ్యను కుర్చీలో కూర్చోబెట్టి ముఖం తుడుస్తున్నారు మాష్టరు. గాభ రాగా ఏం జరిగిందని అడిగాను.

'సైన్సు మాష్టరేదో ప్రయోగం చేస్తూండగా అన్నయ్య వెళ్ళి పిల్చాడట. ఆయన తల యిటు త్రిప్పిచూసేలోపల చేతిలో వున్న టెస్టుట్యూబ్ ఒరిగి అందులో వున్న యాసిడ్ అన్నయ్య ముఖంమీదికి చిందిందట. అదే యిక అన్నయ్య ఆఖరి సారిగా యీ ప్రపంచాన్ని చూడడం.'

'హా! తర్వాత!' నిట్టూర్చి అడిగింది



భానుమతి.

'నాన్నగారెంతోమంది డాక్టర్ల చేత ట్రీట్‌మెంట్ చేయించారు కానీ లాభంలేక పోయింది విశాఖపట్నంలాంటి పట్నాల క్కూడా తీసికెళ్ళారు. ఎంతో డబ్బు ఖర్చయింది ఇల్లు తాకట్టుపెట్టి, అప్పుచేసి, బొంబాయిలో పెద్దడాక్టరున్నాడంటే వెళ్ళాం కానీ అక్కడా చుక్కెదురయ్యింది.' అన్నది మాధవి

భారంగా నిశ్వసించింది భానుమతి

ఆ సాయంత్రం కృష్ణమోహన్ రంజని చేసిన రభస తెలిసి అడిగాడు.

'ఏం లేదనుకోండి. కానీ ఆ రంజని రభసకన్నా మన మాధవికోపం చూసేసరికి నాకెంతో భయం వేసింది.

మావగారూ, నేనూ, మాధవి కోపాన్ని శాంతింపజేయలేక సతమతమైపోయాం.'

'ఉద్రేకం ఎక్కువ మాధవికి ఇంకా నయం. నువ్వుండబట్టి అంతటితో ఆగి పోయింది' అన్నాడు కృష్ణమోహన్'

'ఏం? నేనంటే భయమా?'

'భయపెట్టి శాసించేవాళ్ళ గొప్ప నాన్నగారు అలాంటివాళ్ళంటే మాధవికి ఒళ్ళు మంట

ప్రేమతో నే దండిస్తావు నువ్వు. అందుకే శాంతించింది.'

'అలాగా! సరి! ఒకసంగతి చెప్పాలను కుంటున్నాను' క్షణంమాత్రం ఆగి అన్న దామె

'మనకింకా ఋణం వున్నట్టుంది. తీర్చి వేస్తే బావుంటుందేమో?'

'డబ్బేది భానూ?'

'అమ్మగారిచ్చిన ముప్పయి వేలున్నా యిగా?'

'నాన్నగారందుకు ఒప్పుకోరు'

'నేను ఒప్పుకుంటున్నాను'

'భానూ!' విస్మయంగా చూశాడామె వైపు.

'నన్ను కోడలిగా స్వీకరించగలిగినవారు నాద్వారా వచ్చిన డబ్బునుకూడా స్వీకరించక తప్పదని ఆయన గ్రహించగలరు -

అయినా మామగారేమి వృధాగా ఖర్చు పెట్టలేదుగా ?'

'నీ యిష్టం' అన్నాడతడు

(ఇంకా ఉంది)



'స్త్రీ కాలంజేలో డాక్టరేటు పుచ్చుకున్న పెద్దమ్మ కూతురికి పెళ్ళయితేనేం? జీవితం అంటే తెలియకపోయాక' అంటూ ఇద్దర్ని చెప్పడానికివచ్చిన పక్కింటి పిన్ని గారు కూర్చున్నారు. అప్పుడుమరి డాక్టరేట్ ఎం మా తా. సంసారం అంటే ఇది ఎవరికి తెలుసున్నదా ఏం? అన్నాను ఈ సాధ ఇలాగే నా ఫ్రెండ్ ఉష వాళ్ళ అమ్మని కోప్పడుతోంది ఆ లేడీకి పంపినంత మాత్రాన ఎంత నేర్చుకున్నానా? అని!... జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు ఉన్నతమైన మెదడుకీ వస్తువైన శరీరణావసరాలకీ ఘర్షణ తప్పనుకుంటాను

ఏ, సంవత్సరం అయి పెళ్ళయి హాయిగా ఉంటుందని అందరూ తలపో స్తున్న సుందరాంగి 'నా కెందుకిలా ఉంది? నే నెందుకిలా అయిపోతున్నాను?' అంటూ వాపోతే ఆశ్చర్యంగానే ఉంటుంది 'జీవితం నుంచి నేను అతిగా కోరుకుంటున్నానా? జీవితం అంటే ఇంతే కాదు ఇంకా ఏదో ఉందని బాధపడుతున్నానా? జీవితంఅంటె ఇంతేనా అని నిరుత్సాహ పడుతున్నానా?' అంటూ ప్రశ్నలు వేసుకుంటే అన్ని ప్రశ్నలే సుందరాంగికి వచ్చిన యిబ్బందే అక్కడ 'మావారు హాయిగా ఉంటారు సినిమాలు, పుస్తకాలు, నాటకాలు స్నేహితులతో ఆ బిర్రు ఉండేవారి కింకేలోటూ ఉన్నట్టు అనిపించదు బాగా చదువుకున్న వారే మీ రెందుకింత సామాన్యమైన వాటితో తృప్తిగా ఉంటారు? ఎందుకిలా సామాన్యమైన వాటితో తృప్తిగా ఉండ కల్గుతున్నారు? ఇంతకంటె ఉన్నతమైనవి లేవా? నాకు అలాగే అనిపిస్తుంది శాస్త్రీయ సంగీతం తీవ్రమైన సాహిత్యం, జీవితపు విలువలు ఆసక్తితో చర్చించకల స్నేహితులు కావాలి ఇవేవీ మావారితో చర్చించే అవకాశంకూడ లేదు నాకు. నిజానికి జీవిత భాగస్వామితో ఈ మాత్రపు ఏకాభిప్రాయమేనా లేకుంటే ఎలాగ అని సతమతమై పోతాను ఆయనెంతో మంచివారు. నా తీక్షణ దృష్టిని అర్థం చేసుకుని నేనెలా ఉంటే అలాగే నన్ను స్వీకరించి హాయిగా ఉండకల్గుతున్నారు మా వైవాహిక జీవితంలో ఆయనకేం లోటు కనిపించడంలేదు. కాని నాకేదో లోటుగా ఉంటుంది ఒంటరితనం పీడిస్తుంది. ఒకొక్కప్పుడు భర్తగారే ఏదో కొత్తమనిషి లాగా తోస్తున్నారు' అంటూ వాపోయే చదువుకున్న సుందరాంగిని అర్థం చేసుకోవడం సులభమే అయినా ఎవరూ అంతగా పట్టించుకోరు.

సుందరాంగి చాలామంది అమ్మాయిల్లాగే 'పెళ్ళి' మంచి ఆత్మాశతో ఎన్నెన్నో కోరిన వ్యక్తి. అవన్నీ అసలు జీవితాన్నుంచి కోరిఉండాలి. జీవితంలో ఇద్దరు వ్యక్తులకు అన్నిటా ఏకీభావం ఉండడం అన్నది అసంభవం. ఏ ఒక్క వ్యక్తీ ఇతర వ్యక్తిని అన్నిటా సంతృప్తిపరచడం, పరచ కల్గడం అన్నది మరీ అసంభవం. . అందుకే సుందరాంగిలాంటి భార్య, ఆమె భర్తలాంటి భర్తకి - ముఖ్యమైన విషయాలలో ఏకీభావం ఉన్నా — ఇతరత్రా మానసిక వికాసం కోసం స్నేహితులూ సరదాలూ ఎంతైనా అవసరం.

'వృత్తి ఉద్యోగాలలో అలసిన మగవాడు తేలిక' సరదాలపట్ల కుతూహలం చూపడం తృప్తి పడడంలో ఆశ్చర్యంలేదు అలగే భర్త ఇంటికి రాగానే 'విజ్ఞానాత్మకంగా' విషయాలు చర్చించాలని చదువుకున్న భార్య కోరడంలోను ఆశ్చర్యంలేదు — కుదరదంతే ఈ సంగతి సుందరాంగి ఎంత త్వరగా గుర్తించి—సర్దుకోగల్గితే — ఇద్దరికీ అంత మంచిది. 'మావి ఉత్తరదక్షిణ ధృవాలు' అంటూ వాపో నక్కరలేదు 'మేం అభిరుచుల విషయంలో ఏకీభవించలేం' అని అర్థం చేసుకోకల్గితే చాలు — వైవాహిక జీవితం రాచబాటపై సాగిపోతుంది. అంతే గాని ఏ ఫాక్టరీలోనో, రిసర్చి లాబ్‌లోనో, బుర్ర పగలకొట్టుకుని వచ్చిన భర్తగారు 'రసెల్ ఫిలాసఫి' తనతో చర్చించడానికి సుముఖంగా లేడని వాపోయి ప్రయోజనం ఏమిటి? వెనకటికి సినిమా పాటలంటే చెవికోసుకునే మీ వారిని కచేరీకి రమ్మంటే 'చెవికోసిన మేకలా అరుస్తాడు వేధించలేను. నీ స్నేహితులతో వెళ్ళు బాబూ' అంటూ పిల్లల్ని సహితం చూసుకుందుకు సిద్ధమైన మా వారిసంగతి వింటే సుందరాంగికి ధైర్యం వస్తుంది. తప్పదు!! ●



స్టైలులోను స్పీడులోను



సాటిలేనిది!

మీకు వాస్తవంగా మంచి సైకిల్
కావాలనుకుంటే కొనవలసినది

నార్టన్

లేక

నార్టన్ డిలక్స్

నార్టన్ మరియు నార్టన్ డిలక్స్‌ను వాడితే రోడ్ మీద అవి ఎంత వేగంగా, చక్కగా వెళ్తునో మీకే తెలుస్తుంది! ధర విషయంలో కూడా వీటిలో ఏ సైకిల్ అయినా సరసంగా వుంటుంది. ఎందుకంటే కట్టుదిట్టమైన క్వాలిటీ కంట్రోల్‌తో ప్రతిభాగము ఒకే సంస్థచే అతి తక్కువ ఖర్చుతో చేయబడుతుంది.

హింద్ సైకిల్స్ లిమిటెడ్

250 వర్లి, బొంబాయి 25.

పిల్లలకు మోటగావుండేవి, వ్యక్తి వెళ్ళడానికి తేలికగా వెళ్ళే, దృఢమైనవి, నవయువకులకు స్పోర్టింగ్ సైకిల్‌లు మొదలైన సైకిల్‌లు పూర్తి రేంజ్‌లో లభిస్తాయి.

SAS. HC-22 TEL



'ఆరో సరూయేనా!' ఆశ్చర్యంతో తన కళ్ళను తనే నమ్మలేకపోయింది టైపిస్టు రేణుక 'సందేహం లేదు. ఆ కళ్ళూ, ఆ నడకా, వెయ్యిమందిలోనైనా పట్టెయ్యగలను' అనుకుంది

తన టేబుల్ ముందు నించి లేచి ఆతృతగా సరూవైపు రెండడుగులు వేసింది ఇంతలో ఎవరో మేనేజరు గారొస్తున్నారనగానే ఎవరి స్థానానికి వారు తప్పుకున్నారు రేణుకకూడా తన సీటువద్దకు వచ్చేసింది అంతవరకూ కోలాహలంగా ఉన్న ఆఫీసంతా నిశ్శబ్దమైపోయింది. అంతా తలలొంచుకుని చాలా శ్రద్ధతో తమ తమ పనుల్లో నిమగ్నమైనట్లున్నా, మిగతా ప్రపంచంతో తమకేమీ సంబంధంలేనట్లూ కూర్చున్నారు

మేనేజరుగారు ఒక్క పర్యాయం అందరినీ చిరునవ్వుతో పలకరించి తన గదిలోనికెళ్ళారు. వెనువెంటనే ప్యూను వచ్చి సెక్షన్ హెడ్‌ను మేనేజరుగారు పిలుస్తున్నట్లు చెప్పాడు అందరికళ్ళూ సెక్షన్ హెడ్ రామ్మూర్తిగార్ని మేనేజరుగదిదాకా సాగనంపి, అతరువాత ఆయన సీటుదగ్గరే కుర్చీలో కూర్చున్నామె మీదకు వాలాయి. అసలా ఆఫీసులోకి క్రొత్తగా ప్రవేశించిన వారెవరైనాసరే మిగతావారి (ప్యూను దగ్గరనుండి మేనేజరుగారి పి ఎ వరకూ) సుదీర్ఘ పర్యవేక్షణ నెదుర్కోవలసినదే

సన్నటి జరీఅంచు మబ్బురంగు వెంకటగిరి చీరె, తెల్లజాకెట్, మెడలో ఒక బంగారు గొలుసూ ఆమె చాలా నిరాడంబరంగానూ, సన్నగా నాజూగ్గానూ ఉన్నది. చూడగానే గౌరవభావం కలిగేలా కనబడింది.

గుసగుసలు ప్రారంభమయ్యాయి.

'ఎవరావిడ?' కుతూహలాన్ని వెళ్ళగక్కాడు సుబ్బారావు

'చావ అనేదుంటే అడగరాదూ పోయా!' వెంకన్న పంతులు వెక్కిరింపు

'మన ఆఫీసులో ఉద్యోగాని కొచ్చిన బాపతులా ఉన్నది ఇందాక ఏదో కాగితాలు రామ్మూర్తిగారి కిస్తూంటే చూశా' అన్నాడు చక్రపాణి తన పని తనాదికి పొంగిపోతూ.

'అంతవరకేగా! డేట్ ఆఫ్ బర్తూ, పేరిడా కాదా, మొదలైన వివరాలు కూడా సేకరించలేక పోయారా!' వెంకన్నపంతులు హేళన

'అవన్నీ నాకెందుకూ! పెళ్ళి కావలసిన దామోదరం లాంటి వాళ్ళకుగానీ' ఉడుక్కున్నాడు చక్రపాణి

'అసలావిడ కెప్పుడో పెళ్ళైందట. మొగుణ్ణొదిలేసిందట అందుకే ఉద్యోగ ప్రయత్నం. అందరి కన్నా రెండాకు లెక్కువే చదివిన దామోదరం ట్రయుంఫెంటుగా ఇన్ఫర్మేషను ఫీడు చేశాడు

'ఏమిటీ! భలే ఛాన్సే కొటావ్ పో"

దెబ్బతిన్న నాగులా తలఎత్తి చూసింది రేణుక. తన పనిలో నిమగ్నమైనా అప్రయత్నంగానే వీరి మాటలు తను వింటూంది ఆమెకు వీరి అవహేళనలూ వెకిలి మాటలూ అన్నీ సుపరిచితాలే. అందుకే వారందరికీ తను కాస్త ఎడంగానే ఉం

టుంది. 'ఇంటెనాషల్ ఎలిమెంటని', 'హారు గ్గిటని పొట్న చెట'ని తనను గురించి వాళ్ళు చెప్పుకోడం తనకు తెలిసి మొదట్లో కొంచెం బాధపడ్డా, వాళ్ళకు ఎడంగా ఉండడమే శ్రేయస్కరమని అలాగే ఉంటూంది. సరూని గురించి అలా దుష్ప్రచారం చేయడం విని సహించలేకపోయిందామె.

'ఏమిటి మీరంటున్నది?' అందామని తలెత్తి వాళ్ళ వంక చూడబోయి, సరూ కూర్చున్న దిక్కుకే తల తిప్పింది. టేబుల్ మీద ఎడమ మోచేయాన్ని అరచేత చెంపానించి, తలొంచుకుని దీర్ఘాలోచనలో మున్న సరోజను చూడగానే తను ఆ 'కోతిమూతి' గుమాస్తాలను అడుగదలచుకున్న మాట కాస్తా మర్చిపోయింది రేణుక. ఆమె ఆశ్చర్యానికి అంతు లేదు. ఆర్నెల్ల క్రితం అమ్మకు సుస్తీగా ఉంటే నాలుగు రోజులు కాజువల్ లీవు పెట్టి వాళ్ళూరెళ్ళినప్పుడు గిరిజ చెప్పిన మాటలు మనస్సులో మెదిలాయి.

"సరోజ పూర్వపు సరోజ కాదిప్పుడు బొత్తిగా మారిపోయింది రేణూ! ఇప్పుడామె ఓ పెద్ద బిజినెస్‌మన్‌కు భార్య. ఐశ్వర్యానికి లోటులేదు. ఆ ఐశ్వర్యంతో బాటూ ఆమెలో ఓ రకమైన ఠీవి, అతిశయమూ తొంగి చూస్తున్నాయి. మేము వాళ్ళింటికెళ్ళినప్పుడు, తనకన్నా మా ముక్కూ మొహమూ ఎరుగని వాళ్ళాయనే ఆప్యాయంగా మాట్లాడాడు. సరోజ వేషమే మారిపోయింది. లిప్‌స్టిక్, బుగ్గల్ని రోజ్, కళ్ళకు మస్కారా, ఆ హెయిర్ స్టయిలూ, స్లీవ్‌లెస్ జాకెట్, వీటన్నిటికీ తోడు పెదాల్నంటి పెట్టుకున్న ఆ కృత్రిమపు చిరునవ్వూ—అవన్నీ చూసేసరికి నా ఒంటిని తేళ్ళూ జెర్రులూ పాకినట్లయిందనుకో. ఒక డెకొరేటెడ్ డాల్ లాగా ఉన్నదామె. మాటా మంతీ లేక అలా సోఫాలో కూచుని నన్నే తదేకంగా చూస్తూంటే ఎంతో చికాకేసింది."

గిరిజ వర్ణించిన సరోజకూ, ఆఫీసులో రామ్మూర్తిగారి టేబుల్ దగ్గర కూర్చున్న సరోజకూ పోలికలే లేవు. 'వాళ్ళాయనకు పెద్ద ఉద్యోగమేనాయె. ఆమెకు అత్తా, ఆడబడుచుల బరువు బాధ్యత అసలే లేవు. అందమైన బంగళా, ఇంటి నిండా నౌకర్లూ, వంట మనిషి, రెండు సరికొత్త కార్లూ, టెలిఫోనూ, ఫ్రిజిడేరూ, పోతులా పెరిగిన ఆ షియను కుక్కా—మొత్తానికి ఆధునిక గృహిణి కోరుకునే పరికరాలన్నీ ఆ యింట్లో చూడగలమని గిరిజ చెప్పిందే! మరిక ఈమె యిక్కడికెందుకొచ్చిందో, ఆ దామోదరమన్నట్లు భర్తతో దెబ్బలాడి కాదు కదా?' ఆలోచనల కంత రాయం కలిగిస్తూ సరోజ అప్పుడే అనాలోచితంగా తలెత్తి రేణుక వైపు చూసింది. ఇద్దరూ దూరం నుండే చిరునవ్వులతో పలకరించుకున్నారు. సరోజ, మొహంలో యిందాకట్నించి దోబూచు లాడుతున్న మబ్బుతెరలు ఒక్కసారి పక్కకు తప్పుకుని తిరిగి తమ స్థానానికి చేరుకున్నాయి. అప్పుడే ప్యూను వచ్చి మేనేజరుగారు పిలుస్తున్నట్లు చెప్పగా సరోజ వెళ్ళింది.

ఆ తరువాత అవసరమైన కాగితాలేవో ప్రిపేరు చేయడంలో నిమగ్నమైపోయింది రేణుక. లంచ్ యింటర్వెల్‌లో కాగితాలన్నీ సర్ది లేవబోతూంటే సరోజే వచ్చి చేయి పట్టుకున్నది.

"అబ్బ! ఎన్నాళ్ళకెన్నాళ్ళకు, సరూ! వచ్చిన పని అయిందా? కాఫీ తాగుతూ అన్ని విషయాలూ మాట్లాడుకుందాం దా" అంటూ లేచింది.

"ఓహో! మన పొట్ల చెటుకు దోస్తు దొరికిందే!" అనీ, 'ఎలా తెలుసో వాళ్ళిద్దరికీ' అనీ వినవస్తున్న కామెంట్లును విననట్లుగా మొహం పెట్టి ముందుకు సాగింది సరోజతో సహా.

హోటల్ ద్వారక్‌లో కాఫీ త్రాగుతూ కూర్చున్నారిద్దరూ, ఎదురెదురుగా.

ఒకదాని నొకటి నెట్టుకొస్తున్న ప్రశ్న పరంపరల ప్రవాహానికి తట్టుకోలేక ఉక్కిరిబిక్కిరైపోతూంది రేణుక. కానీ, ఏమడిగితే ఏమో, అని కుతూహలాన్నంతటినీ చంపుకుని చిరునవ్వుతో సరోజ మొహంలోకి చూస్తూ,

'నువ్వీ వూళ్ళో ఉన్నట్లు నాకసలు తెలీదు సుమా! మీరెక్కడా ఉంటా!' అని అతి సామాన్యంగా అడిగించి.

సరోజ కన్నార్పకుండా రేణుకనే చూస్తున్నది 'రేణూ! నువ్వీ ఆఫీసులోనే పని చేస్తున్నట్లు నేనూ ఎరుగను. ఇవ్వాళ ఎంత మంచిరోజు! నిన్నీ విధంగా చూడగలుగుతానని నేనెన్నడూ ఊహించలేదు' అంటూ రేణుక చేతిని గట్టిగా నొక్కింది. ఆమె కన్నుల్లోని కాంతి, పెదాలపైని చిరునవ్వూ, ఆమె ఆక్షణంలో ఎంత తృప్తీ, ఆనందమూ పొందుతూన్నదో చెప్పక చెప్పుచున్నవి.

గిరిజ వర్ణించిన సరోజ ఈమేనా అని తెల్లబోయింది రేణుక. అప్పటికే దామోదరం ప్రభృతులు తమ చుట్టు ప్రక్కల నున్న బల్లల్ని ఆక్రమించుకోవడం గమనించి, 'కాఫీ త్రాగు సరూ! వివరాలన్నీ సాయంత్రం మాట్లాడదాం. ఆఫీసు నుంచి తిన్నగా మాయింటికే వెళ్దాం యివ్వాళ' మెల్లిగా ఉన్నది.

'ఈ ఒక్కరోజే ఏం ఖర్మం! ఇక మకామే మీ బసకు మార్చేస్తా, మీ వారి కభ్యంతరం లేకపోతే' ఆశగా చూసింది రేణు మొహంలోకి.

'మా వారెవరూ? నేనింకా సింగిలే. సాయంత్రం అన్ని ఏర్పాట్లూ చేసుకుందాం. అప్పుడే టైమైపోవస్తూంది' అంటూంటే తెల్లబోవడం సరోజ వంతైంది.

బిల్లు చెల్లించి బయట పడ్డారిద్దరూ. దారిలో సరోజ చెప్పింది 'బి' సెక్షన్‌లో ఉన్న టెంపరరీ వేకెన్సీలో తనను వేసినట్లు.

* * *

'అసలేం జరిగిందో మొదట్నించి చెప్పూ. ఏమడిగితే ఎక్కడ నొచ్చుకుంటావోనని భయపడి చస్తున్నాను. మీ ఆయనేమో బాగా డబ్బున్న వాడేనాయె. ఆయన్నొదిలి నువ్వు ఉద్యోగం కోసం వచ్చావంటే నే న్నమ్మలేకుండా ఉన్నానే, సరూ!' తన అనుమానాన్ని బైట పెట్టింది రేణుక.

అనుకున్న ప్రకారం ఆసాయంత్రం వారిద్దరూ సరోజ ఉంటున్న హోటల్ గది ఖాళీ చేయించి ఆమె సామాన్లు రేణుక యింటికి తెచ్చారు. రాత్రి భోజనాలయిం తరువాత ఉన్న ఒక్క పట్టె మంచం మీదా సరోజ పడుకుంటే ఆదగ్గరే కుర్చీ వేసుకు కూచుంది రేణు.

'కథలాగా చెప్పడం నాచేతగాదు రేణూ. అసలు చెప్పుకోదగ్గ విశేషాలు కూడా ఏమీలేవు. మనశ్శాంతి లేక ఈమధ్య నేను పడుతూన్న బాధ నా శత్రువు క్కూడా కోరను. మీ ఆఫీసులో టెంపరరీ వేకెన్సీ ఉన్నదని ఓనాడు మేనేజరు మావారితో అంటూంటే విని అప్లై చేశాను. మేనేజరు మావార్నెరుగును కానీ నన్నెరుగడు. తరచూ మాయింటికేదో పనుల మీద వచ్చేవాడు. మావారికి నేనీ జాబ్‌కు అప్లై చేసినట్టుగానీ, అసలు నేనిక్కడి కొచ్చినట్లుగానీ తెలియదు. నా అడ్రసు మాయింటి కేరాఫ్‌కు యివ్వడంతో మేనేజరు యింప్రెస్ అయి బహుశా ఆయన బంధువెవర్నో అనుకుని యింటర్వ్యూ వగైరా గొడవలేం లేకుండానే సులువుగా ఉద్యోగమిచ్చాడు. నేను చేస్తున్న పని సబబైనదో కాదో నాకే తెలియదు. కొన్నాళ్ళ పాటు విడిగా స్వతంత్రంగా గడపా లనిపించింది అంతే.' నిటూర్చింది సరోజ.

'ప్రస్తుతం యింతకన్నా చెప్పలేను. నా విషయాలన్నీ స్థిమితంగా మరోసారి మాట్లాడదాం గానీ, నీ సంగతి చెప్పు. నువ్వు సింగిలే నంటావేం? నాలుగేళ్ళ నాడే నీ వెడ్డింగ్ కార్డు పంపావు కదూ. నేను గ్రీటింగ్స్ కూడా పంపినట్లు జ్ఞాపకం. ఆతరువాత పరిస్థితుల ప్రభావం వల్ల పాత స్నేహితులెవ్వరితోనూ కాంటాక్ట్ లేకుండాపోయింది. ఇవ్వాళ నిన్నాఫీసులో కలుసుకునే వరకూ నీ విషయం నాకు తెలియనే తెలియదు. అసలేమైంది? ఆమేరేజి జరుగలేదా?' ప్రశ్నించడం సరోజ వంతైంది.

'లేదు'

'సారీ, రేణూ! నీ మనసు నొప్పించానేమో నన్ను క్షమించు' సరోజ నొచ్చుకున్నది.

'అలాటి దేమీ లేదు సరూ! నేను పడ్డ మనోవ్యథేదో అప్పుడే పడ్డాను. ఆ గాయం త్వరలోనే మానిపోయింది కానీ, దాని తాలూకు మచ్చమాత్రం మిగిలిపోయింది. అది మా మేనమామ ఏర్పాటు చేసిన సంబంధం. వరుడు రైల్వే ఆసుపత్రిలో మేల్ నర్సు. కట్నం రెండు వేల ఐదొందలు అంటే ఆస్తిపాస్తులున్న వాళ్ళు కాము గాబట్టి అడంబరాలూ, ఆర్భాటాలూ కోరరు ఒద్దికతో సెటిల్ చేయొచ్చునని మామయ్య అంచనా. అమ్మకు ఆమాటే నచ్చజెప్పాడు. అప్పటికే [illegible] సంబంధాలు తప్పిపోవడంతో అమ్మ చాలా బెదిరిపోయింది. నాకు పెళ్ళి కాదేమోనని.

'కారణం! కొందరికి పిల్ల నచ్చితే, పిల్ల చదువు నచ్చేది గాదు. 'చదువుకున్న పిల్ల సామాన్య సంసారాల్లో ఏం యిముడుతుంది? మా అబ్బాయేం సుఖపడతాడు?' అన్న అనుమానం మా మొహాన్నే వ్యక్తం చేసేవారు. కొందరికి మేమివ్వగల కట్నం నచ్చలేదు. బేరాలు పెట్టే వారు. '[illegible]

ఈ జన్మ కిదిచాలు

ఉన్నంతలో మోరిచ్చి దాని కన్నా రెండు వేలెక్కువే ఇస్తామంటున్నారు. కానీ, మా అబ్బాయి మీ పిల్ల మీద మోజు పడుతున్నాడు అప్పై రెండూ కలిపేసి ఖాయం చేసేయండి' అన్నాడో పెద్దమనిషి.

'విజావికి రాజమండ్రీ వాళ్ళు మాకు పోటీకి రెండు వేలెక్కువ ఇస్తామన్నారో లేదో మాకైతే తెలీదు గానీ, మాకు మాత్రం ఆ రెండున్నర వేలూ సమకూర్చడానికే చాలా కష్టమయింది. ఆ పైన పెళ్ళి ఖర్చు ఎక్కడ భరిస్తాడు అన్నయ్యెక్కడూ? అప్పటికే మా యిద్దరి చదువులకూ ఉన్న నాలు గెకరాలూ హరించుకు పోయ్యాయి పేరుకైతే కాలేజీలో లెక్చరరన్న మాటేగానీ అన్నయ్యకొచ్చే ఆ నాలుగొందలూ మా సంసారానికే చాలేవికావు అన్నయ్య సంసారం నానాటికీ పెరిగేదేగానీ, తరిగేది కాదు యింక వెనకేయడ మెక్కడ?

'ఈ పరిస్థితులన్నీ ఎరిగున్న నేను కూడా మామయ్య తెచ్చిన సంబంధానికి ఒప్పుకున్నాను అంతేకానీ, అబ్బాయి మీద ఆమాంతంగా ప్రేమ పుట్టుకొచ్చి కాదు కానీ, నా కో ధైర్యముండేది సరూ! ఎవరి జీవితంలో ప్రవేశించినా, వాళ్ళకి నా సర్వస్వం అర్పించి సుఖ పెట్టగలనని కానీ ఆ అవకాశం భగవంతు డివ్వలా ముహూర్తం యింకా వారంరోజు లుండనగా అన్నయ్యకు గుండె జబ్బొచ్చింది. పెళ్ళికని సమకూర్చుకున్న డబ్బు డాక్టర్లకనీ, మందులకనీ ఖర్చుపెట్టక తప్పలేదు అన్నయ్య కోలుకునేసరికి నెల పైనే పట్టింది ఆ ముహూర్తం తప్పిపోయింది కానీ మా ఆర్థిక పరిస్థితి మాత్రం కోలుకోలేదు ఖర్చు పెట్టిన డబ్బు పూడ్చలేకపోయ్యాము ఇక నా పెళ్ళి ఆగి పోవలసి వచ్చింది అప్పుడు అన్నయ్య పడే మనో వ్యధ చూడలేకపోయ్యాను సాహసించి, అమ్మకూ, అన్నయ్యకూ తెలియకుండా మేక్ నర్సుగారికో ఉత్తరం వ్రాశాను, పరిస్థితులన్నీ వివరిస్తూ అమ్మా అన్నయ్యలు నా పెండ్లి విషయమై పడే బాధ తెల్పుతూ, ప్రస్తుతం బ్యాంకులో మిగిలిన ఒకటిన్నర వేలతోనా సరిపెట్టుకుంటే మిగతావి, అన్నయ్య తరువాత నిదానంగా సర్దుతాడనిన్నీ అలా ఒకవేళ చేయలేకపోతే నేనైనా జాబ్ చేసి అన్నయ్య మాట నిలబెట్టుతాననిన్ని వ్రాశాను నేను చేసిన పనిలో దోషమేమిటో ఈనాటికీ బోధపడంకాదు కానీ, అది అపార్థాలకి దారి తీసింది.'

'ఏం జరిగింది?' పడుకున్నదల్లా లేచి కూర్చుంది సరోజ

'ఆ ఏముందీ జరగడానికి అతనా ఉత్తరాన్ని తండ్రికి చూపాడు గావాల్ను, మరో నాలుగు, రోజుల్లో అతని తండ్రి మరో యిద్దరు పెద్ద మనుష్యులను కూడబెట్టుకుని మాయింటి కొచ్చాడు, ఆ సమయంలో మామయ్యకూడా అక్కడే ఉన్నాడు నా ఉత్తరాన్ని మా వాళ్ళందరికీ చూపి, మీ పిల్ల తనంతట తానే వ్రాసిందో, మీరె ఆమె చేత యిలా వ్రాయించారో మాకైతే తెలీదుకానీ, యిక మీ సంబంధం మాకక్కర్లేదు యింకా పెళ్ళి కాకముందే మావాణ్ణి కంట్రోల్లో పెట్టాలని చూసింది ఏదో ఎంగిబ్బందుల్లో ఉన్నారు గావాల్ను పిల్లను కట్నం లేకుండా చేసుకుంటారని స్వయంగా వచ్చాము లేకపోతే మేము రావలసిన పనేలేదు' అని తన దయార్ద్ర హృదయాన్ని చాటి చూపించాడు అమ్మ ప్రమాన్పడిపోయింది అన్నయ్యకు నోట మాటా రాలేదు మామయ్య మండిపడ్డాడు.

'ఏం, మేమంతా చచ్చామనుకున్నావా? పెద్దరిక మంతా నీ నెత్తినేసుకు ఈ పని చేశావ్? ఇక ఈ జన్మలో నీ పెళ్ళి నష్టే!' నానామాటలన్నాడు అప్పటికే నా ప్రాణం అవమానంతో సగం చచ్చి పోయింది మామయ్య మాటలు నన్ను మరీ క్రుంగదీశాయి గదిలో కెళ్ళి తలుపేసుకుని ఎంతగా ఏడ్చానో ఎవ్వరూ యెరుగరు

"ఎవరికి మనస్తాపం లేకుండా చేద్దామని ప్రయత్నించానో వారికి మరింత బాధ కలిగించాను, నా తొందరపాటువల్ల ఇక ఈ బ్రతుకు నిరర్థక మనిపించింది చచ్చిపోదామనుకున్నాను కానీ చావడ మంత తేలికైన పనికాదు దానిక్కూడా మనో ధైర్యం కావాలని అప్పుడు గుర్తించాను, సరూ!"

'నిజమే' నిట్టూర్చింది సరోజ

'నా బి ఎ సర్టిఫికేటూ, వో జత చీరెలూ, కొద్ది డబ్బూ చిన్న పెట్టెలో సర్దుకుని అర్ధ రాత్రి ఎవరికీ తెలియకుండా స్టేషను చేరుకున్నాను అమ్మకూ, అన్నయ్యకూ మాత్రం నేను బ్రతికే ఉన్నాననీ, నన్ను వెతికించే ప్రయత్నాల్లు చేయొ వద్దనీ, వారికి నా ముఖం చూపలేననీ, నన్ను క్షమించమనీ జాబు వ్రాసిపెట్టి హైద్రాబాద్ వస్తినాన ఇక్కడికి రాగానే నేను చేసిన దేమిటంటే యిల్లు వెతకడం ఆశ్రయమంటూ ఒక టేర్పడిన తరు వాత ఉద్యోగ ప్రయత్నం చేయవచ్చని నా వూహ లేకపోతే ఈ మహాపట్టణంలో ఒంటరి స్త్రీలు గౌరవంగా బతగ్గలరా? అదృష్టవశాత్తూ రైల్లో పరిచయమైన ఒకామె ద్వారా ఈ గది దొరికింది ఇక్కడ దాదాపు రెణ్ణెల్లు దిక్కు తెలియని పక్షిలా అల్లాడిపోయ్యాను చేతనున్న ఒక గాజులజత, మా నాన్నగా రుండగా చేయించిన గొలుసూ కొన్నా ళ్ళాదు కున్నాయి ఇంటివారికి వంట పనుల్లో చేదోడువాదోడుగా ఉంటూ వారి సదభిప్రాయాన్ని సంపాదించాను బన్ను మాత్రం తిని కొన్నాళ్ళూ మంచినీళ్ళు సోడాలతో కొన్నాళ్ళూ గడుపుతూ ఉద్యోగ ప్రయత్నాలు చేశాను అప్పుడు, అంటే, నాలుగేళ్ళనాడు, మన ఆఫీసులో మరో మేనేజ రుండే వారు చాలా మంచివాడు ఆయన ఈ ఎదురు డాబాలో ఉండేవారు ఒక నా డాయన భార్యకు నా బాధంతా చెప్పుకుని ఏడ్చేశాను (ఆవిడె కూడా నేను వంట పనులకు అప్పుడప్పుడు సాయం వెళ్లే దాన్నిలె) మరి ఆయనతో ఏం చెప్పిందో ఏమో, ఆ యిల్లాలు, నా క్వాలిఫికేషన్లన్నీ కనుక్కుని మరో వారం రోజుల్లో తమ ఆఫీసులోనే టెంపరరి వేకన్సీలో యల్ డి. సి గా వేయించారు అప్పట్నించీ ఎవరు శలవుపెట్టినా వారి స్థానంలో నన్నేసేవారు అలా ఆఫీసు పనుల్లో బాగా తర్ఫీదయాను ఆయన సలహామీదనే నైట్ క్లాసెస్‌కు వెళ్ళి టైపూ షార్టుహాండూ పరీక్షలకు కట్టి గట్టెక్కాను. టైపిస్టుగా ఒ నాడాది క్రితమే పెర్మనెం టైంది రోజులు వో రకంగా గడిచి పోతున్నాయి ఆ దంపతుల చలవ వల్ల ఆ తరువాత ఆ మేనేజరు గారికి బదిలీ అయింది ఈయనొచ్చారు" భారంగా నిట్టూర్చింది రేణుక.

'మీ వాళ్ళకు తెలుసా నీ విక్కడున్నట్లు?'

'ఆ! నేను కాస్త నిలద్రొక్కుకోగానే నా వివరా లన్నీ వాళ్ళకు వ్రాశాను ప్రతి నెలా జీతంలో కొంత వెనకేసి, రెండొందలూ, మూడొందలూ కాగానే అన్నయ్యకు పంపుతూ ఉంటాను.'

'అమ్మ నిక్కడకు తెచ్చుకోక పోయ్యావా నీకు సాయంగా ఉండేవారుగా?'

'లేదు సరూ! అమ్మ యిక్కడుండ లేదు. ఆమె పెద్దదై పోయింది మనుమలూ, మనుమ రాండ్ర మధ్య కాలం వెళ్ళబుచ్చాల్సిన రోజులు. పైగా అన్నయ్యకిక పూర్వపు జబ్బు అప్పుడప్పుడు తిరగబెడ్తూ ఉంటుంది ఆమె అక్కడుండాల్సిన మనిషి నేనే వీలైనప్పుడల్లా వెళ్లి చూసొస్తుం టాను'

'మరిక పెళ్ళిమాట తలపెట్టలేదా?'

'చేసుకునే వాళ్ళుండొద్దూ ముప్పై ఏళ్ళు దాటుతున్నాయి నా కూడా ఇక ఈ జన్మ కిదే చాలు ననిపిస్తుంది'

'ఆఫీసులో అంతమంది మగాళ్ళున్నారు గదా! అందులో ఏ ఒక్కరూ ముందుకు రాలేదా?'

'పిచ్చిదానా! ఆఫీసులోని మగాళ్ళంతా మనతో సరదాగానూ, కులాసాగానూ కాలం గడిపేందుకు తయారుగా ఉంటారు గానీ, వివాహమాడటానికి సుంద కొస్తారను కుంటున్నావా? వారిలో పెళ్ళి లైనవాళ్ళూ, కానివాళ్ళూ, చాలాసార్లు నన్ను తమతో సినిమాలకు రమ్మనీ, కాఫీ హోటళ్ళకు రమ్మనీ పిలిచేవారు నే నందరికీ మొదట్నించీ దూరంగానే ఉండటంతో నాకేవేవో పేర్లు పెట్టి నా ఎదురుగ్గానే పెద్దగా చెప్పుకుని సంతోషిస్తూ ఉంటారు అవన్నీ నేను లక్ష్య పెట్టడం మాని చాలాకాలమైంది

'ఏం చేస్తాం! మన సమాజంలో స్త్రీ పాత్ర చాలా అల్పమైనది పురుషునితో సమానమైన తెలివితేటలు కలిగుండీ, వాటిని ఉపయోగపరచు కునే అవకాశాలకు దూరమైంది ఒంటరిగా మనల్ని మన కాళ్ళమీద నిలబడనీయరు పోనీ, వివాహ వ్యవస్థలోనైనా సుఖశాంతులను పొందుతుందా అంటే దానికి సమాధానం నువ్వు చెప్పాల్సిందే, నీ అనుభవాన్ని బట్టి"

'సరి సరి! నా అనుభవాలూ నేనూ నేనూ వో మనిషినే, నాదీ వో జీవితమే!' నిట్టూర్చింది సరోజ

"ఏమన్నా! మీరు ప్రేమించి పెళ్ళాడారటగా. మీ ఆయన నీ కనుసన్నల్లో మెలగుతాడట నిన్నో దేవతలా ఆరాధిస్తాడట. అసలు కాలు క్రిందె పెట్ట నీడట అథవా, పెట్టాల్సొచ్చినా పువ్వుల్లో నడి పిస్తాడట ఇంటినిండా నౌకర్లూ నీకేమే సరూ! అలా గంటూన్నా?"

'అవునవును బయటి ప్రపంచానికి కనబడే

దంతవరకే అది ఆరాధనే, అణగార్చడము అనిపిం
విస్తున్న వాళ్ళకు తప్ప బయటి వాళ్ళకేం తెలు
స్తుంది! పొద్దుపోయింది పడుకో మళ్ళీ పొద్దున్నే
ఉండనే ఉందిగా డ్యూటీ' అంటూ మాటమార్చింది

ఆ పూటకు చాప పరచుకుని, రేణుక ఎంత వారి
స్తున్నా వినకుండా కిందే పడుకుంది

'క్రింద పడుకోడానికి ఒంటితే ఎల్లా ఇక ముందు
ముందెన్ని యిబ్బందు లెదుర్కోవాలో' అన్నది

'నీకేం ఫరవాలేదులెద్దూ నే నున్నంత కాలం'
ధైర్యం చెప్పింది రేణుక

* • *

ఆరోజు రేణుక ఆఫీసు నుండి వచ్చేసరికి మంచం మీద బోర్లాపడుకునుంది సరోజ దిండులో దూర్చిన ముఖాన్ని బలవంతంగా తన వైపు త్రిప్పి చూచింది మొహమంతా వాడిపోయింది ఏడ్చింది గావాల్ను? కళ్ళు బాగా వాచి ఉబ్బి ఉన్నాయి బుగ్గల మీద యింకా కన్నీటి చారలు కన్పిస్తూనే ఉన్నాయి

"ఏం జరిగింది, సరూ! నాతో చెప్పకుండానే వచ్చేశావు? నీ కోసం చాలా సేపు చూసి చూసి ఏమైపోయ్యావో తెలియక ఎంత కంగారు పడ్డానో తెలుసా! ఆఫీసు తలుపులన్నీ వేసేస్తుంటే, ఏమీ తోచక గేటు దగ్గర కాపలావాణ్ణి అడిగితే చెప్పాడు నువ్వు మధ్యాహ్నమే వెళ్ళినట్లు నాతో మాట మాత్రమైనా చెప్పకుండా వచ్చేశావేం, సరూ! పైగా వీధి తలుపులు చేరవేసే ఉంచావు! ఎవడైనా లోపల జొరబడితే?" ఆమె స్వరంలో విసుగుదలా, కోపమూ, దిగులూ వ్యక్తమవుతున్నాయి సరోజ మళ్ళీ చిన్నపిల్లలా దిండులో తలదూర్చి వెక్కి వెక్కి ఏడ్వసాగింది మంచం మీద ఆమె ప్రక్కనే కూర్చుని రెండు చేతులతోనూ బలంగా తన వైపు త్రిప్పుకో ప్రయత్నించింది రేణుక కానీ, సరోజ దిండుకు ఎల్లిలా మరింత గట్టిగా అతుక్కు పోవడంతో గత్యంతరం లేక ఆమెను వదిలేసి వంటగది వేపు నడచింది స్టవ్ అంటించి స్నానానికి నీళ్ళూ, కాఫీ వగైరాలు తయారు చేసి హాల్లో లైటు వేసింది అప్పటికే టైము ఏడు దాటింది. ప్రక్కవాళ్ళ రేడియో నుండి వార్తలు వినవస్తున్నాయి

'సరూ! యిందు కాస్త కాఫీ త్రాగి స్నానం కానీ బడలిక తీరుతుంది వివరాలన్నీ తరువాత మాట్లాడదాం' అన్నది

ఆట్టే బలవంతం లేకుండా మౌనంగా కాఫీ త్రాగి స్నానానికి లేచింది సరోజ ఈలోగా అన్నం కూరా, చారూ చేసి వచ్చి కూచుంది రేణుక

'ఊ! ఇప్పుడు చెప్పు, ఏం జరిగిందో'

గోడకు తగిలించిన అద్దంలోకి చూస్తూ దువ్వెనతో పాపిడి సవరిస్తోంది సరోజ

నువ్వానాడన్నావు జ్ఞాపకముందా, మన సమాజంలో స్త్రీ పాత్ర దీనాతిదీనమైనదని? ఆ సత్యం నాకివ్వాళ పూర్తిగా అనుభవానికొచ్చింది ఇంతకు ముందు నా వ్యక్తిత్వానికే లోపం రాకుండా స్వతంత్రంగా బ్రతగ్గలననుకున్నాను కానీ, అది నా విషయంలో ఒక చెరగని కల మాత్రమే అని తెలుసుకున్నాను ఆనాడడిగావు, నిక్షేపమైన సంసారాన్ని, తలోదిరచే భర్తనూ వదిలొచ్చావెందుకని. ఆ విష యం ప్రస్తావించడమప్పుడిష్టం లేక అనవాలు తప్పించాను ఎందుకొచ్చానో చెప్తాను విను నా లోపాల్ని నా అంతట నేనెప్పటికీ గ్రహించ లేను అద్దం తన ప్రతిబింబాన్ని మరో అద్దం లోనే తప్ప చూడలేదు చిన్నప్పట్నించి నన్నూ, నా స్వభావాన్నీ బాగా ఎరిగున్న దానివీ, నన్ను సరిగ్గా అర్థం చేసుకోగల దానివీ నువ్వే నా లోపాల్ని ఎత్తి చూపి నాకో సరియైన దారి చూపగలదానివి కూడా నువ్వే'

జడ అల్లడం పూర్తి చేసి రేణుక ప్రక్కనే మంచం మీద కూచుంది సరోజ

'పొద్దున ఆఫీసు కెళ్ళగానే మూడు ఉత్తరాలు నా టేబిల్ మీద కనబడ్డాయి మూడూ ఆహ్వాన పత్రికలే ఒకటి సుబ్బారావుది. సాయంత్రం ఆరు గంటల సినిమాకూ, ఆ తరువాత హోటల్లో కలిసి భోజనం తన మనస్సేమీ బాగలేదట కనుక నా కంపెనీలో సేద తీర్చుకుందామని ప్రయత్న మట అన్యథా భావించకూడదని మనవి చేసు కుంటున్నాడట రెండవది దామోదరంవద్ద నుండీ— సాయంత్రం సరదాగా పబ్లిక్ గార్డెన్స్‌కు వెళ్దామని—నేను మొరోజుగా ఉంటే చూడలేకుండా ఉన్నాడట ఇక మూడవది వేణుగోపాలరావుది ఇతను నేరుగా తన యింటికే ఆహ్వానించాడు తన భార్య నన్ను చూపమని రోజూ అడుగుతుందట నిష్కారమాడుతుందట కనుక ఈరోజు తప్పక తనను నిరుత్సాహ పరుచక, తన కోసం తన భార్య కోసం ఆ ఆహ్వానాన్ని మన్నించాలట

'ముగ్గురూ సాయంత్రం అయిదు గంటలకు నన్ను షాపులో వేచి ఉంటామనీ, మన ఆఫీసులోనే పనిచేస్తున్న గుమాస్తాలు తెలిసిన పుకార్లు, ఇటీ పెట్టరనీ వ్రాశారు నాకు నీ అనుభవాలు జ్ఞాపక మొచ్చి నవ్వొచ్చింది వాటిని ప్రక్కకు నెట్టి - కాగితాలూ చూసుకోసాగాను. ఇంతలో దామోదరం వచ్చాడు 'ఏం కావాల'ని అడిగాను. వెకిలిగా నవ్వుతూ, 'మరి నాకేం సమాధానం చెప్తారు?' అన్నాడు నాకు విపరీతమైన కోప మొచ్చింది ఆ కోపంలో నోట మాట రాలేదు

'మీరు కోపంలో కూడా అందంగానే కన్పి స్తున్నారు మళ్ళీ మధ్యాహ్నం వస్తా, మీ కోపం తగ్గిం తరువాత!' అంటూ వెళ్ళాడు ఎంత ధైర్యం!

నేనెందుకన్నొక్కమాట కూడా అనలేక పొయ్యాను? అతనికి తగిన సమాధానం చెప్పలేక పొయ్యాను? ఉక్రోషంతో నా కళ్ళల్లో నీరు తిరిగినా తమాయించుకుని కూర్చున్నానో లేదో, వేణు గోపాలరావు, 'ఏమండీ! నా లెటరందిందా? ఇవ్వాళ నన్ను నిరుత్సాహ పరచరు గదా!' అంటూ నాకు చాలా దగ్గరగా వచ్చి నుంచుని, నా చేతిని తన చేతితో గట్టిగా నొక్కి, నేనా షాక్ నుండి తేరు కునే లోగా గబగబా వెళ్ళిపోయ్యాడు ఏమిటి వీరి వత్తిడి? ఎందుకా చొరవ? వాళ్ళతో నేనొక్క నాడూ మాట్లాడి ఎరుగనే? నా మనస్సు చాలా వికలమైంది అప్పుడు నా చుట్టుపట్ల సీట్లలో ఆట్టే మంది లేరు కానీ ఉన్న ఒకరిద్దరూ భావ గర్భితంగా నవ్వుకోడం నాకంటబడింది అవమానంతో క్రుంగిపొయ్యాను అక్కడి కక్కడే దగ్ధమైపోతే బాగుండునిపించింది అప్పుడే పులి మీద పుట్రలాగా, మేనేజరుగారు పిలుస్తున్నారంటూ కబురు తెచ్చాడు ప్యూను పెద్దగా పని చేయడంలేదు యాంత్రికంగా ... మేనేజరు గదిలో కాలు పెట్టిన నేను అక్కడ ... చూసి అప్రతిభురాలనైనాననే ... ఎక్కడున్నానో ఏం చేస్తున్నానో ... పరిస్థితి తెలియకపోయింది అలాగే గుడ్లప్పగించి చూస్తున్నాను.. ఆయన కుర్చీలోంచి లేచి కాలుస్తున్న సిగరెటు నా కాలి క్రింద వేసి నలిపి వేశారు నన్నొక్షణం దహించి



ఆ చూపులోని [illegible]
ఆయన అలా చూసినప్పుడు నేను గడ్డకట్టుకు పోతాను. నాకు నెర్వస్‌నెస్ వచ్చేస్తుంది ఆయనతో బాటూ మేనేజరు కూడా లేచాడు మేనేజరు వైపు తిరిగి కర్కశంగా, 'ఈమె! మనస్సు సరిగా లేక ముప్పుతిప్పలు పెడుతున్నది అన్ని వివరాలూ తరువాత మాట్లాడదాం. సాయంత్రం యింటి దగ్గర కలుసుకోండి' అంటూ సమాధానం కూడా ఆశించక వెళ్ళిపోయ్యారు ' అది ఆజ్ఞ!

మేనేజరుకు నన్ను గౌరవించాలో లేక ఏమనుకోవాలో తోచక గాబర్లు

'ఈపూటకు మీరింటికెళ్ళి రెస్టు తీసుకోండి' అని సలహా యిచ్చాడు

ఆ తరువాత ఎలా బస్సెక్కి యిల్లు చేరానో నాకే తెలియదు ఇవ్వాళ జరిగిన సంఘటనలు ఒకదాని తరువాత ఒకటి ఎన్నో సార్లు మరీ కళ్ళకు కట్టినట్టయ్యి ఇదీ జరిగిన విషయం ఇప్పుడు ఏం చేయమంటావో చెప్పు!" ఆవ్వాళ జరిగినదంతా పూసగుచ్చినట్లు చెప్పింది సరోజ

"బాగుంది. నువ్వు వస్తూవుంటే యిలా ఏదో తెస్తావో నే వినగాను ఇక ఆఫీసులో ఆ కోతి మూకంటావా, వాళ్ళు ఒక్కోసారి ఆడబిడ్డలు [illegible] తో తాయీ ఏసిరే రకాలు. మన దేశ స్త్రీ పురుషుల్లో రాను రాను వివేకమూ, విచక్షణా క్షీణిస్తూ పోతున్నాయి ఆడవాళ్ళంటే మగాళ్ళకలి అలుసు అందులో చదువుకుని స్వతంత్రంగా బ్రతికే స్త్రీ ఆడవాళ్ళ విషయంలో వాళ్ళు మరీ హేయంగా ప్రవర్తిస్తారు దానికి పెద్ద ఆశ్చర్యపడనక్కరలేదు స్త్రీ నైతిక పతనం కోరేవరకూ ఆమెని వెంటాడి, వధించి, ఆ తరువాత అడుగో అందుకే స్త్రీ మగ రక్షణలో ఉండాలి ఆమెకు స్వతంత్రత కూడదు' అని చాటుతూ ఉంటారు దానికితోడు మన స్త్రీల ప్రవర్తన కూడా అలాగే ఉంటూంది కనుకనే స్త్రీ పురుషులు ఇద్దరూ కనువిప్పు [illegible] ఒకరి నొకరు మన్నించగల మనోవికాసం పొందే వరకూ, మనకూ మన దేశానికీ ముక్తి లేదు కాబట్టి, పిచ్చి సరూ! ఆఫీసులో గుమాస్తాల ప్రవర్తనకి మనస్సు కలవర పడకూడదు వాళ్ళెంత? వాళ్ళ సంస్కారమెంత? అంతెందుకూ? మన కుటుంబంలో మనతో బాటూ పుట్టి పెరిగిన సొంత అన్నదమ్ములుగాని, మనకు తాళి గట్టిన భర్తగాని మనల్ని స్త్రీలుగా ఎంత గౌరవించగలుగుతున్నారు చెప్పు?" ఉద్రేకంతో రేణుక మొహం ఎర్రబడింది

"నిజమే! కానీ మన మగవాళ్ళు మనల్ని గౌరవించనక్కరలేదు ఆదరించి అభిమానించితే చాలు వారినీ, వారి అండదండలనూ వదలి విశృంఖలత నిండిన ఈ ప్రపంచంలోకి ఒంటరిగా రావడానికి ఏ స్త్రీ కూడా సాహసించదు ఆదరణా, ఆప్యాయతా లోపించినప్పుడే, ఆమెలో అవమానం అంకురిస్తుంది అది నెమ్మదిగా మొదట్లోనే త్రుంచి వెయ్యకపోతే ఇద్దరి జీవితాలూ దుఃఖమయం చేస్తుంది" నిట్టూర్చింది సరోజ

ఎన్నాళ్ళ నుంచో [illegible] యిక్కడినుండి చెప్పదామని [illegible] ఇక ఈ జీవితంలో నిన్ను కలుసుకోలేనేమో, నీతో నా పరిస్థితులు చెప్పుకోగల అవ-

ఈ జన్మకిది చాలు

కాశంగాని కలుగబోదు నేనెందుకిలా నువ్వన్నట్లు, 'ప్రేమించే భర్త' గొడవ వచ్చేశానో చెప్తాను విను" రేణుక వింటోంది—

"మన సీనియరు శేఖరు నీకు జ్ఞాపకమున్నాడో లేదో అతను మాకు దూరపు బంధువు కూడా. అప్పుడు అతను స్టూడెంట్సు యూనియన్ ప్రెసిడెంటు లేడీ స్టూడెంట్సు తరఫున సెక్రటరీగా అతనితో నా ప్రథమ పరిచయం జరిగింది అప్పట్నించీ ఎన్నో సందర్భాల్లో అంటే కాలేజీ ఫంక్షన్స్‌లో స్పోర్ట్సు డే, కాలేజీడే, డిబేటూ, యింటర్ కాలేజియేట్ కాంపిటిషన్స్ వగైరా ఫంక్షన్సులో మేమిద్దరం తరచూ తారసపడేవాళ్ళం నాతో మాట్లాడవలసిన ఏ అవకాశాన్నీ అతను జారవిడిచేవాడుకాదు ఇతర్లతో జరుగగల పనులు కూడా నాతో సంప్రదించి, నా సలహామీద జరిపించేవాడు

"మొదట్లో గమనించకపోయినా, మేమిద్దరమూ ఒకర్నొకరు ఆకర్షిస్తున్నట్లు గ్రాడ్యుయల్‌గా తెలుసుకున్నాను కానీ అతనెన్నడూ నా విషయంలో తన అభిప్రాయాన్ని బయటబెట్టలేదు అందుకే నేను కూడా నా భావాలు నాలోనే యిముడ్చుకుని ఊరుకున్నాను కానీ, అతని ఫైనల్ పరీక్ష అవగానే పట్టుబట్టి వాళ్ళ పెద్దవాళ్ళ ద్వారా సంప్రదింపులు జరిపించి మా పెళ్ళి నిశ్చయం చేయించాడు. అతని తల్లి అతని చిన్నతనంలోనే పోయారట ఒక్కడే కొడుకు కావడంతో తండ్రికి నా సంబంధం ఏమాత్రం యిష్టం లేకపోయినా ఒప్పుకున్నాడు నిజానికి ఆస్తిలోగానీ, హోదాలోగానీ [illegible] వాళ్ళతో సరితూగగలవాళ్ళము కాము [illegible] ఇండియాలోనేగాక జపానులో కూడా పెద్ద వ్యాపారం గలవాళ్ళు శేఖర. [illegible] నా వివాహం అతనితో కాస్త [illegible] జరిగింది ఆ తరువాత నా చదువు పూర్తయ్యేదాకా అమ్మా వాళ్ళ దగ్గరే ఉన్నాను ఈలోగా శేఖర్ కూడా వ్యాపార విషయాల్లో బాగా తర్ఫీదయ్యాడు వాళ్ళ నాన్నగారి దగ్గర.

"నా ఫైనల్ పరీక్షలయ్యాక మామగారు [illegible] మద్రాసు [illegible] అడయారులో [illegible] పెద్ద బంగళా ఉన్నది శేఖరూ, మామగారూ, నేనూ ఇంటి మనుష్యులం ముగ్గురమే అయినా మాకు మూడింతల మంది యింటినిండా నౌకర్లుండేవాళ్ళు అప్పుడే ఏ చీకూ చింతా లేకుండా ఓ ఆరు నెలలపాటు చాలా సుఖంగా గడిపాము బహుశా, ఆ ఆరునెలల్లో శేఖర్ని ఎక్కువగా ప్రేమించడం నేర్చుకున్నాను అతను కూడా నన్నలాగే చూసేవాడు కానీ యింతలో మా మామగారు అకస్మాత్తుగా గుండె ఆగి చనిపోయ్యారు ఆయన పోవడంతో, వ్యాపార వ్యవహారాలను చక్కబరచేందుకూ, మా వారు జపాను వెళ్ళవలసి వచ్చింది దాదాపు ఏడాదిపాటు ఆయన జపానులో గడిపారు నేను అమ్మ దగ్గరకు వెళ్ళిపోయ్యాను

'జపాను జీవితం శేఖర్ని బాగా మార్చివేసింది. ఆ ఏడాదిలో అతను నాకు ఒకటో రెండో జాబులు మాత్రం వ్రాసి ఉంటాడు ఎగ్జాగరేషన్ కాదు. నేను వ్రాసిన వాటికి జవాబు [illegible] ఆ సమయంలో [illegible] నేను అల్లాడిపోయ్యాను జపాను నుండి తిరిగి వచ్చిన తరువాత అంటే దాదాపు నాలుగేళ్ళక్రితం నన్ను యిక్కడికి తెచ్చారు.

మా బంగళా బంజారా హిల్స్‌లో [illegible] శేఖర్ నిజ స్వభావం అతనితో దాంపత్య జీవితం ప్రారంభించాకనే నా కర్థమైంది

'జపాన్ నుంచి తిరిగొచ్చిన శేఖర్ పూర్తిగా మారిపోయ్యాడు [illegible] పాశ్చాత్య సంస్కృతినీ, వారి ఆచార వ్యవహారాలనూ, వారి స్త్రీలనూ [illegible] అంతేకాదు మన దేశ స్త్రీలు కూడా వారిని అనుకరించితే అభివృద్ధి చెందగలరని అతని అభిప్రాయం. కాని భారత స్త్రీ అభ్యుదయమూ, భారత [illegible] మొదలైన ప్రోగ్రెసివ్ ఐడియాస్‌లో అతనికి ఒక నిశ్చితాభిప్రాయం ఉన్నట్లు కనబడలేదు. అందుకు [illegible]

"నేను చాలా అధునాతనంగా అలంకరించుకోవాలని అతను కోరేవాడు [illegible] రోజాకోరంగా కేశాలంకరణ చేయమనేవాడు ఒక్కోరోజు [illegible] డ్రెస్ వేసుకోవాలి [illegible] కాదు కూడదని ఒక బ్యూటీ స్పెషలిస్టుని [illegible] ఆమె [illegible] ప్రతి రోజూ [illegible] ఒక్కొక్క [illegible] ఆమెకు చూపి [illegible] తయారు చేయమని ఆజ్ఞాపించేవాడు [illegible] అందులో నాయిష్ట నిష్టల ప్రమేయ మేమీ ఉండేదికాదు ఆయనకు నచ్చిన విధంగా మలిపించుకోడానికి నేనొక బొమ్మనైనట్లు మాత్రమే [illegible] అతని సరదాలను నేనెందుకు కాదనాలని అతన్ని సంతోష పెట్టడానికి లక్ష్మి చెప్పిన తీరుగా నడుచుకునేదాన్ని. ఆమె అలంకరించిన తీరుగా ఉండేదాన్ని ఆ అలంకరణ — పెదాలకో రంగు, [illegible] రంగు, కనురెప్పలకో [illegible] అప్పుడప్పుడు [illegible] గోళ్ళకు కూడా రంగు [illegible] ఆమె రంగులో ముంచి తీసి [illegible] గుండేదాన్ని అలా అలంకరించుకుని బయట ప్రపంచానికి కనబడడానికి నాకు చాలా సిగ్గుగానూ, [illegible] ఉండేది అంతెందుకు? [illegible] నౌకర్లకు కనబడడానికి కూడా [illegible] వచ్చేదాన్ని కాని [illegible] నా బాధ అతనితో [illegible] అతను నాకు చాలా అరుదుగా [illegible] ఆఫీసు నుంచి వచ్చేసరికి [illegible] ఒకరిద్దరు [illegible] వెంటబెట్టుకు [illegible] డ్రాయింగ్ రూములో కూర్చోబెట్టి [illegible] మేకప్ చేసుకు [illegible] చెయ్యాలి [illegible] ఏవో డ్రింక్ [illegible] కలుపుకుని తెప్పించి యివ్వాలి [illegible] కాదు.

కొత్తకోటలు నిండా బ్రాంది, విస్కీ, బీరుబాటిల్సు ఎప్పుడూ ఉండేవి వాళ్ళ సరదాగా కాస్సేపు గడిపి క్లబ్‌కని లేచేవాళ్ళు, ఇతనూ తయారయి వాళ్ళతో వెళ్ళేవాడు ఆ పోవడం ఇక రాత్రి ఏ రెండు గంటలకో యిల్లు చేరేవాడు అప్పుడైనా మామూలు స్థితిలో కాదు స్త్రీగా నా అవసరమున్న నాడు నన్ను బలవంతంగానైనా సరే పొందేవారు లేని నాడసలు నా ముఖమైనా చూసేవారు కాదు నాకు కాలక్షేపమెలా జరుగుతున్నది, నేను తిన్నానా, లేదా, ఒంటరిగా ఎలా ఉండగలుగుతున్నాను, మొదలైన ఆలోచనలతనికి తట్టేవి కావనుకుంటాను ఇంటి నిండా నౌకర్లున్నారు వాళ్ళే నాకు కంపెనీ వాళ్ళు నాకు కావలా బహుశా, కడుపునిండా తిండీ, మంచి మంచి చీరెలూ, నగలూ, ఒళ్ళువంగకుండా చాకిరీకి మనుష్యులూ సమకూడితే, స్త్రీకి యిక జీవితంలో కోరదగిన దేమీ ఉండదను కున్నారేమో ఆ ఒంటరితనంతో ఒక్కోసారి నాకు పిచ్చెత్తు తుందేమో అనిపించేది '

'ఏం! చుట్టుపట్ల ఎవరితోనూ స్నేహం చేయలేక పోయ్యావా?' రేణుక ఆశ్చర్యంతో కూడిన ప్రశ్న

'చెప్తాను ఆవిషయం కూడా సరే అలా రాత్రి రెండింటికొచ్చిన మనిషి యిక తెల్లవారి ఏ తొమ్మిదింటికో లేచి ఆఫీసుకు తయారయ్యేవారు ఆయన బ్రేక్‌ఫాస్టు వగైరాలన్నీ బట్లరు చూసుకునేవాడు సాహసించి నేనోమారు బెడ్‌కాఫీ పట్టుకెళ్తే చేతొక్క నెట్టు నెట్టారు వేడి కాఫీ నా వేళ్ళమీద పడింది కప్పు బద్దలైంది ఆ తరువాత ఎన్నడూ అంత చనవు తీసుకో ప్రయత్నించ లేదు

'చాలా తరచుగా మా యింట్లో డిన్నర్లు యిచ్చేవారు నాకు తెలియని ఆడామగా అతిథులు చాలా మంది వచ్చేవారు వారిలో పెద్ద పెద్ద బిజినెస్ ఫరమ్సుకు చెందిన అధికార్లూ, ఫారినర్సూ యింకా ఎవరెవరో ఉండేవారు డాన్సులు, డ్రింకులు— వీటితో రాత్రుళ్ళు ఒకటీ, రెండూ గంటలయ్యేది అప్పుడు నా పాత్ర— శేఖర్ కోరినట్లుగా ముస్తాబయి, వచ్చిన వారందరినీ తగిన విధంగా సత్కరించడం నన్నందరికీ మిసెస్ శేఖర్ ఎం ఎ గా పరిచయం చేయడంలో మావారోవిధమైన గర్వం కనబరచేవారు

'ఇంట్లో మనలే మా అల్సేషియన్ కుక్కకూ, నాకూ తేడా ఏమిటా అనిపించేది దాన్ని నౌకర్లు బాగా మేపి ఎప్పుడూ శుభ్రంగానూ చూడ ముచ్చటగానూ తయారు చేసి ఒక పోజులా పెట్టేవారు దాన్లాగా నేనూ అంతేగా! లేటెస్ట్ మోడల్ నగలు గానీ, చీరెలుగానీ షాపుల్లోకి రాగానే మా యింటికి పంపేవారు షాపుకార్లు వాటిలో, ఆయనకు నచ్చినవి తీసేవారు అందుకూ కూడా నా ప్రమేయ మేమీ లేదు

'సరే! అప్పుడప్పుడు ఇతరుల డిన్నర్లకు నన్ను కూడా తీసుకెళ్ళేవారు అదైతే నాకు చాలా యిబ్బందిగా ఉండేది. ఆ సొసైటీలో నేను యిమడలేకపోయ్యేదాన్ని లోపలెంత యిష్టం లేకపోయినా, పైకి చిరునవ్వుతో అందరినీ పలుకరించాలి సంతోషంగా కనబడాలి అదొక కృత్రిమ జీవితం. అందులో కొన్ని సంఘటనలు విను.

'ఒకసారి మా నాన్నగారు ఏదో పనిమీద హైద్రాబాద్ వచ్చి, నన్ను చూసేందుకు మా బంగళాకొచ్చారు. ముందుగా కబురు చేసేందుకు వీలులేకపోయింది గావాల్ను, ఆవేళ ఎక్కడో గార్డెన్ పార్టీకి మేము వెళ్ళాలి ఆరు గంటలకే తయారయ్యాము కారెక్కబోతుండగా నాన్నగారు టాక్సీనుండి దిగారు నేనొక్క ఉదుటున ఆయన దగ్గరకు పరుగెత్తాను నేను హైద్రాబాదు వచ్చిన తరువాత ఆయన నన్ను చూడటం అదే మొదటిసారి నా అలంకరణ చూసి నాన్నగారు తెల్లబోయ్యారు అప్పుడు సిగ్గుతో నేనెంత కుంచించుకు పోయ్యానో వర్ణించలేను. ఏమనుకున్నారో ఏమో, 'మీరెక్కడికో వెళ్తున్నట్లున్నారు నేను మళ్ళీ వస్తాను' అంటూ టాక్సీ దగ్గర కెళ్ళారు దానికితోడు శేఖర్ ముందుకొచ్చి, 'సారీ' మామగారూ! సరోజ ఈ పార్టీకెళ్ళాలని చాలా రోజులుగా ప్లాన్ వేసుకుంది ఆమెను నిరుత్సాహ పరుచలేను. మీకభ్యంతరం లేకపోతే ఈ పూట కిక్కడే ఉండండి వంటవాడూ బట్లరూ ఉంటారు మీకేమీ యిబ్బంది ఉండదు' అన్నారు


నాన్నగారు వంటవాణ్ణీ, బట్లరునూ చూసేందుకొచ్చారా? అసలా పార్టీని గురించి నా కప్పుడే తెలిసింది శేఖర్ అతి సులువుగా బొంకగలడన్నమాట! 'ఫరవాలేదు' అంటూ అదే టాక్సీలో నాన్నగారు వెళ్ళి పొయ్యారు ఆ క్షణంలో శేఖర్‌ని నేనెంతగా ద్వేషించానో చెప్పలేను అతనికి నేనే మపచారం చేశానని నన్ను కోరి పెళ్ళాడి ఈ విధంగా హింసిస్తున్నాడని పించింది కోపంతో, 'అదేమిటి అలా చేశారు? రాక రాక వచ్చిన నాన్నగార్నలాగేనా అంపడం?' అన్నాను అలా అతనికి ఎదురు తిరగడం అదే మొదటిసారి

'షటప్! టైమవుతూంది పద! నో డిగ్నిటీ పాడూ లేకుండా ఆయన్ను చూడగానే పరిగెత్తు న్నావు ఆయన మాత్రం కబురు చేయకుండా అలాగేనా రావడం?' నన్ను తోసి గద్దించారు.

నౌకర్లూ, కారు డ్రైవరూ అంతా చోద్యంగా చూస్తున్నారు మారు మాటాడక గుడ్ల నీరు కుక్కుకుంటూ కారెక్కాను

నౌకర్ల ముందు జరిగిన పరాభవానికన్నా, నాన్నగార్నావిధంగా పంపడం నాకు చాలా బాధనిపించింది. ఆయన నన్నేవిధంగా అర్థం చేసుకుంటారు! నా వేషాన్నీ, అలంకారాలనూ చూసి ఏమనుకుంటారు? ఆయనతో మనసారా నా పరిస్థితి చెప్పుకునే అవకాశం లేదు గదా, కనీసం రెండు ముక్కలు— అమ్మెలాగుందీ అని అడిగేందుకు కూడా నోచుకో లేదా అని దుఃఖం కట్టలు త్రెంచుకొచ్చింది అతి బలవంతాన పైకి కేడవకుండా కూర్చున్నాను అవ్వాళ ఆ పార్టీ నా ప్రాణానికో పెద్ద శిక్ష లాటిది

తోటలో గొడుగుల్లా పెరిగింపబడ్డ చెట్ల చుట్టూ టేబుళ్ళూ, కుర్చీలూ చక్కగా అమర్చారు ప్రతి చెట్టుకూ, రంగు రంగు ఎలెక్ట్రిక్ బల్బులు వివిధాకారాలల్లో కట్టబడి ఉన్నవి అలంకరణ చాలా బాగున్నది దానికి తోడు స్త్రీలు వివిధాలంకరణలతో ఆ తోటకు శోభ తెచ్చారు పురుషులంతా ఈవెనింగు సూట్లతో చూడ ముచ్చటగా నున్నారు మల్లెపువ్వులాటి తెల్లని దుస్తుల్లో బట్లర్లు కూడా ఆ గార్డెన్‌కో విధమైన అందాన్నే తెచ్చారు మైకులో మ్యూజిక్ సంగీతం వినవస్తున్నది. దెబ్బతిన్న నా మనస్సుకు కాస్త ఊరట కలిగింది పాట వింటూ నా చేతిలోని డ్రింకును కొద్ది కొద్దిగా చప్పరిస్తూ కూచున్నాను ఆలోచనలన్నీ అమ్మా, నాన్నగార్ల మీదకు మళ్ళాయి అమ్మ దగ్గరకు వెళ్ళే అవకాశమెప్పటికైనా వస్తుందా అనుకున్నాను మా వాళ్ళ కెన్నడైనా ఉత్తరమంటూ వ్రాస్తే అది ఆయన ద్వారా వెళ్ళవలసిందే నాకై నేనే పని చేసేందుకు లేదు ఇక్కడికొచ్చిన కొత్తలో 'నాకు తోచడంలేదు మహిళామండలిలో చేరుతాను' అన్నాను. ఖస్సుమన్నారు



పిచ్చి పిచ్చి ఆలోచనలూ, వెర్రి వెర్రి వేషాలూ వెయ్యటకు అక్కడ చేరే వాళ్ళంతా చౌకబారు రకాలు తెలుసా!' అని గద్దించారు నిజమే ననుకున్నాను ఇక నాకు కాలక్షేపమెలా బయటి ప్రపంచంతో నాకే సంబంధంలేదు. ఒకసారి సాహసించి, పార్టీలల్లో తరచూ కలిసే మిసెస్ జాధవా యింటికెళ్ళాను, ఆమెతో స్నేహం చెద్దామని అక్కడ అనుకోకుండా చాలా ఆలస్యముంది భర్త వచ్చిన తరువాత కారులో డ్రాప్ చేస్తాము ఉండమని బలవంతం చేయగా విని ఉండిపొయ్యాను కానీ, ఆయన అయిదు గంటల వేళ అర్జంటు పని తగిలి కొంచెం ఆలస్యంగా వస్తానని ఫోన్ చేశారు దానితో నాకు చాలా కంగారయింది టాక్సీని పిలిపిస్తానని ఆమె చెప్తూన్నా వినకుండా బస్సులో వచ్చేశాను బస్సు దొరికి, యిల్లు చేరేసరికి బాగా పొద్దుపోయింది ఆయన వాకిలి కెడ్డంగా నుంచుని చేతులు రెండూ చెరో తలుపుకూ ఆనించి, 'ఎక్కడకెళ్ళావు? ఎవర్నడిగి వెళ్ళావు?' అని పెద్దగా గర్జిస్తున్నారు తోటమాలీ, లిజ్జీ, యింట్లో మిగతా నౌకర్లూ అంతా చేరారు నేనొక అపరాధిలా, వరండాలోనే నిలబడి ఆయన ప్రశ్నలకు సమాధానాలివ్వవలసి వచ్చింది అంతమంది ముందూ

"నీకు స్నేహానికి ఆ రంకుముండ తప్ప మరెవ్వరూ దొరకలేదా? నాకెందుకు చెప్పలేదు? ఒక పాచి పని ముండలా బస్సులో వెళ్ళి నడచి వస్తావా? పేడ మొహం నువ్వూనూ" ఎవరైనతే ఆయన ఆవిధంగా తిట్టారో ఆమెతో ఆయన చాలా చనువుగా పార్టీలల్లో మాట్లాడటం నేను చాలాసార్లు చూశాను పైగా మిసెస్ జాధవా ఈయన స్నేహితులు కూడా ఇక బస్సులో వెళ్ళిరావడంవల్ల ఆయన కంటికి నేనొక పాచి పని మనిషిలా కనబడితే బస్సుల్లో వెళ్ళే మిగతావారంతా ఆయన దృష్టిలో ఎలా గుంటారో ఊహించుకోవలసిందే డబ్బూ, డబ్బువల్ల వచ్చే హోదా మనిషి నెంతవరకు దిగజార్చగలవు! ఒకర్ని గూర్చి మరొకరికి సదభిప్రాయాలు లేకపోయినా, స్నేహితుల్లాగా నటించడం కూడా ఈ ఫాషనబుల్ సర్కిల్స్‌లో పరిపాటి అని ఆనాడర్థమయింది వీళ్ళు మనిషిని మనిషిగా గ్రహించలేరు స్నేహం, మమతా, సానుభూతీ, గౌరవం మొదలైన పదాలు వీరి నిఘంటువుల్లో మచ్చుకైనా కనబడవు వీరిని డబ్బూ, హోదా, ఆడంబరమూ, అతిశయమూ ఆకర్షిస్తాయి ఆతరువాత మిసెస్ జాధవా మాయింటికి రెండుసార్లు వచ్చింది నాలుగైదు సార్లు ఫోను చేసి వాళ్ళింటికాహ్వానించింది కానీ, నేను మళ్ళీ వాళ్ళింటి కెళ్ళలా విసుగేసి ఆమే మానుకున్నది

'సరే! ఆనాటి విషయం విను మిగతా వారంతా నవ్వుతూ తుళ్ళుతూ కాలం గడుపుతూంటే, నేను మాత్రం పాట వింటూ అలాగే ఒక టేబిల్ దగ్గర ఒక్కత్తినీ కూర్చున్నాను కొందరు లాన్‌లో కబుర్లు చెప్పుకుంటూ కూర్చున్నారు మరికొందరు లోపల డాన్సు వేస్తున్నారు

'గుడీవెనింగ్, మిసెస్ శేఖర్!' ఎప్పుడో ఏదో పార్టీలో పరిచయం చేయబడ్డ లెఫ్టినెంట్ కల్నల్ ప్రసాదరావు పలకరిస్తున్నాడు

ఈ ప్రపంచంలో కొచ్చిపడ్డాను

'హలో! నమస్కారమండీ, మిమ్మల్నీ మధ్య కలుసుకుని చాలా కాలమైంది' అన్నాను ఏదో మాట్లాడాలి కదా!

'అవునవును ఈ మధ్య తీరికలేక ఎక్కడకూ రావడం లేదండీ మీరిలా ఒంటరిగా ఉన్నారేం? శేఖర్ లోపల డాన్సు చేస్తున్నారు పిలవమంటారా?' అన్నాడు

'ఒద్దండీ' అన్నాను కంగారుగా అది గమనించి ఆయన నవ్వుతూ,

'మీకూడా, ఈ పార్టీలూ, డాన్సులూ అంటే చికాకు లాగుండే. నావైఫ్ కూడా అంతె ఇంట్లో పిల్లలతో పీస్‌ఫుల్‌గా గడపక అక్కడి కెందు కంటుంది ఎప్పుడో తప్ప సాధారణంగా ఎక్కడికీ రాదు' అతను భార్యను గురించి గర్వంగా చెప్పుతున్నాడు.

'మాయింటి కోసారి రండి ఆమెకు చదువుకున్న వాళ్ళంటే చాలా అభిమానం సాహిత్యంలో మంచి అభిరుచి మాయింట్లో మంచి లైబ్రరీ ఉన్నది మీకిద్దరికీ బాగా కాలక్షేపం అవుతుంది' ఆహ్వానించాడు

'అలాగే' అన్నానే గానీ నాకు తెలుసు అది వీలుకాదని తరువాత ఆయన నాతో తిలక్ రచనలూ, రవీంద్రుని జీవితమూ, నేతాజీని గురించి ఆయనకున్న అభిప్రాయాలూ మొదలైన విషయాలు వర్ణింపసాగారు నా అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ నేను కూడా సంభాషణలో పాల్గొన్నాను. ఆ టాపిక్ నాలో నశించిపోయిన ఉత్సాహాన్ని రేకెత్తింది అలా మాట్లాడుతూ ఆ సాయంత్రం తగిలిన గాయపు తాలూకు బాధను మెల్లిగా మరవసాగాను ఇంతలో మావారొచ్చారు బాగా మైకంలో ఉన్నారు మాటలు కూడా తడబడుతున్నాయి

'హలో! ప్రసాదరావు గారా? ఇక్కడున్నారేం! వీరెవరూ! నో, నా అర్ధాంగా! నో, నో, ప్రసాదరావ్ నేను నిన్ను క్షమించను నా భార్యనంత సులభంగా నీ కొదలను' అంటూన్నారు

నాకు చాలా ఇబ్బందిగా వున్నది లేచి నుంచున్నాను


'కమాన్, డార్లింగ్, ఐకాంట్ లూజ్ యూ' అంటూ నా చెయి పట్టుకు గబగబా కారు దగ్గరకు లాక్కెళ్ళారు అప్పుడు 'డిగ్నిటీ' ఏమయిందో మరి. అతను— ఆ ప్రసాదరావు— ఏమనుకుంటాడు? కారు సాగిపోతూంది

"ఏం! ఆ రావుగాడు నాకన్నా బాగున్నాడా? వాడితో సరసా లాడుతున్నావ్"

నేను మౌనంగా తల్వంచు కూర్చున్నాను. డ్రైవరు ఈ సంభాష ణెక్కడ వింటాడో అని నా ప్రాణం వచ్చిపోయింది

'చెప్పవేం! నీ వేషాలు నా దగ్గర సాగవ్, జాగ్రత్త' నా చెంప చెళ్ళు మన్నది కళ్ళు తిరిగినయ్ నా కేడుపు రాలేదు నా మనస్సు మొద్దుబారి పోయింది ఆత్మగౌరవమూ, అభిమానమూ అనేవి ఏనాడో నాలో చచ్చి పొయ్యాయి ఇల్లు చేరాము చచ్చిపోతే బాగుండు ననుకున్నాను కానీ, చచ్చి సాధించే దేముంది నేపోతే ఎవరికి బాధ? నాలాటి మరో భార్య శేఖర్‌కు సులభంగా దొరుకుతుంది ఆనాడు నువ్వన్నావు— చావడానిక్కూడా ధైర్య ముండాలని శేఖర్‌తో గడిపిన ఈ నాలుగేళ్ళూ నన్నో పిరికిదాన్ని చేసేయి. అతను తీక్షణంగా చూస్తే చాలు, ఎక్కడిదానక్కడే గడ్డ కట్టుకుపోతాను అత నొస్తున్నా డనగానే, గుండెల్లో దడా, వో విధమైన భయమూ ఏదో తప్పు చేసినందానిలా బెదురూ, భర్తగా అతను నా మీద తన హక్కుల్ని పూర్తిగా వినియోగించుకోగలడు. కానీ భార్యగా నాకే హక్కులూ లేవు.

ఈ జన్మకిది చాలు



నాకూ వో వ్యక్తిత్వమూ, కోరికలూ, అభిరుచులూ ఉంటవని అతని కెన్నడూ తట్టి ఉండదు నికృష్ణమైన ఆ జీవితాన్నుండే పారిపోవాలని ఆ రాత్రే నాకు తటిందది చెప్పాను కదూ మన ఆఫీసు మేనేజరు ఏవో పనులమీద తరచూ మా యింటి కొచ్చేవాడు అతనో రోజు ఈ వేకెన్సీని గూర్చి చెప్తూ, దానికై అప్లై చేసే రకరకాల మనుష్యులను గూర్చీ, వారీ జాబ్‌కై ప్రయత్నించే విధానాలను గూర్చీ వర్ణిస్తూన్నాడు ఇద్దరూ నవ్వుకోడం, మిగతా వివరాలూ అన్నీ ప్రక్క గదిలో నుంచీ నేను విన్నాను శేఖరు పంజా నుండి తప్పించుకుని పారిపోదామన్న కోరికకో ఆకృతి కలిగింది ఇన్నాళ్లూ, ఎక్కడకు పోవడం? ఏమి చేయడం అన్న ప్రశ్నలకో ఆధారం దొరికింది. పూర్వపు పిరికితనమంతా ఏమైందోమరి! మిసెస్ శేఖర్‌గా కాక, మిస్ సరోజగా అప్లై చేశాను అడ్రసు మా యింటి కేరాఫ్‌తో ఉండబట్టి జాబ్ సులభంగానే వచ్చింది. ఆనాడే అడిగాడు మేనేజరు, శేఖరు నీకే మవుతాడని దూరబ్బంధువని చెప్పాను శేఖరు నా కని ఆఫీసులు వెతకొచ్చాడా అన్న నా అంచనా పొరబడింది రాజు తలచుకొంటే దెబ్బలకొదవా? శేఖరు తన కున్న పలుకుబడితో, నేనెక్కడున్నా వెతకి పట్టుకోగలడు పొద్దున అతను మేనేజరుతో చెప్పిన మాటలనుబట్టి, నాకు పిచ్చని ప్రచారం చేస్తున్నట్లు తోస్తున్నది ప్రపంచం దృష్టిలో అతను నన్నారాధించే ప్రేమికుడు నేను కృతఘ్నురాలిని ఆ సిరినంతటినీ కాలదన్ని పారిపొయ్యే నీచురాల్ని నా స్నేహితుల ఎదుట అతను నాకు చూపే అభిమానం, గౌరవం చూస్తే ఆశ్చర్యపోతావు

'గిరిజ మా యింటికో సారొచ్చింది నాకు తెలుసు నా కట్టూ బొట్టూ, ఆ అలంకరణలనూ నా వాళ్ళెవ్వరూ మెచ్చరని నన్ను చూసి గిరిజ తెల్లబోతే నా కాశ్చర్యమేయ లేదు ఆమెనో పూట మా యింట్లో ఉంచేసి, నా పరిస్థితులన్నీ మనసారా చెప్పుకోవాలనుకున్నాను. నా కోరిక పసిగట్టినట్టుగా మా వారు ఆ రాత్రికే మేము మద్రాసు ప్రయాణమవుతున్నట్లుగా వాళ్లతో చెప్పి, చాల నొచ్చుకున్నట్లుగా మాట్లాడారు రాక రాక వచ్చిన వాళ్ళను నాలుగు రోజులుంచుకునే అవకాశం కలుగలేదే అని బాధ పడ్డారు అంతా ఉత్తిదే నా కన్నా వాళ్ళనెంతో ఆప్యాయతతో పలకరించి, వాళ్ళ మంచి చెడ్డా కనుక్కున్నారు ఈ సారి తప్పక మా యింట్లోనే బస చేయాలని మరీ మరీ వాళ్లకు చెప్పారు ఆ కాస్సేపూ నాకు గిరిజతో మాట్లాడే అవకాశమే కలుగ లేదు ఆమె నా గురించి ఎలాటి అభిప్రాయాలతో వెళ్ళిందో నేను సులభంగా వూహించుకోగలను

'ఇప్పుడు చెప్పు నన్నేం చేయమంటావో" ముగించింది సరోజ

రేణుక చెంపలన్నీ తడిసి ఉన్నాయి ఆమె నిశ్శబ్దంగా ఏడుస్తున్నది

'ఈ శతాబ్దంలో కూడా యిలాటి భర్త లుంటారని ఆశ్చర్య మేస్తున్నది కానీ, అది అసంభవం కాదని నీ జీవితం రుజువు చేస్తున్నది నాకో అపోహ ఉండేది, సరూ! భార్యాభర్త లిద్దరూ చదువుకున్న వారైతే యిక ఆ సంసారం స్వర్గతుల్యమేనని మన చదువులు మనుష్యుల స్వభావాలనుగానీ, మనస్సులను గానీ మార్చలేకుండా ఉన్నాయి అందుకే గావాల్ను గాంధిగా రన్నారూ, ఈ రోజుల్లో చదువుకున్నవారి కరుడు గట్టిన హృదయాలు తోటి మానవులపై సానుభూతితో ద్రవించే వరకు మన దేశానికి ముక్తి ఉండదని ఇలాటి శేఖర్లు యింకా ఎంత మందున్నారో! నీకైతే స్వశక్తి మీద ఆధారపడగలవన్న ధైర్యముంది కాబట్టి వచ్చేశావు. ఏ ఆసరా లేనివాళ్ళ మాటేమిటి? ఎంత హేయమైన జీవితాలు మనవి, సరూ!' విటూర్చింది

'నాకు చాలా భయంగా ఉన్నది నన్నేం చేయమంటావో చెప్పిప్పుడు' సరోజ ఆందోళన పడుతూంది

"ఏముంది! రెజిగ్నేషన్ లెటరు నా చేతికివ్వు ఇక నువ్వా ఆఫీసు చాయలకే రాకు వేరే ఎక్కడైనా ప్రయత్నం చేద్దాం కొంచెం ఆలస్య మవుతుందంతే గానీ, నీకున్న క్వాలిఫికేషన్‌కు నీకు జాబ్ దొరకక పోదు"

'ఇక్కడ కూడా వచ్చి ఆరాతీస్తేనో?'

'నిజమే. అయితే వో పని చెయ్యి రేపు సాయంత్రం ఎక్స్‌ప్రెస్‌లో మా అమ్మ దగ్గరకు వెళ్ళు నీ కభ్యంతరం లేకపోతే కాస్త సద్దు మణిగాక జాబ్ విషయం చూసుకుందాం ఈ వూళ్ళోనే ఉద్యోగం చెయ్యాలనేముందీ ఇంకెక్కడైనా ట్రై చేద్దాం సరేనా ఇక నిశ్చింతగా ఉండు లే అప్పుడే పదకొండు దాటింది భోంచేద్దాం' ధైర్యం చెప్తూ మెల్లిగా సరోజను వంటింట్లోకి తీసుకు వెళ్ళింది సరోజ మనస్సు కాస్త తేలిక పడింది

కానీ వాళ్లు తలచినట్లుగా జరుగ లేదు బాగా తెల్లవారక ముందే ఎవరో తలుపు తట్టు తున్నారు. కళ్ళు నులుముకుంటూ తలుపు తెరచిన రేణుక నిశ్చేష్ట అయింది. నిద్రమత్తంతా వదిలింది, తమె చూసిన దృశ్యంతో. సరికొత్త ఎంబాసిడర్ కారు యింటి ముందాగి ఉన్నది ఆఫీసు మేనేజరూ, ఆయన వెనుకనే ఫుల్‌సూటులో ఒకతనూ నిలబడి ఉన్నారు ఆ వ్యక్తెవరో రేణుక సులువుగా వూహించుకో గలిగింది.

'మిసెస్ శేఖర్ మీతో ఉంటున్నట్లు ఆమె ఆఫీసు కిచ్చిన అడ్రసునుబట్టి తెలుసుకున్నాను. వీరు శేఖర్‌గారు' మేనేజరు చెప్తున్నాడు.


రేణుక అప్రతిభురాలైంది తను ఆశ్రయ మిచ్చి ఆదుకున్న సరోజను తనే తన చేతులతో వీళ్ళ కప్పగించాలా? ఆలోచించేందుకు కూడా వ్యవధి లేదే వాకిలి కడ్డుగా నిలబడి రెండు తలుపులనూ రెండు చేతులతో పట్టు కుంది

'ఏమండీ! మా మిసెస్ యిక్కడ ఉన్నదా? ఆమె మనస్సీ మధ్య బాగాలేదు హిస్టీరియా. చెప్పా చెయ్యాకుండా వచ్చేస్తూ ఉంటుంది ఇన్నాళ్లూ మీరు ఆమెను జాగ్రత్తగా కాపాడినందుకు కృతజ్ఞుణ్ణి ఆమె అయోమయంగా మీతో ఏమేమో మాట్లాడి ఉండవచ్చును అవన్నీ మతి స్థిరం లేని మాటలని నమ్మి క్షమించండి' నమస్కరించాడు శేఖర్ రేణుక మ్రాన్పడి పోయింది ప్రతి నమస్కారం చేయాలని కూడా తోచలా.


కొద్ది క్షణాల తరువాత సరోజ ఆ కారులో, వాళ్ళతో వెళ్తూంటే, రేణుకకు దుఃఖ మాగింది కాదు మంచం మీద బోర్లాపడి ఎంతసే పేడ్చిందో. ఆ తరువాత దిండు క్రింద దొరికిన కాగితంలో యిలా ఉంది

'రేణూ! ఇక నేను వాళ్ళతో వెళక తప్పదు. నా బాధ నీతోనైనా చెప్పుకో గలిగినందుకు నా కిప్పాళ చాలా తేలికగా ఉన్నది నే నెక్కడున్నా, నాకై కన్నీరు కార్చే వ్యక్తొకరున్నారన్న తృప్తి చాలు నాకీ జన్మకు బహుశా, నేనెక్కువ కాలం జీవించబోను ఇదే నా నిశ్చయం.'

ప్రేమతో సరోజ



కొత్త సీరియల్ ప్రారంభం



ఫెళ్ళుమంటూ నిలువెత్తు వృక్షాలు కూకటి వ్రేళ్లతో సహా నేల కూలుతున్నాయి. ఆకాశం పూర్తిగా కాటుక కొండలా వుంది.

ప్రకృతి విలయతాండవం చేస్తూంటే పెనుగాలికి అక్కడక్కడ గుడిసెలమీద కప్పులు కాగితం ముక్కల్లా ఎగిరిపోతున్నాయి సంధ్యా వెలుతురు కనిపించ నీయకుండా ముంచుకు వస్తున్నాయి మేఘాలు.

ఈదురుగాలి నరనరాల్లోంచి వ్యాపించి మనిషిని గడ్డ కట్టించేస్తోంది దూరాన మేడలమీద కరెంటుదీపాలు ఆరిపోయాయి. వీధి పూర్తిగా చీకటి కమ్మేసింది.

గుడ్డిదీపాల వెలుగులో ఎవరికి వారే ముడుచుకు పడుకున్నారు. గాలికి యే క్షణాన వూపిరిపోతుందో అన్న భయంతో రెప రెప లాడు తోంది గూట్లో సమిధెలోవున్న ఆముదం దీపం తాలూకు వొత్తి.

శ్రీనివాస్ తల్లి మంచానికి వెనక్కి జేరగిలబడి బయట నిశీధిలోకీ లోపల తల్లి మంచం మీదికీ మార్చి మార్చి చూస్తున్నాడు. అంతకంతకు బయట ప్రకృతిలో రంగులు వుధృతంగా మారిపోతున్నాయి. మంచంమీద నిశ్చలంగా కదలలేని స్థితిలో అటునుంచి యిటు తిరిగింది జానకి.

'అమ్మా', అంతవరకూ బిగపట్టుకుని తల్లికోసం యెదురుచూస్తున్న శ్రీనివాస్ గుండెల్లోంచి మాటలు దొర్లాయి బయటికి జానకి కళ్లు తెరుచుకున్నాయి పూర్తిగా. మొహంలో కొత్తరకం తేజస్సు వెలిగిపోతోంది. గుండెలు యెగిసి పడుతున్నాయి. 'నాన్న రాలేదూ', జానకి చాలా నెమ్మదిగా అడిగింది.

శ్రీనివాస్ మొహం క్షణంలో చిన్నబోయింది. తల గుమ్మంవైపుకు తిప్పేసి గొంతు సవరించుకుంటూ అన్నాడు 'లేదమ్మా' అని.

'రారు ఎందుకు వస్తారు? పదిమంది పిల్లల్నికని పనికిరాకుండా పోయిన ఈ కట్టెలో పత్తువుంటె తప్పకుండా వచ్చేవారు ప్రపంచం శ్రీనివాస్. ప్రపంచం. నాకు నవ్వొస్తోంది', జానకి నవ్వింది విచిత్రంగా శబ్దంచేస్తూ. 'శరీర దారుఢ్యం తప్పనంత వరకూ మనల్ని దేవతలకన్నా యెక్కువగా ఆరాధిస్తారు అదిటే బ్రతుకే అయి దురదృష్టవశాత్తు మనచుట్టూ బాధలుచుట్టుకుని యిలా కథ అర్ధాంతరంగా ఆగిపోతే మనగురించి యెవరూ పట్టించుకోరోయ్.'

'నువ్వు వూరుకోఅమ్మా నీకు రెస్టు కావాలని డాక్టరు చాలాసార్లు చెప్పాడు. నువ్వు తెలివివచ్చినప్పుడల్లా యిలా అంటూ వుంటే మందులు పంటబట్టవు.'

జానకి చటుక్కున శ్రీనివాస్ చేతిని గుండెలమీదికి తీసుకుని కొద్దిగా బలంగా లాగి ఆ గుండెల్లో యిముడ్చుకునేందుకు ప్రయత్నం చేసింది. తల్లి రొమ్ముల్లోంచి వెచ్చని ఆవిరిలాంటి గాలిమొహాన్ని కప్పేస్తూ ప్రేమలో ముంచేస్తూంటే అక్కడే తలను దూర్చేసి యిరవై ఏండని శ్రీనివాస్ యిరవై రోజుల పాపాయి మాదిరి అయి

పోయాడు. తల్లి అస్వస్థత చటుక్కున గుర్తుకు రాగానే లేచి కూర్చున్నాడు. ఆవిడ గుండెలమీద చేయి వేసి 'చెప్పమ్మా నీకు నాన్నగారిని చూడాలని వుందికదూ' అన్నాడు.

జానకి కళ్లల్లో నీళ్ళు సుళ్లు తిరిగాయి. ముత్యాల్లా మెరుస్తూ పచ్చనిచెంపల మీద బొట్లు బొట్లుగా రాలిపడుతుంటే శ్రీనివాస్ గుండెల్ని యెవరో నలిపేస్తున్నట్లు బాధపడ్డాడు.

'అన్నట్లు చెల్లాయి యేదమ్మా?'

'స్కూలు నుంచేరాలేదు దేనికిరా శ్రీనివాస్? నాన్నగారికోసం నువ్వువెళ్ళి దాన్ని కాపలా పెట్టేందుకేనా'

'అమ్మా' శ్రీనివాస్ ఆశ్చర్యపోయాడు.

'ఒద్దు ఆయన్ని బలవంతంగా రప్పించడం నాకు యిష్టంలేదురా, జరిగేది జరగకుండా వుండదు. కానీ శ్రీనివాస్ ఈ మనుషులు యెంత చిత్రంగా ప్రవర్తిస్తారసి'

'నువ్వు మాట్లాడకమ్మా. నీకు పుణ్యం వుంటుంది. నిన్ను రెస్టు తీసుకోమన్నారు. నువ్వు వినడంలేదు. ఎలాగనీతో? నువ్వు నిద్ర పోయినంతసేపూ కొట్టుకు లాడుతోంది వెధవప్రాణం. తీరా నువ్వులేచాక యిలా కామా,ఫుల్‌స్టాప్ లేకుండా మాట్లాడేస్తూంటే నిన్నెలా ఆపను నేను'

నిరాశగా నవ్వింది జానకి: 'యింకా ఎంతోకాలం యీ ప్రశమ పడాలనుకుంటున్నావేమోరా కానీ నాకుతెలుసు, ఈఘడియలు యెలాంటివో. కళ్ళకి స్పష్టంగా చివరి క్షణాలు కదులుతూ కనిపిస్తూంటే యెలామరచి మభ్యపెట్టుకోగలను నన్ను నేను'

'లాభంలేదు' విసుక్కున్నాడు శ్రీనివాస్ నీకు ఒకసంగతి తెలుసు కదూ!'

'ఏ సంగతి?'

'మీ నాన్న నన్ను పెళ్ళిచేసుకున్నప్పుడు జరిగిన సంఘటనలు...'

'తెలుసునమ్మా యిప్పుడవన్నీ యెందుకు?'

వున్నట్టుండి ఫెళ్ళున నవ్వింది జానకి: 'యిప్పుడేరా తెలుసుకునేది. అమ్మ పోయాక నీకు చెప్పేందుకు ఎవరూ వుండరు. నిజానికి స్త్రీలు చంచలచిత్తులు అనుకుంటాము. కానీ పురుషుడు స్త్రీని ఎలా లొంగదీసుకుని పాదాలక్రింద అణిచేస్తాడో



వొక్కసారి గ్రహిస్తే నిజంగా జాలిపడకలిగింది ప్రేలమీదే'

'......'

'ఆయనరారు సరస్వతిమీద నీకు వున్న ప్రేమని నేను అర్థం చేసుకోగలను ఆయన కాదు ఎవరు రాకపోయినా నిశ్చింతగా పోగలను. దాన్నిమాత్రం...' వుండబట్టలేని జానకి ఘొల్లున యేడ్పేసింది మాటని మధ్యలోనే త్రుంచేసి.

'ఎందుకమ్మా. ఇప్పుడేం జరిగిందనీ?'

'పదిమందినికన్నా రెండుకళ్లల్లా మీరే మిగిలారు ఆ బాధకితోడు మీనాన్న నన్ను పూర్తిగా వదిలేయడం యిదేం న్యాయం? స్త్రీకి తృప్తి యెప్పుడో నీకు యిప్పుడు యిలా చెప్పవలసి వస్తుందనుకోలేదు నీకు యేవేవో చెప్పాలనివుంది. మువ్వు వింటావా శ్రీనివాస్..'

'చెప్పమ్మా'.

'గుండెల్లో దాగే బాధలు వొక్కసారి పోతయి, యెప్పుడో తెలుసా మరో ప్రాణికి పంచిపెట్టినప్పుడు. ఎన్నిరాత్రి ఆయన వొళ్లో నిద్రపోవాలనీ ఆ కౌగిలిలో కరిగి పోవాలనీ వుందిరా శ్రీనివాస్. చావుబ్రతుకులమధ్య కొట్టుకుపోతున్న నా దగ్గరికి ఆయన రారు. ఆ స్వర్గసుఖం ముందు...' జానకి అంతకంతకు రొప్పుతోంది ఆయాసంగా! 'నేను చచ్చిపోయేందుకు' జానకి తల

మెఱగలి పొదలు

ఉన్నట్టుండి వొక్కసారి ఎగిరిపడింది శ్రీనివాస్‌ని అదరగొడుతూ.

'అమ్మా! అమ్మా'' శ్రీనివాస్ గొంతు చించుకుని అరిచినా వినిపించుకోలేదు. వర్షం చిల్లులు చేస్తోంది ఆకాశాన్ని. అయిపోయింది గూట్లో కొట్టుకు లాడుతున్న సమిధ ఆరిపోయేందుకు అట్టే వ్యవధి అవసరంలేకుండా. తెరుచుకున్న తలుపులమధ్య నిశ్చేష్టురాలై నిలబడిపోయింది. వర్షానికి తడిసి ముద్దయిపోయిన సరస్వతి.

శ్రీనివాస్ యేడుపు హృదయాన్ని ముక్కలుచేస్తోంది! 'అమ్మా నాన్నగారు నీకు కావాలన్నావు. నేను తీసుకురాకుండానే', శ్రీనివాస్ తలెత్తాడు 'సరస్వతీ చూస్తూండు' అతని పరుగుతో బాటు మాటలుకూడా వెళ్లిపోయాయి గాలిలోకి చొచ్చుకుపోతూ.

సరస్వతి యేడుస్తోంది తల్లి తల గట్టున కూర్చుని 'అమ్మా నేను వచ్చేశానమ్మా—వొక్కసారి కళ్లుతెరు.'


జానకి గుండెల మీద విశ్రితంగా వున్నాయి చేతులు.

మాసిపోయిన పరికిణీకి చేతులు తుడుచుకుంటూంటే నల్లని మరకలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పొట్టగడవడమే కష్టమైపోతుంటే అందం చెక్కుచెదరక పోయినా, ఆత్మాభిమానం అడ్డం వచ్చినా బ్రతుకు తెరువుకోసం, శ్రీనివాస్ రాత్రిళ్లు రిక్షా లాగడం రెండోకంటివాడికి తెలియనీయక పోతే, సరస్వతి యిరుగుపొరుగు యిళ్లల్లో చిన్నచిన్నపనులు చేయడం తెలియనివ్వలేదు. శ్రీనివాస్ చేతులు కదుములు కట్టిపోయాయి. సరస్వతి అరచేతులు ఆనికాయలతో నిండిపోయాయి. ఆపిల్లో తల్లికి మందులు తెచ్చేది చాటుగా శ్రీనివాస్ అదేపనిచేసేవాడు. ఋణం తీరకముందే తల్లి వెళ్లిపోయింది పోగొట్టుకున్న తల్లిని చూస్తూ బావురుమంది సరస్వతి తండ్రి అంటే సరస్వతికి వొకటే గుర్తువుంది. బాగా తాగేసి చిత్తుగా తిని తల్లిని మెత్తగా తన్నేకథల్లో రాక్షసుడని. అటువంటి రాక్షసుడు జానకిని యెలా ప్రేమించాడో అర్థం కాదు శ్రీనివాస్‌కి.

'జానకీ' వస్తూనే మంచంమీద పడివున్న శవాన్ని గోపాలం వాటేసుకుని బావురు మన్నాడు. పిల్లలిద్దరూ ఆశ్చర్యపోయారు.

'జానకీ నన్ను క్షమించు నేను నిన్ను పోగొట్టుకుంటా ననుకోలేదోయ్. నన్నెందుకు యిలాచేశావు నన్ను నమ్మవు అందుకే యింత శిక్షవిధించి వొక్కదానివే పారిపోయావు ఆరోజున నీవా యింట్లోంచి వొక్కడినీ బయటికివచ్చేస్తూంటే తోడుగా వచ్చావు. యివాళ నాతోడులేకుండా ఎలా వెళ్లిపోయావు?' గోపాలం యేడుస్తూంటే నాటకం చూస్తున్నట్టుగావుంది పిల్లలిద్దరికీ.

'అన్నయ్యా' అంటూ సరస్వతి కౌగలించుకుంది శ్రీనివాస్‌ని. అన్నా చెల్లెళ్లిద్దరే కూర్చుండిపోయారు వోదార్చేందుకు కానీ బాధ పంచుకునేందుకుగానీ మరో వ్యక్తిలేదు ఆయింట్లో. గోపాలం నిట్టూర్పులతో వెచ్చగా మారిపోయింది గది. అన్నాచెల్లెళ్లిద్దరూ శవంమీదపడి యేడుస్తున్నారు. గోపాలం ఆయింటికి అతిథిగానే వున్నాడు. అతన్నిగురించి ఆలోచించేందుకు శ్రీనివాస్ బిడియపడుతున్నాడు తండ్రి అనేపదానికి పదేళ్లక్రితం తెలిసిన అర్థం వక్కి మమత అవి— కానీ యీ పదేళ్లలో తండ్రి



ంటేనే అర్థం మారిపోయి ఆస్థానంలో మరోరూపం వికృతంగా నృత్యం చేస్తోంది. గోపాలం యేడుస్తున్నాడు. జీవితంలో జానకి యేమీ సుఖపడలేదు.

'నిన్ను నలిపి నాశనంచేశానని లోకం అంటుంది జానకి ఏం చేయను? ఈదారిద్ర్య బాధ అనుభవించడం నాతరం కాలేదు. ఐశ్వర్యంతో తులతూగాలని లేకపోయినా వున్నంతలో హాయిగా బ్రతకాలనుకునే, నిన్నేదో సుఖపెట్టాలనే వుద్దేశ్యంతోనే యిక్కడికి తీసుకువచ్చాను. నీకు గుర్తుందా జానకీ, నువ్వు శ్రీనివాస్‌ని మూడునెలల గర్భిణీగా వున్నప్పుడు...' గోపాలం కళ్ళు అగ్ని శిఖల్లా మారిపోయాయి. అతనికళ్ళ ముందు గతం చిందులు త్రొక్కుతోంది.

మొగలి పొదలు

'నేను ఊబిరువుని యింకా యెంతకాలం మోయను? నాన్న నన్ను రంపపుకోతకోసి కాకులకి, గ్రద్దలకి వేస్తారనేది మాటికి మారుపాళ్ళ నిజం. మనకి నీతిగా రివాజుగా పెళ్ళి కాకపోవడంవల్లే ... యెంత అనర్థం వచ్చింది నాకు. ప్రపంచంలో యెంత మంది పిల్లలకోసం తపించిపోతూంటే వాళ్ళకి కావలసిందీ, నాకు అక్కరలేనిదీ...

'లేదు జానకీ యీవిధంగానైనా యిక నా బంధాన్ని త్రెంచుకోలేవు. మీనాన్నకాదు. ఆయన్నిపుట్టించిన జేజెమ్మవచ్చినా నానుంచి దూరంకాలేవు'

జానకికళ్ళు మిలమిల లాడాయి. 'భలే వారే యేమిటో ఆ నమ్మకం?'

'గోపాలం జానకిలో ప్రవేశించాడు. ఆ గోపాలన్ని 'కాదనగలిగే శక్తి నీకు లేదోయ్!'

అతని గుండెల్లో యిమిడిపోతూ అక్కడే కలలుగన్న జానకిని గోపాలం కంటికి రెప్పలా ప్రాణాతీతంగా చూసుకున్నాడు. విధి వెక్కిరించి అతన్ని సవాల్ చేస్తూంటే తను యెదిరించలేక దారిద్ర్యబాధని మరిచిపోయే ప్రయత్నంలో వొకఅడుగు పాతాళంలోకి వేసి మరోమెట్టు దిగజారిపోయాడు పుష్టిగా, అందంగా ఆరోగ్యంగా వున్న గోపాలానికి బియ్యే చదువు సుఖాన్ని యివ్వలేక పోయింది. అందుకే అతను హైదరాబాదు వెడుతూ అక్కడే కొన్నాళ్ళ గడుపుతూ, ఆ రోడ్లని పావనం చేసాడు, అంతటితో వూరుకోలేదు భూమిలోకి కూరుకు పోతుందా? అనిపించేట్లు వుండే ఆ యింటిని, అల్లంత దూరాన్నుంచే భయపెడుతూ యినుపగజ్జల తల్లి చప్పుడు వినిపిస్తూంటే అక్కడికి వెళ్ళేందుకే గజగజ లాడిపోయేవాడు. అప్పుడు ... యింక తప్పనిసరి అయి మైకంలో వచ్చేవాడు.

జానకిని అతను అన్యాయం చేశాడంటే అది అతనికే అంతుచిక్కని ప్రశ్న అయిపోయింది ఎన్నోసార్లు వొకే సైకిలు మీద కాలేజీకి కొంతదూరం వరకూ తీసుకు వెళ్ళిన తను యిప్పుడు వొంటరిగా దిగబడిపోయినందుకు విచారించడం కాదు, హృదయం చితికిపోయేట్లు విలపిస్తున్నాడు శ్రీనివాస్ అర్థం చేసుకోలేని వయసులో మిథ్యావస్థలో వుండిపోయాడు.

జానకిని యౌవ్వనరూ దహనంచేసే యేర్పాట్లు చేయలేదు మానవుడి కనీస ధర్మంకూడా మరచిపోయారు ఆ వాడలో వుండేవాళ్ళ బండిని తెప్పించి కూతురూ కొడుకూ చేత సుమంగళిగా ముస్తాబు చేయించి అంతు లేని సముద్రంలాంటి దుఃఖాన్ని హృదయంలో పదిల పరుచుకుని స్మశానంవైపు మళ్ళాడు గోపాలం

నిలువెత్తు మంటలమధ్య జానకి ఆహర్నిశలూ ఆలోచించిన ఆదర్శాలు, అనురాగాలూ, బంధాలూ యివన్నీ నలిగిపోయి జానకితోబాటు మసిగామారి నుసి అయిపోయి భూదేవిలో కలిసిపోయాయి.

* * *

చాలామంది బంధువర్గం జానకి భౌతికదేహం పూర్తిగా ఆ యింట్లోంచి నిష్క్రమించాక గోపాలం చుట్టూ చేరారు.

—'మీరు యెన్నైనా చెప్పండి పద్దెనిమిదేళ్ళ కొడుకు, అంటే నాకు రేపో మాపో కోడలువచ్చే వయసు వస్తుందనే నమ్మకం పోలేదు. మా పిల్ల సరస్వతికి పధ్నాలుగు దాటలేదు యించుమించు నా కొడుకుతో సమానంగా వున్న ఆ పిల్లను చేసుకుందుకి ఛీ! నా మనసు వొప్పుకోదు. అసలు నేను యే మాత్రం జ్ఞానంవున్నా అలాంటి పనులు చేయను క్షమించండి శాస్త్రుల్లు గారూ! మా అబ్బాయిని చదివించాలి లేకపోతే నేను ఆపిల్లనే కోడలుగా తెచ్చుకునే వాడిని'

'మరోలా అనుకోవద్దు మీకు పుణ్యం వుంటుంది నన్ను ఆవిషయంలో ప్రోత్సాహం చేయకండి' గోపాలం రెండు చేతులూ జోడించాడు నమస్కారం చేస్తూ.

మధ్యవర్తి శాస్త్రుల్లుగారు నవ్వారు: 'ఆదేమిటోయ్? నీకు తెలియదూ? మీపిన్ని మా పెద్దమ్మాయికన్న పదినెల్లు చిన్నది'

'ఆ రోజులు వేరు ఆ తీరేవేరు కాలం మారిపోయింది అనవసరంగా ఆడపిల్లల గొంతు కోయడం నాకు యేమాత్రం యిష్టంలేదు. ఆ పిల్లకీ మనసు వుంది. నాలాంటి వయసు మళ్ళినవాడితో సనేం సుఖపడుతుంది?'

'జీవితం అంటే బొమ్మలాటకాదు. బొమ్మలపెళ్ళి అవగానే పందిరి పీకేసేందుకు. ఆ పిల్లని నేను చేసుకోలేను.'

'నాళ్ళ నీమీద ఆశలు పెంచుకున్నారు గోపాలం. చక్కని ముక్కలాంటిపిల్ల

దారిద్ర్యం జాతకానే తీర్చుకోలేని ఆ పిల్ల తల్లితండ్రులు పసుపు పొడుస్తూంటే నిన్ను బతిమలాడుకుంటున్నారు. ఆ పిల్ల కన్నెచెరవిడిపించి యీ తాకిడనించి వాళ్లని రక్షించు. మొన్న జానకి సంగతి చూశావు కదా. మళ్లీ మాలో కలిసిపో,' భీమశంకరం వాక్యం చేసుకున్నాడు

గోపాలం ఆలోచనలు ఆరోజుమీదికి మళ్లాయి అక్కడే రక్కున ఆగిపోతూ, మడీ, ఆచారం, సంప్రదాయం, యేమరుపాటున కూడా పొల్లుపోనీయని జానకిని మోసేవాళ్లు లేక బండిలో వేయించి తోలించాడు స్మశానంవైపు.

'పిల్ల అందం చూస్తే'

భీమశంకరం మాటలకి నవ్వుకున్నాడు మనసులోనే పైకి, 'చూడు భీమశంకరం! నీకు నన్ను మన కులంలో కలపాలని వుంటుంది కాదనను. కానీ అందం వుందికదా అని యింత దారుణం. యేమో నేను చెయ్యలేనోయ్' అన్నాడు.

భీమశంకరం తాపీగా అన్నాడు 'అది కాదు బ్రదర్ ఆ పిల్లని యెవరూ చేసుకోరు అదంతే'

అందంమీదా, పెళ్లిమీదా, నాకు యింటరెస్టు లేదు. నా దగ్గర యింక యీ గొడవ యెత్తొద్దు.'

అతను వదిలిపెట్టలేదు, సుభద్ర తండ్రి భీమశంకరానికి రెండువందలు ముట్టజెప్పాడు 'దూరం ఆలోచించు గోపాలం. ఆడదిక్కులేని నువ్వు సంసారంతో పడేబాధలు సుభద్ర తండ్రి ప్రాధేయ పడుతున్నాడు. నీ పిల్లకీ చేయాలి పెళ్లి ఆడపిల్ల తండ్రిగా ఆలోచించు ప్రపంచం అంతా స్వార్థంతో వేచుంది నామటుకు నేనూ అంతే ఇంటచాకిరీకోసం, పరువు ప్రతిష్ఠలకోసం నువ్వు మళ్లీ పెళ్లి చేసుకోవడంలో తప్పేం వుంది?'

గోపాలం తలపంకించాడు. ఐదు నిమిషాల తరువాత నెమ్మదిగా తల పైకి లేవనెత్తి, 'సుభద్రను నేను చేసుకుంటాను. సరస్వతిని నీ కోడలుగా చేసుకుంటావని మాట యిస్తావా?' అన్నాడు గోపాలం ఆశగా భీమశంకరంవైపు చూస్తూ.

చాలా జాగ్రత్తగా సమాధానం యిచ్చాడు భీమశంకరం 'చూడు గోపాలం మనం యిరుగుపొరుగువాళ్లం. స్నేహితులం అంతకుమించి నీకు నేను సలహా యివ్వగలను మాట పడగలను ఆజ్ఞాపించగలను'

'మనకాలం మారిపోయింది. మరోతరం వస్తోంది ముందుకి. నా మాటకి నువ్వు యిచ్చేపాటి విలువా, గౌరవం నా కొడుకూ యిస్తే నాకు అభ్యంతరం ఏమీలేదు జానకికీ నీకూ పుట్టిన పిల్లను నా కోడలుగా చేసుకోవడంలో నేనేమీ వెనక్కి అడుగు వేయను'

గోపాలానికి అర్థంకాలేదు భీమశంకరం అతి తెలివి! 'చూడండి శాస్త్రుల్లుగారూ నన్ను కొంచెం ఆలోచించుకోనివ్వండి' అన్నాడు లోపలికి వెడుతూ.

వచ్చిన యిద్దరూ వెళ్లిపోయారు. శ్రీనివాస్ పూర్తిగా విని నవ్వుకున్నాడు మనసులోనే. తండ్రి యీ వేడిలో యిలా అన్నాడేగానీ తప్పకుండా సుభద్రని చేసుకునేది నిజం కానీ భీమశంకరం యెంత జాగ్రత్తగా మాట్లాడాడు? శ్రీనివాస్ [illegible]

* * *

రెండువారాలు శ్రీనివాస్ యింటికే రాలేకపోయాడు. అతను కష్టపడి రాత్రిళ్లు చదువుతాడు అంతేకాదు పాత యజమాని రిక్షా అమ్మేయడంతో మరోమనిషిని పట్టుకుని రిక్షా యిప్పించుకుని యీ రెండు వారాలూ కూడబెట్టిన డబ్బుతో సరస్వతికి రెండు చీరలు పట్టుకుని గుమ్మందగ్గరికి వచ్చి స్తంభించిపోయాడు. శ్రీనివాస్‌కి తెలిసిందే అయినా ఆ జరగడం యింత త్వరగా అనుకోలేదు వాకిట్లో పందిరి యింకా వూడదీయలేదు గడపకు వుంచిన తోరణాలు గాలికి గలగలలాడుతున్నాయి. 'సరస్వతీ' వీధిలోంచే కేకపెట్టాడు శ్రీనివాస్. అతనికి చాలా సిగ్గుగా, కొత్తగా వుంది యింట్లో అడుగుపెట్టేందుకు. అందంగా అలంకరించుకునివున్న అందాన్ని రెట్టింపు చేసుకుని కళకళలాడుతూ వచ్చని గాజులు శబ్దంచేస్తూంటే వీధిలోకి వచ్చింది.



మొగలి పొదలు

'మీరు' సుభద్ర చూపులు శ్రీనివాస్ చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.

శ్రీనివాస్ ఆలోచనలోపడ్డాడు. ఆవిడవైపు చూసేందుకే సిగ్గుగావుంది. స్వరాన్ని తగ్గించేసి నెమ్మదిగా అన్నాడు: 'మా నాన్న గోపాలంగారు'

సుభద్ర లోపలికి వెళ్లిపోయింది. ముందు గదిలోకి వెళ్లి అక్కడేవున్న తల్లి ఫోటోవైపు చూస్తూంటే అతని గుండెల్లో పేరుకున్న కఠినశిలలాంటి బాధ తాలూకు లావా యేదో వెన్నలా కరిగి కళ్లగుండా ప్రవహించి చెంపలమీద పడుతున్నాయి. బొట్లు బొట్లుగా రాలి: 'నిజమే అమ్మా నువ్వు బ్రతికి సాధించలేని సుఖాన్ని చచ్చి సాధించావేమో' అతను మనసులోనే గొణుక్కున్నాడు. తండ్రిగొంతు పక్కగదిలో ఖంగుమంటోంది. గాజుల చప్పుడు చెవులకి వినిపిస్తూనే వుంది; 'సరస్వతీ' శ్రీనివాస్ మరోకేకవేశాడు. తిరిగి తిరిగివస్తే కాఫీతో యెదురయ్యే సరస్వతి కనిపించకపోగానే దొడ్డిగుమ్మం వేపు తొంగిచూశాడు. బావిలోంచి నీరు తోడి మేపెడు అంట్లు ముందుకు వేసుకుని తోముతున్న చెల్లెల్ని చూస్తూంటే గట్టిగా కౌగలించుకుని భోరున యేడ్వేయాలని పించింది. పదిహేడేళ్ల అతనికి అంతర్గతంగా బయలుదేరిన మగవాడు అనే 'అహం' అడ్డురాగానే పెదాలని పళ్ళతో అణిచేసి దుఃఖాన్ని గుటకలు వేస్తూ వచ్చిన దారినే కడుపులోకి పంపించేశాడు. ఇది ప్రపంచంలో సర్వసామాన్యంగా జరిగే నగ్నసత్యం బాధపడేందు కేమీలేదు అద్భుతంగా యిందులో. సరస్వతి తల్లి మంచంమీద వున్నప్పుడే నడ్డివిరిగే చాకిరీ చేసేది. యిప్పుడు యిందులో కొత్తేమీలేదు. తండ్రి నవ వధువుని సంతోషపెట్టడం కోసం సరస్వతిని ఆజ్ఞాపించినా అందులో అర్థం యేంతైనావుంది.

'ఇలారా సరస్వతీ' భాతృప్రేమ పొంగి పొర్లుకుంటూ వచ్చేసి అహాన్ని కొట్టిపారేసింది.

'అన్నయ్యా వచ్చావా!' సరస్వతి పరుగున వచ్చేసింది.

'ఇలారా నీకోమంచి బహుమతి తెచ్చాను. యేమిటో చెప్పుకోవాలి' శ్రీనివాస్ వూరిస్తున్నాడు.

'యేముంటుంది? మంచి మల్లెపూలు లేమో'

'వుహూఁ'

'అయితే దానిమ్మపండు'

'కాదు'

'మరి'

'చెప్పుకోవాలి'

'నాకుతెలీదు నువ్వే చెప్పబాబూ'

'యిలారా మరి వాతో'

శ్రీనివాస్ పొట్లం విప్పి చీరలు ముందు పడేయగానే సరస్వతి నవ్వేసింది: 'పిన్నీ, యిలారా పిన్నీ'

శ్రీనివాస్ ఆశ్చర్యపోయాడు. చీరల బాగోగులగురించి చెప్పకుండానే సరస్వతి ఆవిడని పిలిచేయడం అసలు నచ్చలేదు అతనికి. సుభద్ర వచ్చేసింది సుడిగాలిలా.

'పిన్నీ నీ కూ నా కూ తీసుకువచ్చాడు అన్నయ్య. నిన్ను యేరుకొన్నాకే నన్ను తీసుకోమంటున్నాడు చూడు వాడికి నిన్ను చూడకముందే యెంత అభిమానమో!

ఆశ్చర్యంలోంచి తేరుకోలేదు శ్రీనివాస్

'అలాగా నిజమేనా శ్రీనివాస్, సుభద్ర అడగడం అతనికేమాత్రం నచ్చలేదు తను ముచ్చటగా ముద్దుగా చెల్లెల్ని ఒకదాన్నే వూహించుకుని తీసుకుని వచ్చాడు తీరా యిలా తారుమారు అయిపోతుందని అనుకోనేలేదు

'అన్నీ సత్తి కబుర్లే. మీ అన్నయ్యకి నీమీద వుంటుంది గానీ, నన్ను దేనికి గుర్తుంచుకుంటాడు ?'

'లేదుపిన్నీ! సిగ్గుపడుతున్నాడు వాడు'

'నేనేమీ సిగ్గుపడడం లేదు అసలు నేను మాయింట్లో మరో కొత్త మనిషిని వూహించుకోనేలేదు', శ్రీనివాస్ మాటలు గొంతులోంచి వూడి పడలేదు.

'నిజమే కదురా అన్నయ్యా'

'అవునమ్మా', అప్రయత్నంగానే అనేశాడు సుభద్ర చీర పట్టుకుని భర్త వున్న గదిలోకి వెళ్లిపోయింది గోపాలం నిజంగానే సిగ్గుపడ్డాడు కొడుకు యెదుట తను మళ్లీ యీ విధంగా చేయడం యేదో అపరాధం చేసినట్టుగా వుంది అతనికి.

శ్రీనివాస్ మాట్లాడకుండా గదిలో వాలుకుర్చీలో కూర్చుండి పోయాడు.

రాత్రి అవుతుందనగా సరస్వతి వచ్చి అంది. 'భోజనానికి లే అన్నయ్యా.'

శ్రీనివాస్‌కి మంటగా వుంది. కడుపులో యెవరో కోరలతో గోకుతున్నంతతపన:

'మాట్లాడవేం అన్నయ్యా కోపం వచ్చిందా ?'

'నన్ను విసిగించకు సరస్వతీ! నాకు ఆకలిగా లేదు'

'వాహ్! అన్నీ అబద్ధాలే మూడు పూటలూ యెక్కసంగా తినే దొరగారు వొకపూట మానేయడం పడమటసూర్యుడు వుదయించినట్టే'

'వేళాకోళంకాదు సరస్వతీ నాకు ఆకలిగా లేదు నువ్వు వెళ్లు ఆవిడ నీకోసం యెదురుచూస్తూ వుంటుంది'

'నాకు తెలుసు నీకోపం. నీకు తెలీదు ఎలా నడుచుతోవాలో నాకే యింట్లో యిరవైనాలుగు గంటలూ వుండే యిద్దరి స్త్రీలమధ్య యెప్పుడూ అంత పొత్తు వుండదు అందులో సవతితల్లి అనే పదానికి చాలామందికి పెట్టింది పేరు నువ్వు అలిగితే నేనేవీ చేయలేను కానీ పిన్నిని మంచి చేసుకునే అవసరం నాకు యెంతైనా వుంది'

'రాత్రింబవళ్లు నేను వున్నాను అనే ధ్యాసేలేకుండా యెక్కడికో వెళ్లిపోయి యిన్నాళ్లకి వచ్చావు. చీరలుకావు అన్నయ్యా సంతోషపెట్టేవి రెండు మంచిమాటలు అవే కరువైపోయాయి పిన్ని యీ యింట అడుగుపెట్టింది. కొత్తో లేక చిన్నదనో తను యెక్కువగా యే విషయం పట్టించుకోదు నాపని రెట్టింపు పెరిగింది అందుకు బాధేవీ-లేదు మనకు లేనిమాట నిజమే వున్నంతలో నాకు కడుపు నిండకపోతే ఆ బాధ యెవరికి చెప్పుకోను ? అందుకే ఆవిడ అడగులకి మడుగులు వొత్తుతాను. వీలైతే ఆవిడ దగ్గరమన్న మాతిలో దూకుతాను'

'సరస్వతీ!'

'ఎందుకన్నయ్యా బాధ నువ్వు యెల్లకాలం నన్ను కనిపెట్టుకు వుండలేవు. నాన్నస్థితి యేవిటో ఆయన నాకు చూపించేదారి యేవిటో అంతా తెలుసు. నేనూ, నా పేరూ యీ ప్రపంచంలో మట్టి కొట్టుకు పోకుండా వుండాలంటే నువ్వు యెక్కడికీ వెళ్లొద్దు' పధ్నాలుగు దాటిన సరస్వతి మెల్లమెల్లగా అన్నగారితో బాధని చెప్పేసింది.

ఎవరు యేమనుకుంటే యేం ? జరిగింది జరిగిపోయింది గనుక సుభద్రా గోపాలం సినిమాకి వెళ్లడంలో సరస్వతికి వీలు చిక్కింది.

'ఆవిడ నిన్ను యేమైనా అన్నదా ?' శ్రీనివాస్ చెల్లెల్ని హృదయంలోకి తీసుకున్నాడు.

'నన్ను యెవరూ యేవీ అనరు అమ్మ వుండగా నీదగ్గరే వుండేదాన్ని. అమ్మ దగ్గర నాకు భయం అనిపించేదికాదు. ఈ కటిక చీకట్లో ఒంటరిగా యీ పదిహేను రోజులూ యెంత భయపడ్డానసీ'

'చెప్పన్నయ్యా యిన్నాళ్లూ యెక్కడికి వెళ్లావు ?'

నిట్టూర్చాడు శ్రీనివాస్ 'చాలా చోట్లకి వెళ్లాను. యెక్కడా వుద్యోగం లాంటిది దొరకలేదు'

'అంటే వుద్యోగం దొరుకుతే నువ్వు వెళ్లిపోతావా అన్నయ్యా!'

అతను యిరుకున పడ్డాడు. 'లేదు వెళ్లను నిన్నువిడిచి యెక్కడికీ వెళ్లను' చెల్లెలితో మనస్ఫూర్తిగా అన్నాడు.

శ్రీనివాస్ మూర్తీభవించిన గోపాలాన్నే పోలాడు. బలంగా, ఠీవిగా అందంగా వున్న అతన్ని యింట్లో వుపవాసాలు ఆట్టే శ్రమపెట్టేవి కావు రాత్రిళ్లు ప్రైవేటుగా చదువుతూ స్వభావంలో తల్లినే గుర్తుకు తెస్తూంటాడు.

చెల్లెలితో చదువు విషయాలు చెబుతూ చెబుతూనే అలసిపోయిన శరీరాన్ని నిద్రాదేవి వొళ్లోకి దూర్చేశాడు.

(ఇంకా వుంది)



వారఫలం

14-6-1968 శుక్రవారంమొదలు 20-6-1968 గురువారం వరకు

మేషం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణంద్వారా కార్యసాధన చేయగలరు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. వారం ఆఖరులో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభించగలదు

వృషభం: మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అనుకూలతను సాధించగలదు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు—సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

మిధునం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తిస్తారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది దైవకార్యాలు నెరవేరుతాయి.

కర్కాటకం. ఫలితంమాట యెలాగ ఉన్నా, ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది వారంమధ్యలో ఆకస్మికంగా చికాకులు ఏర్పడతాయి కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు.

స్త్రీలకు—స్వల్ప అనారోగ్యం చేయవచ్చును. సంతోషకరమైన వార్తలను వింటారు

సింహం: వ్యాపారంలో పోటీవారితో పోటీ పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది అనవసరమైన వ్యవహారాల్లో శ్రమకు గురికాగలరు వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు వారాంతంలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు కలుగుతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. ఆడంబరబరంకోసం వ్యయం చేస్తారు.

కన్య: ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాలవల్ల మున్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. రావలసిన డబ్బుమీద ఆధారపడి యే వ్యవహారమూ ప్రారంభించడం తగదు. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షుల సంచలనం పెరుగుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. పోటీవారితో మాట పట్టింపులు తగవు.

తుల: రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన యిబ్బంది కలుగుతుంది సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో బాగా ఉంటాయి. ఉద్యోగంలో అనుకూల వార్తలను వింటారు సాంఘిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగాఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

వృశ్చికం వ్యాపార విస్తరణ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి వృత్తిలో మీ కార్యక్రమాలు శ్రమమీద నెరవేరతాయి ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు

ధనుస్సు: మీ చాకచక్యమే వృత్తి వ్యాపారాల్లో అనుకూలతను సాధించగలదు నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి వినోద కాలక్షేపాలలో పాల్గొంటారు.

మకరం. వ్యాపార రీత్యా చేసే ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. వృత్తిలో పోటీవారితో పోటీ పెరుగుతుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది సాహిత్య కళారంగాలలో ఖ్యాతి లభిస్తుంది

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కుంభం ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు యేర్పడతాయి. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారంమధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి అధిక వ్యయం జరుగుతుంది

మీనం వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఆకస్మికంగా చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు — ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

—మహేష్ ●



ఆశల కుంపటి

ఇంద్రగంటి
శ్రీకాంత్ శర్మ

చీకటి చీకటిగా ఉంది.

ఉండి ఉండీ ఒక మెరుపు మెరవడంతో, పరిగెత్తిపోయే మబ్బుకీ నిలిచిఉన్న మబ్బుకీ మధ్య ఓముక్క ఆకాశం కనిపిస్తోంది

వర్షంకురిసి ప్లాట్‌ఫారం అంతా జల్లు కొట్టి సగంమేర తడిసింది.

ఔటర్ సిగ్నల్ వాలి, మెయిల్ వస్తోంది. జనం హడావిడిగా సామాన్లు పట్టుకుని అటూ ఇటూ పరుగెడుతున్నారు.

ఓవర్ బ్రిడ్జివీదనుంచి ఇద్దరు స్టేషను కుర్రాళ్ళు గుద్దుకుంటూ, కుమ్ముకుంటూ, పైనించి నడిచివచ్చే మనుష్యుల తిట్లకి కొంటెగా వెక్కిరిస్తూ పరుగునవస్తున్నారు నవ్వుకుంటూ—

మెయిల్‌వచ్చి ఆగింది.

జనం సర్దుకుంటున్నారు. వాళ్ళమధ్య నించి పరిగెట్టిన ఆ ఇద్దరు కుర్రాళ్ళనీ ఎవళ్ళో ఆడవాళ్ళు తిట్టుకుంటూన్నారు; తమ బట్టలమీదికి నీళ్ళు చిమ్ముతూ పరిగెట్టినందుకు—

పోలీసు ఒకడు ఆ కుర్రాళ్ళనిద్దర్నీ జుట్టుపట్టుకు తన్ని, తగిలేశాడు

ఒకడు బయటికి పరిగెట్టుకు పోయాడు. వాణ్ణి అంతా 'నూరిగాడు' అని పిలుస్తారు—

రెండోవాడు ఫస్ట్‌క్లాస్ కంపార్టు మెంటుదగ్గర నిలబడి, బయటకుచూసే ఉత్తరాది శేట్‌జీలనీ, వాళ్ళనీ ముష్టెత్తుతున్నాడు డబ్బులిమ్మని—

చింపిరిజుట్టు—

ఒకపక్కనే పూర్తి గుడ్డఉన్న నిక్కరు.

వీపుమీద సగంమేర చినిగిపోగా, మరో రంగుగుడ్డవేసి అతికినచొక్కా.

ఈ వేషంతో అవతారం ఎత్తిన పదమూడేళ్లవాణ్ణి 'గుండుగాడు'అంటారంతా—

ఏ ముహూర్తంలో ఎవరు వాడికి గుండు చేయించి పుణ్యం కట్టుకున్నారోగాని, ఇప్పుడు గుండు లేకపోయినా వాడిపేరు మాత్రం 'గుండుగాడు' అనే స్థిరపడి పోయింది.

మెయిల్ వెళ్లిపోయింది.

చేతిలో నలభై పైసలు పడ్డాయి.

గుండుగాడు ఔట్‌గేట్‌వైపు పరిగెట్టాడు. చరుమని దూసుకుపోయాడు—

గుండుగాడికి 'గతం' గురించి తనని ఎరిగినవాళ్లకి ఏం తెలుసో, వాడికే అంతే తెలుసు.

రంగురంగుల బట్టలూ—

రంగురంగుల అట్టల హిగ్గిన్‌బాదమ్సు పుస్తకాల షాపూ—

పొడుగాటి రైలుబళ్ళూ. వాటి అరుపులూ, పొగా—

మోగే గంటలూ—

తనలాగే పుట్టి, పెరిగి, అటూ ఇటూ తిరగడంలో ఎదురైన, కాలువిరిగిన కుక్కా.

ఈ మహాప్రపంచం మినహా, మరొకటి ఎరగడు—

నూరిగాడు వీడికి స్నేహితుడు. వాడెరు

సునో ఎరగడోగాని, వాళ్ళమ్మపేరు ఎల్లమ్మ అని మాత్రం చెబుతాంటాడు. అప్పు డప్పుడు గుండుగాడికిమాత్రం బాధవేస్తూం టుంది, తను ఎవరిపేరూ చెప్పలేకపోవడం—గుండుగాడు బయటికి వెళ్ళేటప్పటికి, సూరి గాడు దూరంగా కనిపించాడు బీడీకాలుస్తూ.

అక్కడ, గోడమీద సినిమా పోస్టరు అతికిస్తోంటే చూస్తున్నాడు

సూరిగాడు వెనక్కి తిరిగి, గుండుగాణ్ణి తప్పట్లుకొట్టి పిలిచి, వాడి మెడమీద చెయ్యివేసి—'అరేయ్ గుండా. స్సూడా... హబ్బ బలేబొమ్మ—యెల్లాగా మరి య్యాల...' అన్నాడు

గుండుగాడి చేతిలోంచి డబ్బులు తీసు కొని, తన జేబులో డబ్బుల్తో కలిపాడు సూరి—తొంభై పైసలు!—

'సినిమాడబ్బులు కిట్టాయి—' సూరి ఈలవేశాడు

'మరి. ఆకలో. ' గుండుగాడు నీర సంగా చూశాడు

'ఆకలా—ఓరెదవా—మూడ్రోజులుండి పోగల్ను తెల్సా.' అన్నాడు సూరి పౌరు షంగా.

'నానూ ఉండగల్నోయ్ రెండ్రోజులైపో నాదిగా ఇవేళ వడెహోపకోడీలు అణాయి కొనుక్కుని తింటే! ' గుండుగాడు నీర సంగా ఆశగా చూశాడు సూరిగాణ్ణి సూరి గాడు కొంచెంపెద్దవాడికంటే—

దూరంగా హోటల్ విస్తరాకుల కుండీ దగ్గిర కుక్కలతో సమంగా పోరాడుతూ అన్నం ఏరుకుని విస్తళ్ళలో పెట్టుకున్న వాళ్ళకేసి చూసి, సూరిగాడు అసహ్యంగా అన్నాడు

'పందులు—ఛీ'—

'ఏవి?' గుండుగాడు చుట్టూ చూసి, అడిగాడు—

'అవిగో—మనిషిపందులు!' అన్నాడు సూరి.

వాడికీ ఆకలి వేస్తోంది. సూరిగాడికి కోపం వచ్చింది

ఆ విస్తరాకుల కుండీకేసి పరిగెత్తి కుక్కని బెడ్డవేసికొట్టాడు అది ఎగిరి ఆ అన్నంపెట్టుకున్న వాళ్ళమధ్యపడింది-చెదరగొట్టేసింది

సూరిగాడు హాయిగా నవ్వాడు గుండు గాడి చెయ్యిపట్టుకుని, స్టేషన్వైపు పరి గెట్టాడు— కుండీదగ్గరవాళ్ళు తరుము కొస్తోంటే—

వర్షం మళ్ళీ మొదలై, జోరెక్కింది

'సూరీ, రేపంట్రా బొమ్మ—ఇయ్యాల కాదు'

'ఛ!'

'సూడు—పేరాజా సెప్పాడు'—అన్నాడు గుండుగాడు

పేరాజా పుణుకుల కొట్టుదగ్గిర చేరిన రిక్షావాళ్ళూ, జట్కావాళ్ళూ చెప్పారు సూరిగాడికి — నాటు బూతుమాటలతో—ఆ సినిమా రేపటినించి అని—

ఓఅర్ధరూపాయిదాచి, నలభై పైసలతో తిని, తాగి, స్టేషన్లోకి పరుగెట్టారు ఇద్దరూ—

వర్షంతోపాటు చలీ ఎక్కువైంది ఓవర్ బ్రిడ్జికింద గూడులో గోనిపట్టాని దులిపాడు సూరి—

కుంటి కుక్కపిల్ల కుంయోమంది.

బెజవాడనించి, వాల్తేరుపోయే గుడ్సు సరాసరిగా, వేగంగా దూసుకుపోతోంది—

గూట్లోదూరి, కుక్కపిల్లని మూలకి తోసేశారిద్దరూ—

కబుర్లు కరిగిపోయి, ఒరిగి నిద్ర పోయారు.

* * *

సినిమా జరుగుతోంది

పెద్ద జమీందారు ఆయనకో భార్య—వాళ్ళకో చిన్నకొడుకూ—

అంతా గొప్ప గొప్ప వాళ్ళు మేడ లెక్కేస్తూ, దిగేస్తూ, కార్లెక్కేస్తూ వెళ్ళిపోతూ—నవ్వేస్తూ—ఏడిచేస్తూ—

సినిమా తమాషాగా అనిపించింది గుండుగాడికీ—సూరిగాడికీను—

మరో రెండురీళ్ళు దిగేటప్పటికి పెద్ద తిరనాళ్ళలో జమీందారుగా రబ్బాయి తప్పి పోయాడు—

సినిమా చివర్ని హీరోయిన్, హీరో ప్రేమ విఫలం కాబోతుంటే, హీరో వీపు మీది 'పుట్టుమచ్చ'వల్ల నిజం తెలియడం—జమీందారుగారూ, హీరో, హీరోయిన్, హీరోయిన్ తండ్రీ మొదలైన వాళ్ళ ఆనందభాష్పాల । గ్రూప్ ఫోటోతో, సినిమా పూర్తయిపోయింది.

గుండుగాడు అత్యాశ్చర్యంతో మధ్యమధ్య లేచి నిలబడిపోతూ సినిమా అంతా చూశాడు.

బికారివాడిలా కనిపించిన కుర్రాడు హీరో అయిపోయి జమీందారుగారి అబ్బాయికూడా అయిపోయి, గొప్ప గొప్ప మాళ్ళేసుకుని తిరగడం బలే వింతగా అని పించింది

గుండుగాడు, ఆట వదిలాక సూరిగాడి కోసం చుట్టూ వెదికాడు. వాడు, ఓ డా కుర్రాడితో దూరంగా కనిపించాడు—

గుండుగాడు దగ్గరగావెళ్ళి—

ఉబ్బ ఏం బొమ్మరా !—. సూరీ సోడా కొట్లోకి పోతావా, ఆడితో సేవితం పట్టావు !' అన్నాడు

'నీకు తెల్దులే—ఆడితో సేవితం సేత్తే ఆడు సినిమాలు ఊరికే సూబిత్తాడు !' అన్నాడు సూరి—

'మరే, యెవడా — ఆడి తాతగారి దేంటి ?'

'అవ్రా యెదవా, అవును ఈ శ్లీవ శ్లకి తెల్దు ఈడు ఈ హాలోళ్ళ కుర్రోడే నంట. ఆడే సెప్పాడు -ఇట్టా వుంటన్నా డంట—ఇయ్యాల బొమ్మ సూశాడుగా, ఇంక సెబుతా డంటలే—'

'ఏందని—'

'ఓ యెర్రి వాయనల్లారా, నేను మీ వోణ్ణి ఐయిగో గురుతులు అని-ఈడి ఒంటి మ్మీదకూడా మచ్చుందిలే-సూబిత్తాడంట అప్పు డీణ్ణి సేరదీయక యేంచేత్తారు ?'

'అబద్దం'

'ఓ రెదవా, సినేమా అబద్దమన్న పిచ్చోణ్ణి నిన్ను సూశా—నా దగ్గరంటే అన్నావుగాని, ఇంకెక్కడా అనబోకు—సినేమా అంటే సత్తె ప్రెమాణికంగా పాటిగ్రాపీ పెట్టి తీత్తారు—'

'ఈడు కోశాడేమో !'

'కొయ్యడవేంట్రా — నేను సూశాన్రా మచ్చని—'

గుండుగాడు అంతా విని అన్నాడు.

'ఒరే, స్సూడ్రా, నా ఒంటిమ్మీదుందా మచ్చ !'

సూరిగాడు, గుండుగాడి వీపుమీదచరిచి, 'అమ్మ. ఎంతాశరా యెదవా, నా ఒంటిమ్మీదే లేదు, ఇంక నువ్వేంటి మహా ! నా ఎల్లమ్మకొడుకునే — నువ్వెవడివో ఆ పుట్టించి నోడికి తెలియాలి !' అన్నాడు.

గుండుగాడి కేడుపొచ్చింది—

సూరిగాడు భూమోతుగా మాట్లా చేస్తున్నాడు. డాన్సు, ఫైటు, పాట, అన్నీ మ్యూజిక్‌తోసహా ఇమిటేట్ చేస్తున్నాడు. గుండుగాడికి మాత్రం ఇదేమీ వినిపించటం లేదు.

తన అమ్మా నాన్న ఎవరు? సూరిగాడు అలా అన్నాడేవిటి?— ఆలోచిస్తున్నాడు—

వాడి మొహం— ఆ వె ధ వ కి కుళ్ళు తవెక్కడ గొప్పవాడయిపోతాడో అని—సూరిగాడు ఏడవాలంటే ఏమెయిలుబండి దగ్గరో ఏస్టూ తేసు కున్నాయవో—ఇవాళ సినిమాలో లాగ—తనని జారదీస్తే ఈ సూరిగాడు—వెధవ—కుళ్ళికుళ్ళి ఏడుస్తాడు—

గుండుగాడు గాలిమేడలు కడుతున్నాడు.

సూరిగాడు, తుపాకులూ, పేలడం, పరిగెట్టడం దూకడం—చెప్పాకు చెప్పాకు మురిసిపోతున్నాడు.

గుండుగాడు తన మనస్సులో దూరి పోయాడు.

ఇద్దరూవచ్చి ఓవర్ బ్రిడ్జికింద పడుకున్నారు.

* * *

మూడురోజులు గడిచాయి.

ఆరోజంతా సూరిగాడు కనిపించలేదు.

అన్నం పొట్లంకొని సగం తిని మిగతా సగం ఎంతకి సూరిగాడు రాకపోవడంతో గుండుగాడు కుంటికుక్కకి పడేశాడు.

తనుచూసిన సినిమాలో జమిందారు బికారి పిల్లాడు జమిందారుగారి అబ్బాయి అయిపోవడం ఇప్పటికీ వింతగాఉంది గుండుగాడికి.

వాడు ఒళ్ళంతా చూసుకున్నాడు ఏవన్నా మచ్చలున్నాయేవోనని.

సూరిగాడు ఒకసారి కోపంవచ్చి చుట్టతో కాల్చేసినమచ్చ—ముంజేతి మీదిది—తప్ప ఇంకేమీ లేవు.

రాత్రి పదిదాటింది—గంట మోగింది.

ఒక అరగంట గడిచింది బండివచ్చి ఆగింది.

ఏంబండిచెప్మా! అని గుండుగాడు పరిగెట్టాడు. అది మద్రాసునించి హౌరా పోయే ఎక్స్‌ప్రెస్ లేటయింది—


గుండుగాడు గబగబ బండికి ఈ చివర్నించి ఆ చివరకి పరిగెట్టాడు. ఫస్టు క్లాస్ కంపార్టుమెంట్లలో కి— స్టేషను దీపాల వెలుగులో-తొంగి తొంగి చూస్తున్నాడు' ఆశగా దీనంగా ఉన్నాడు.

ఒక కంపార్టుమెంట్లో ఆమె ఎవరో వాణ్ణిచూసి నవ్వింది. పరిగెట్టుకువెళ్ళాడు దగ్గిరగా—ఆవిడ ఒక పదిపైసలబిళ్ళ కింద పడేసింది. రైలు కదిలింది.

ఉసూరుమన్నాడు గుండుగాడు. పది పైసలు తీసుకున్నాడు.

సాయంత్రం జంతికల బంగిడీ రావన్న చెప్పాడు—సూరిగాణ్ణి పోలీసులు పట్టుకు తన్నారట.

పొద్దుట ఇంగ్లీషుమాట్నీ హాలుదగ్గిర ఎవరిదో పర్సుకొట్టేస్తే ఆయనే పట్టుకుని పోలీసుని పిలిచి అప్పగించాట్ట. పోలీసు ఉతికేశాడో, కటకటాల్లో పారేశాడో ఏమో! అనుకున్నాడు గుండుగాడు—సూరిగాణ్ణి చూడాలనిపించింది వాడికి—ఏడుపొచ్చింది. సూరిగాడు లేడనగానే—తనే నుక ఎవరితాలకాకోలయి తనని అదరిస్తే



ఈపాటికి వాళ్ళతోచెప్పి, సూరిగాణ్ణి విడి పించకపోవా! అనుకున్నాడు మళ్ళీ, సూరి గాడిబుద్ధి మంచిదికాదని పించింది.

జంగిడీర్రావన్న తెగ తిట్టాడు.

'ఓ రేదవా ఆడిలాగే నిన్ను సావబొడి చెయ్యగల్రు పోలీసోళ్ళ—' అని. గుండుగాడికి భయంవేసింది.

సూరిగాణ్ణి పోలీసులు పట్టుకుపోవడమే మంచిదనుకున్నాడు మళ్ళీ లేకపోతే ఎవ ళ్ళేనా గొప్పవాళ్ళు తనవి తీసుకుపోతోంటే కుళ్ళుమోతు పీనుగ అడ్డుపడేవాడు!—అను కున్నాడు.

*   *   *

రెండురోజులు గడిచాక ఓరోజు అర్ధం రాత్రివచ్చి తనపక్కలోదూరితే, సూరిగాణ్ణి చూసి ఉలిక్కిపడ్డాడు గుండుగాడు—

వాడుగొడవంతా చెప్పాడు. వాడి మొహం ఇంతలావుగా అయిపోయింది. ఏడిచాడో ఏమో ఇంకా వెక్కుతునే ఉన్నాడు.

ఏదో ఇంగ్లీసు సినిమాకి వెళ్ళాడట. అందులో 'వాడెవడో' అందరినీ మోసగించి బలే మస్కావేసి ఎంతమందివో లవ్వేసి, కాల్చేసి, పొడిచేసి, రైలునడుస్తూ నడు స్తుంటే పెట్టెలనుంచి దూకి పారిపో యాడట—పోలీసుల్ని ఏడిపించి—

మరి తను పర్సు కొట్టేసినప్పుడు వివ్వాళ్ళు ఎలా చూశారో అర్ధం కాలేదట ఈసారి ఏదేనా అలాంటి దొస్తే 'వాడి లాగే రైలుపెట్టెలనుంచి దూకి పారి పోయి, అందర్నీ ముప్పతిప్పలు పెట్టేస్తా' వని చెప్తున్నాడు సూరిగాడు—

'యెదవలు . . కుక్కలుకూడా నంట! ఆపోలీసోళ్ళ కుక్కలికి మాత్రం దొరుకుతా వేంటి! ఈపాలేదో తప్పగా సూసుంటాను. సినేమా వోళ్ళకంటే, యీ నా శ్లొక్కు వేం టమ్మా!...యెక్కువేంటి'—ఏడుపు దిగమింగు కుంటూ తనవి తనే గద్దించుకుని, ధైర్యం చెప్పుకున్నాడు.

గుండుగాడు విని విస్తుబోతున్నాడు వాడిబాధ వాడిది. 'సూరిగాడు తనకి అడ్డు తగిలితే!' అని!—

మర్నాడు జంతికిల రావన్నా హోటలు అయ్యరూ, స్టేషన్ గంట కొట్టేవాగన్నా సూరిగాణ్ణి పరామర్శించి, హెచ్చరించారు. తిట్టారు. తనకీర్తి యింతమందికి తెలియ గానే మురిసిపోయాడు సూరిగాడు—

'సూస్కో - సినేమాలో 'అడి' గురించి అచ్చుపేపర్లో కూడా సూడించారు. సూడు మరి యీ నాపాలి...' గర్వంగా గుండుగాడికేసి చూసి నవ్వేడు సూరిగాడు.

*   *   *

మరో నాలుగురోజులు గడిచాయి. గుండుగాడు భరిద్దైన రైలుబళ్ళ దగ్గర

ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ల దగ్గిర నిలబడి, ఆశగా అన్వేషించడం మానలేదు ఎత్తైన మేడకేసీ, స్టేషన్‌కివచ్చే ఖరీదైన కార్లకేసీ చూసి 'బహుశా వీటిల్లో మనవి ఏవో తెలుసుకునే రోజు రాకపోదు' అనుకోవడం మామూలైపోయింది.

సూరిగాడు ఒక్కడే సినిమాలకి పోతున్నాడు ఏ రాత్రో వచ్చి, గుండుగాడి పక్కలో దూరి ఏవేవో గొడవలు చెప్పడం మానలేదు.

గొప్పవీరుడికి ఒక కుక్క కూడా ఉండటం చాలా అవసరమని గుర్తించి, కుంటి కుక్క పోషణాభారాన్ని సూరిగాడు వహించాడు.

దానికేసి, దాని అభివృద్ధి అంతా కళ్లల్లో మెరుస్తున్నట్టు చూస్తూ రోజులు గడుపుతున్నాడు—

గుండుగాడు, తను చాలా పెద్ద కుటుంబం వాడినన్న ఉద్దేశం కలగ్గానే, మొగతా చిన్నచిన్న టికెట్టురాళ్లనీ, వాళ్లనీ అంతగా పలుకరించకుండా, తనకి తనవాళ్లు చేరే రోజు కోసం ఎదురు చూస్తున్నాడు

* * *

తెల్లారబోయే సమయాన—ఏదో రైలు వచ్చి ఆగింది.

ఇంకా చీకటి చీకటిగానే ఉంది.

ఆశల కుంపటి

ఎవళ్లవళ్లో దిగి హడావిడిగా వెళ్లిపోతున్నారు.

రైలు వెళ్లిపోయింది

గుండుగాడికి మెళకువ వచ్చింది సూరిగాడు లేడు. చాలా నీరసంగా ఉంది—

బద్ధకం, నిద్ర, నీరసం, కళ్లరెప్పల్ని దిగలాగుతున్నాయి

జొట్ గేట్ దగ్గిర ఒరిగిపోయాడు — ఏవేవో రంగు రంగుల్లోంచి ఏవో మాటలు వినిపిస్తున్నాయి—

'ఒరే నాయనా .. ఒరే బాబూ .' అని ఎవరో అన్నట్టయింది

మెమ్మదిగా కళ్లు తెరిచాడు. కొంచెం చూశాడు—

బాగా చూశాడు ...

ఆశ్చర్యపోయాడు.

ఎవరో పెద్దాయన—పెద్దాయన— తనని పిలుస్తున్నాడు — నిజంగా పిలుస్తున్నాడు ఒక్కసారి ఓపిక జేరించి — లేచి కూర్చున్నాడు అయనకేసి చూశాడు ఖరీదైన బట్టలు వేసుకున్నాడు ఒక బెడ్డింగ్ తీసుకుని నిలబడి ఉన్నాడు

'ఒరేయ్, ఇక్కడ రిక్షాలు లేవురా. బయట వానబడి తగ్గాక, ఈ బెడ్డింగ్ ఊళ్లోకి తెస్తావా—ఓ పావలా డబ్బులిస్తా—'

గుండుగాడి నరాలు కుంగిపోయాయి ఆయన మాటకి — ఏమీ జవాబం చెప్పకుండా ఒరిగి నిద్రపోయాడు

'సిల్లీ ఫెలోస్—' అని సణుక్కుని ఆయన బయటికి వెళ్లిపోయాడు

కుంటికుక్క మూలుగుతూ వచ్చి ఒళ్లో పడుకుంది.

క్రమ క్రమంగా వెలుగురేకలు విడుతున్నాయి

* * *

మళ్లీ ఏదో బండి వస్తోన్న అలికిడి జనసందడి విని లేచాడు—

బద్ధకంగా — ప్రాణం పోయే నీరసంతో లేచాడు—

దూరంగా బండి వస్తూ కనిపించింది. ఇంతలో హఠాత్తుగా సూరిగాడు పరిగెట్టుకుంటూ ప్లాట్‌ఫారంమీదికి వచ్చాడు వెనకాల ఓ పోలీసు తరుముకొస్తున్నాడు.

రైలు బాగా దగ్గరగా వస్తోంది.

గుండుగాడు ఏడుస్తూ పరిగెత్తాడు సూరిగాడు వెళ్లినవైపు

సూరిగాడు, అవతలి లైన్ మీదికి దూకబోయాడు

స్టేషన్ అంతా గందరగోళంగా అరిచారు. రైలు వచ్చి ఆగింది

రైలుకింద సూరిగాడు ఆగిపోయాడు. అంతా మూగారు.

బయటికి లాగారు

గుండుగాడు గొల్లున ఏడిచి పోతున్నాడు. సూరిగాడి జేబులో పర్సు తుక్కు అయిపోయింది.

అందులో పర్సు బరువు తప్ప ఉన్నవోటు అయిదు రూపాయలు మాత్రం.

అంతా జాలిపడ్డారు.

రైలు కొంచం సేపాగింది

గుండుగాడు కంపార్ట్‌మెంట్లు వెతకలేదు కుంటికుక్క ఏడుస్తూ వెళ్లిపోయింది

బండి కదిలింది—

గుండుగాడు ఏడుస్తున్నాడు.

మసక మసకగా, కన్నెటి పొరమాటున ఖరీదైన మెయిల్‌బండి కదిలిపోయింది. ●



లిఖితజపం



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

పదిసార్లు చదవడంవల్ల ఎంత ప్రయోజనం వుంటుందో, దాన్ని ఒకసారి వ్రాయడంవల్ల అంత ప్రయోజనం వుంటుందనే నమ్మకం మనవాళ్లకు ఉన్నది. దీన్ని బట్టి నామజపంకంటె లిఖిత జపానికి ప్రయోజనం ఎక్కువ అని తెలుస్తూవున్నది

అంటె—భగవన్నామమును పదిసార్లు స్మరించడమూ, ఒకసారి వ్రాయడమూ సమానమన్నమాట. అందువల్లనే భక్తి తాత్పర్యాలుగల కొందరు రామకోటిని వ్రాయడం కద్దు. అంటే కోటిసార్లు రామనామాన్ని వ్రాసి భగవదర్పణం చేస్తారు శైవులు కొందరు శివకోటిని వ్రాయడమున్నూ సంప్రదాయమే! ఇది ఉత్తర దేశంలో కానవస్తున్నది.


లేఖనంవల్ల నిదానం ఏర్పడుతుంది. తొందరపాటు తగ్గుతుంది. మనం ఏ విషయాన్నయినా చెప్పదలచుకొంటే మొదట వ్రాసి, ఆ తర్వాత దాన్ని చెప్పడం మేలని అభిజ్ఞులంటారు తొందరపాటుగా మాట్లాడడంకంటే వ్రాసేటప్పుడు కొంత ఆలోచనకు అవకాశం ఏర్పడుతుంది.

మనస్సు మిక్కిలి చంచలమైనది. తదేక ధ్యానంతో భగవంతుణ్ని స్మరించడం క్షణకాలం అయినా సాధ్యపడదు 'రామ, రామ' అని ధ్యానం చేస్తూవుంటే కూడా మనస్సు ఇతర విషయాల మీదికి పోతూ వుంటుంది. కాని, భగవన్నామం వ్రాయడానికి పూనుకుంటె మనస్సు అంతగా చలించడానికి వీలుండదు అందువల్ల లిఖితజపం చిత్తైకాగ్రతకు కొంత దోహదం కలిగిస్తుంది. నిర్విరామంగా వ్రాస్తూవుంటే మనస్సు దానిలోనే లీనమయిపోతుంది.

భ్రమరం ఒక కీటకాన్ని తెచ్చి తన గూటిలో ఉంచి. ఆ గూటిచుట్టూ— ధ్వని చేస్తూ తిరుగుతూవుంటే ఆ పురుగుకూడా భ్రమరంగా మారిపోతుందట! అదేవిధంగా భగవన్నామాన్ని వ్రాస్తూవుంటే మనస్సు భగవంతునిలోనే లీనమైపోతుంది. ఇలాటి అభిప్రాయంతోనే మన పెద్దలు లిఖిత జపాన్ని ప్రవేశపెట్టి దానికి ప్రాముఖ్యం ఇచ్చారు. దీనివల్ల ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు.

భగవన్నామాన్ని లిఖించడం గొప్ప తపస్సాధనవంటిది. దీర్ఘకాలానికిగాని సాధనకు సిద్ధి లభించదు అందువల్లనే రామనామాన్ని కోటిసార్లు వ్రాయాలన్నారు. దీనికి ఎంతోకాలం పడుతుంది. ఈ వ్రాతకు కూడా నియమం ఉన్నది. ఉదయాన్నే లేచి స్నానాదులు పూర్తిచేసుకుని భగవద్ధ్యాన పూర్వకంగా—ఎవ్వరూ లేనిచోట కూచుని మౌనాన్ని అవలంబించి వ్రాతను ప్రారంభించాలి. ఓపిక, తీరిక ఉన్నంతసేపూ— అంటే-ఇంచుమించు మూడు గంటలకాలం వ్రాయాలన్నమాట వ్రాసినంతసేపూ వేరే ఆలోచనగాని, ఇతరులతో మాటలాడటం కాని చెయ్యకూడదు

ఇలా చేస్తే మనస్సుకు తప్పకుండా స్థిరత్వం ఏర్పడుతుంది. దానివల్ల తగిన ఫలమూ లభిస్తుంది. ●



పెద్దకథ

విడని మబ్బుతెరలు



తాళ్లూరి భాగ్యలక్ష్మి

(గత సంచిక తరువాయి)

గతం కళ్ల ముందర తిరగ్గా..... క్లుప్తంగా తన కథ వివరించింది అన్నపూర్ణమ్మ తోడూ ... నీడా లేక .... ఒంటరిగా బ్రతుకుతున్న . తమకూ ఒక అత్తయ్య ... బావ ఉన్నారు బంధువులూ ... బాధలు పంచుకునేవారూ..... తమకూ ఉన్నారు. ఈ తలంపు మెదలగానే .. రాధ దుఃఖం కట్టలు తెగిన నదిలా పొంగ సాగింది. వెక్కివెక్కి ఏడుస్తూ ... అన్నపూర్ణమ్మ ఒడిలో వాలిపోయిందామె తాను కూడా.... ఏడుస్తూ రాధ తల నిమురసాగింది అన్నపూర్ణమ్మ.

సుధాకర్‌కు ఒక ప్రక్క దుఃఖం, ఒక ప్రక్క సంతోషంగా ఉంది. ప్రతి యువకుడు యుక్త వయస్సులో, తోడూ, నీడగా. . సహధర్మ చారిణిగా ఉండేందుకై..... ఒక కల్పనా సుందరిని వూహించు కునేటట్లుగా.... తాను కూడ వూహించుకున్నాడు. ఆ కల్పనా సుందరే . సజీవ సుందరిగా తనకు సాక్షాత్కరించింది ఆమె తన అత్తయ్య కూతురు! ఆదర్శమూర్తిగా వూహించుకున్న తన అత్తయ్య కూతురామె. అత్తయ్య! అబ్బ! ఎంత బావుందీ అనుభూతి. ఆనందంతో రెండు క్షణాలు కళ్లు మూసుకున్నాడతను. వెనువెంటనే ఎవరో వెన్నుమీద చరచినట్లుగా . ఉలిక్కి పడ్డాడు, సుధాకర్. రాధ ఇంకా ఏడుస్తూనే ఉంది అన్న పూర్ణమ్మ. ..... అనునయ వాక్యాలతో వోదారు స్తోంది తాను కూడా ఏడుస్తూ

"నాన్నా! సుధా! ఏమిటీ ఆలోచిస్తున్నావు? జరగవలసినదంతా చూడు త్వరగా" కర్తవ్యం బోధించింది అన్నపూర్ణమ్మ

"అలాగేనమ్మా!" కంగారుగా అక్కడ నుంచి వెళ్లిపోయాడు . సుధాకర్

బ్రతికినన్నాళ్లూ . బంధువులూ . తోడూ . నీడా లేక బాధలన్నీ హాలాహలంగా కడుపులోనే దాచుకున్న జానకమ్మ అదృష్ట వంతురాలు.

"కడసారిగా కంటితో చూడకపోయినా .. కాటికి సాగనంపేందుకు సమయానికి వచ్చాను. జానీ!" అంటూ బావురు మంది అన్నపూర్ణమ్మ.

శవవాహకులు తోడురాగా .. స్మశానానికి సాగారు రాధ, అన్నపూర్ణమ్మ, సుధాకర్‌లు, కడసారిగా సాగనంపేందుకు.

సుధాకర్ చితికి నిప్పు ముట్టించాడు

"జానీ! నువ్వు కోరకపోయినా . నీకో మాట ఇస్తున్నాను. నీ బిడ్డలకేం ఫర్వాలేదు రాధను నా కోడలిగా చేసుకుంటాను. కులం, గోత్రం అంటూ అడ్డుపడేవారు..... ఎవరూ .. నాకు లేరు జానీ! నా మాట తప్పకుండా నిలబెట్టు కుంటాను . భగభగ మండుతున్న చితికేసి చూస్తూ రాధను దగ్గరకు తీసుకుంది అన్నపూర్ణమ్మ.

*　　　*　　　*

"యధావిధిగా కర్మకాండంతా కొడుకుచేత చేయించింది అన్నపూర్ణమ్మ అత్త ఆదరాభి మానాలకూ, బావ అనురాగానికీ వారికి ఏలా తన కృతజ్ఞత వందచేయాలో అర్థం కాలేదు రాధకు.

"వేణు అమ్మ పోయిందని తెలిసిన దగ్గరనుంచి కంటికీ మంటికీ ఏకధారగా, ఏడుస్తున్నాడు. పిల్లాడు తల్లి ఎడబాటులేని ఆ పసి మనసు

ఈ శాశ్వత ఎడబాటుని తట్టుకోలేక పోతోంది. నిద్రలో కూడా తల్లిని పిలుస్తూ నరకం అనుభవిస్తున్నాడతను. అతని పిలుపు వినలేనంత సుదీర్ఘ దూర తీరాలకు తరలి పోయింది ఆ తల్లి ఆత్మ. ఎలాగైనా అమ్మచేత... బాబూ! వేణూ! అని పించుకోవాలని అతని ఆశ. ఆ ఆశ నిరాశే అని తెలిసినా కూడ ఏదో పిచ్చి భ్రాంతితో గుమ్మం వైపు గంటలతరబడి అలా చూస్తూ ఉండి పోతున్నాడు. అతని తీరు చూచి రాధకు భయమేయ సాగింది అతనికి పిచ్చి పట్టదుకద.... అని

కర్మకాండ అయిపోగానే గదిలో కూర్చున్న రాధ దగ్గర కొచ్చింది అన్నపూర్ణమ్మ. అత్తరాక కూడా గమనించకుండా ఆలోచిస్తూ కూర్చుండి పోయింది రాధ. ఆమె ఆలోచనలన్నీ భవిష్యత్తు మీదనే. ఇంతవరకూ అత్తా బావ మూలాన కొంతవరకు అమ్మను మరచిపోగలిగింది. ఈ రోజుతో వారు కూడా వెళ్లిపోతారు ఎలా ఎలా? ఒంటరిగా అమ్మ లేకుండా జీవించటం? ప్రతి సంఘటనా అమ్మను జ్ఞప్తికి తెచ్చేదే! ప్రతి వస్తువూ అమ్మ స్మృతి చిహ్నమే! భోజనం వేళకాగానే లీలగా 'అమ్మా రాధా! అన్నానికి రామ్మా!' అన్న పిలుపు వినిపిస్తుంది చెవులకు. అమ్మ పిలుస్తున్నదని చటుక్కునలేచి రెండడుగులు వేయగానే అమ్మ తమ కింక లేదని గుర్తుకు వచ్చి ఆక్కడే చతికిలబడుతుంది, ఏడుస్తూ అమృతాన్ని త్రావించే "అమ్మా" అన్న పిలుపుకి తామింక నోచుకోలేదు అమృతమయి అయిన అమ్మ ఒడిలో తలదాచుకోలేని అదృష్టహీనులు తాము పదే పదే అమ్మ రూపే తిరుగాడుతోంది కళ్ళ ముందర భగవాన్! ఈ బాధ నేను భరించలేను! పగవారికైనా సరే! ఈ మాతృవిహీనులయే దుస్థితి రానీకు అప్రయత్నంగా ఆ మాటలు పైకే అనేసి రెండు కాళ్ళు సందువా తలపెట్టుకుని భోరున ఏడువసాగింది రాధ

ఆమె పడుతున్న బాధ చూస్తున్న అన్నపూర్ణమ్మ, రాధ దరికొచ్చి ఆమె ప్రక్కనే చతికిలబడింది, రాధా అంటూ. రాధ ఆమె ఒడిలో వాలిపోయింది. "శే రాధా ఏడవకు! అంతా అయిపోయింది. ఇంక దుఃఖం దిగమింగుకోవటం తప్ప మనం చేయగలిగిందేమీ లేదు. అందుకనే నీకో మారు చెప్తామని వచ్చానమ్మా!" అంది రాధ తల నిమురుతూ అన్నపూర్ణమ్మ

"చెప్పత్తా! ఏం చేయమంటారు?" దీనంగా తలెత్తి అన్నపూర్ణమ్మ కళ్ళల్లోకి చూస్తూ రాధ

"చూడమ్మా! ఈ రోజుతో అన్నిబంధాలూ తీరిపోయాయి ఇక మేమిక్కడ ఎందుకూ? అందుకని ఆమె మాట పూర్తి కాకుండానే. "అత్తా! అప్పుడే మమ్మల్నిలా వదిలి వెళ్ళిపోతారా? మరి నాలుగురోజులుండండి! మిమ్మల్ని చూస్తుంటే కాస్త అమ్మను మరచి పోగలమేమో! నేనెలాగియినా తట్టుకుంటాను వేణు! వేణు అసలే జబ్బు మనిషి. వాడి మనససలే సున్నితం అతి చిన్న విషయానికే గడగడలాడిపోతాడు. మరి ఎలా తట్టుకుంటాడో ఏమో వాడు కొంచెం తేరుకునేవరకూ మీరిక్కడే ఉండాలి! నామాట కాదనకండత్తా! 'దీనంగా' ఆశగా అన్నపూర్ణమ్మ ముఖంలోకి చూస్తూ ఆమె రెండు కాళ్ళూ గట్టిగా పట్టుకుంది రాధ

"పిచ్చితల్లీ! మిమ్మల్ని వదలి మేమెక్కడికెడతామమ్మా! ఇంతేనా ఈ అత్తను అర్థం చేసుకుంది! పిచ్చిరాధా! మేమిద్దరమే వెళ్ళటం లేదు. మాతోపాటు మా కోడలు రాధ, మాఅల్లుడు వేణూ కూడ వస్తున్నారు. అర్థమయిందా!" అంది అన్నపూర్ణమ్మ నవ్వుతూ.

"అత్తా!" ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూస్తూ ఉండిపోయింది రాధ.

"సరే! సద తర్వాత ఆలోచిద్దువుగాని ముందర సామాను సర్దాలి. అంటూ ఆమెను లేవదీసి చేయి పట్టుకుని నడిపించుకుంటూ వెళ్ళిపోయింది అన్నపూర్ణమ్మ.

*   *   *

"కొద్ది సామానుతో, రెండు మూడు పెట్టెలతో, కార్లోంచి దిగింది రాధ ఆమెకంతా, అయోమయంగా ఉంది నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ అన్నపూర్ణమ్మ వెనకాలే కాంపౌండ్ వాల్ దాటి లోపల కడుగు పెట్టింది. పనిమనిషి లక్ష్మి బిందెతో నీళ్ళు తెచ్చి చెంబుతో అందించింది కాళ్ళు కడుగుకునేందుకు. మౌనంగా అన్ని వైపులా పరికించి చూస్తూ కాళ్ళు కడుక్కొంది రాధ. వేణుని, డ్రైవరూ, సుధాకర్ చెరో రెక్కా పట్టుకుని లోపలకు తీసుకొచ్చారు. సన్నగా రివటలా ఉండే వేణు తల్లి మరణంతో చిక్కి సగమయాడు అతనికి కూడ అంతా అయోమయంగా ఉంది అమ్మ పోవటమేమిటి, ఢాకరుగా పరిచయమయిన సుధాకర్ తన బావ అవటమేమిటి, తాము ఇంటికి రావటమేమిటి ఆలోచిస్తూ లోపల కొచ్చాడతను

"రా రాధా! రామ్మా! లక్ష్మీ! చిన్నమ్మగార్కి మేడ మీద గది శుభ్రం చేసి సర్దు! బాబుగార్కి కూడా అమ్మాయిగారి ప్రక్కగదే సర్దు. 'ముందు ఇల్లంతా చూపించు!' ఆజ్ఞాపించి 'రామ్మా! అంతా చూసిరా!' అంది అన్నపూర్ణమ్మ.

మౌనంగా పనిమనిషి వెంట రాజభవనంలా ఉన్న ఆ ఇంటిని చుట్టబెట్టి నెమ్మదిగా హాల్లోకి వచ్చింది రాధ

"రామ్మా! కాఫీ త్రాగి స్నానం చేయి! కాస్త విశ్రాంతి తీసుకోవచ్చు" లక్ష్మీ! స్నానానికినీళ్ళు రెడీగా ఉంచు" అంటూ రాధను డైనింగ్ హాల్లోకి తీసుకెళ్ళింది అప్పటికే టేబుల్ మీద కాఫీ టిఫిన్లు, రెడీగా ఉంచి చేతులు కట్టుకు నుల్చున్నాడు వంటమనిషి

కాఫీ, టిఫిన్లు కానిచ్చింది రాధ. ఇక "వెళ్ళి విశ్రాంతి తీసుకోవమ్మా అమ్మను మరచిపోయేందుకు ప్రయత్నించు నేనే మీ అమ్మ ననుకో బాధ పడకు, నువ్వు బాధ పడుతూంటే వేణూ మరీ బెంబేలు పడిపోతాడు. ఏం చేస్తాం చెప్పు! జాని నీకు తల్లి, నాకు ప్రియసఖి! నీకుమల్లేనే నాకూ ఈ బాధ భరించ శక్యం కాకుండా వుంది. ఏం చేయనూ?" రాధను ఓదారుస్తూ తనకూడా కన్నీరు పెట్టుకుంది అన్నపూర్ణమ్మ. ఇంతలో సుధాకర్ వచ్చాడు. అతను రాగానే అతనికి కాఫీ టిఫిన్లు అమర్చటంలో నిమగ్నమయింది అన్నపూర్ణమ్మ. తానక్కడ కూర్చుండటం బాగుండదని నెమ్మదిగా లేచి తన గదిలోకి వెళ్ళిపోయింది రాధ. తన సామానంతా అందులో సర్ది గదిని నీటుగా తయారు చేసింది లక్ష్మి. గదిలోకి రాగానే ముందుగా రాధ దృష్టి తల్లి పెట్టె మీద పడింది. అది చిన్న రేకుపెట్టె. తుప్పుపట్టి రంగంతా వెలిసిపోయి చాల వికారంగా తయారయింది. అయినా. అమ్మ పెట్టె.. అన్న అభిమానంతో దాన్ని తెచ్చుకుంది రాధ. తల్లి దాన్ని తెరువగా తానుగాని, వేణూకానీ ఎపుడూ చూడలేదు. అందుకే దాన్ని తెరచేందుకు గట్టి ప్రయత్నం చేసి సఫలీకృతురాలైంది రాధ అందులో ఒక పట్టు చీర చిన్న సొరుగులో ఏమో ఉత్తరాలూ తప్ప మరేమీ లేవు. అమ్మ అవి ఎందుకు అంత భద్రంగా దాచుకుందో అర్థం కాలేదు రాధకు.

ఆ చీర మీద పురుగులు పాకుతున్నాయి. అమ్మ అంత అభిమానంగా దాచుకున్న చీర అలా పురుగుల పాలవటం చూడలేకపోయింది. అందుకే ఆ చీర దులిపే ఉద్దేశంతో దాని మడత పూర్తిగా విప్పేసింది.

విప్పిన చీరమడతల్లోంచి ఒక పెద్ద కవరు క్రిందపడింది అమ్మకి ఎవరు రాశారో ఆ ఉత్తరం? ఆత్రంగా కవరు చింపి ఉత్తరం బయటకు లాగింది రాధ. ఉత్తరం పై భాగంలో "అనూకి" అని ఉంది. అనూ అంటే? ఒక్క క్షణం ఆలోచించి వెంటనే అత్తయ్యకు అని గ్రహించి ఆ ఉత్తరం చేతబట్టుకుని.. క్రిందకు పరుగెత్తింది రాధ. పరుగెత్తుకొస్తున్న రాధను చూచి అన్నపూర్ణమ్మ కంగారుగా ముందర కొచ్చింది, 'ఏమైయింది రాధా!' అంటూ.

"అత్తా! అమ్మ ఉత్తరం రాసింది మీకు" ఆయాసపడుతూ కవరు అందించింది రాధ.

ఆత్రంగా మడత విప్పి చదువసాగింది అన్నపూర్ణమ్మ.

"ప్రియమైన,

అనూ! నీకు నేను రాసే ఆఖరి ఉత్తరం ఇదే ననుకుంటాను ఇది నీకు అందుతుందో లేదో చెప్పలేను. అయినా రాయకుండా ఉండలేను. అందుకే రాస్తున్నాను. నీవు ఎదురుగా లేకపోయినా, ఎప్పుడూ నా కళ్ళముందరే ఉంటావు నాకు మనసులో బాధ కలిగినపుడల్లా నీతోనే చెప్పుకుంటాను, నీ వెదురుగా లేకపోయినా నేను చెప్పేదంతా నువ్వు, విని నన్ను ఓదారుస్తావని, "పిచ్చి జానీ బాధ పడకూ! అంటావని. నా ఆశ అదంతా నా భ్రమ అని తెలుసు. ఏమిటో, నా పిచ్చిగానీ నీ వెక్కడా, నే నెక్కడా? పతిసుతులతో ఆప్త ఐశ్వర్యాలతో, తులతూగుతూ చల్లగా సంసారం సాగించే నీవెక్కడ? చాలీచాలని అన్నంతో చింకి పాతలతో శరీరం దాచుకుంటూ, ఏదో ఆశ.. "ఇంకా నీవు ముందర సుఖపడతావు సుమా!" అని హెచ్చరిస్తుంటే జీవచ్ఛవంలా బ్రతికే నేనెక్కడా? పోనీలే నీవన్నా సుఖంగా ఉన్నావు? అంతే చాలు.

విడిన మబ్బు తెరలు

"ఆరోజు, అంటే.. అన్నయ్యా మమ్మల్ని బయటకు వెళ్ళగొటిన రోజన్నమాట! ఆవేళే.. ఆ ఊరు విడిచి వెళ్ళిపోయాము రెక్కలు విప్పుకుని. మీకు మా గురించి ఏ విషయమూ తెలియనంత దూరం వెళ్ళిపోయాము. అష్టకష్టాలు పడి, వారంరోజుల్లో, ఉద్యోగాలు సంపాదించుకున్నాము. గుట్టుగా కాలక్షేపం చేయసాగాము. మరిరెండేళ్ళకి నేను కడుపుతో ఉన్నాను. పురుడు టైము వచ్చేదాకా ఉద్యోగం చేస్తూనే ఉన్నాను. కానీ ఒకనాడు, హఠాత్తుగా.. నాచేత రిజైనిప్పించేశారు. ఎందుకంటే చెప్పరు. "నీకు తెలియదు జానీ! నామాట విను. అంతే నిన్నూ, బాబునీ.. నేను పోషించగలను. అంతేకాదు, ఇపుడే కాదు, నీవింకెపుడూ ఉద్యోగం చేయవద్దు చేస్తే.. నామీద ఒట్టే అని.. బలవంతాన.. చేతిలో చేయి వేయించుకున్నారు. ఆ ప్రామిసే.. నన్నింతవరకూ.. కట్టి పడేసింది. అందుకే.. నా బిడ్డలు ఆకలితో అల్లాడుతున్నా.. వంటలక్క పని చేశాను కానీ.. నా డిగ్రీ ఉపయోగించుకోలేదు. రాధను చదివించాలనుకున్నాను. మా తొలి కాన్పు ఫలితమే రాధ. చిన్నారి రాధ తప్పటడుగులు వేస్తే.. ఆనందంతో పొంగిపోయేవారు. నాన్నా.. అని.. చిలుకపలుకులు పలికితే అందలమెక్కేవారు. నేను కొంచెం తలనొప్పిగా ఉందంటే ఆఫీసు కెళ్ళకుండా.. నానా గొడవా చేసేవారు. అలాంటి నాస్వామి.. చెప్పకుండా.. మమ్మల్ని ఒదిలి.. ఏదో ఊరు క్యాంపుకి వెళ్ళారు. అపుడు వేణూని కడుపుతో ఉన్నాను. వారంరోజులు దాటిపోయింది. ఊహూ! వారి జాడలేదు. ఆఫీసు కెళ్ళి ఎంక్వయిరీ చేశాను. క్యాంపు కెళ్ళిన వారింకా తిరిగి రాలేదన్నారు. అమ్మయ్య! అనుకుని.. ఇంటికి వచ్చేశాను. కానీ.. కానీ అన్నా! నా జీవన జ్యోతి హఠాత్తుగా కొడిగటి ఆరిపోయింది. నా పసుపు కుంకుమలు గంగలో కలిశాయి. నా చిన్నారి రాధ.. ఇంకా భూమి మీద పడని.. నా రెండవ ఫలం తండ్రి లేని వారయ్యారు. క్యాంపు నుంచి వస్తూంటే హఠాత్తుగా లారీకి గుద్దుకుని.. జీపు.. చిన్నాభిన్నమయిపోయింది. అందులోని ముగ్గురు.. తోటి ఉద్యోగులతో.. సహా..నా దైవం కూడా.. ఏం. రాయను? అన్నా ఎలా రాయను? ఇపుడు ఒక్కసారిగా ..నా గుండె పగిలి చచ్చిపోతే, పోనీ..పిచ్చెక్కితే! అబ్బ! అంత అదృష్టమెక్కడ? ఈ దురదృష్ట జాతకురాలికి. ఆయన.. నా కళ్ళ ముందర పోయినా.. రాయిలా.. నేను.. నేను బాగానే ఉన్నాను అన్నా. ప్రాణంలో ప్రాణంగా ప్రేమించానే! అలాంటి నాస్వామి పోయాక.. నేనెలా.. బ్రతికానో నాకే.. తెలియటంలేదు. చిన్నారి రాధ.. నాన్న ఏడమ్మా! అంటే ఏం చెప్పను? ఒక్కక్షణమన్నా తండ్రిని వదిలి ఉండేదికాదు. ఆయన క్యాంపు కెళ్ళిన.. వారంరోజులూ.. కంటి మీద కునుకే లేదు. తండ్రి గుండెల మీద నిద్రపోతే కానీ.. దానికి నిద్ర పట్టదు. ఎలా ఈ బిడ్డను ఓదార్చటం? ఎలా ఒంటిగా బ్రతకటం? అన్నీ సమస్యలే! ఈ బిడ్డల్ని పోషించేదెలా.. ఆయన కిచ్చిన బాస తప్పేదెలా? అలా.. ఆలోచనలతోనే కాలం వెళ్ళబుచ్చసాగాను. వేణు పుట్టాడు. మేనమామ పోలికలు.. పుణికి పుచ్చుకున్నాడని.. వాడికి వేణు, అనిపేరు పెట్టాను. వేణు పుట్టగానే వాడినీ, రాధనూ, నేకిచ్చి.. నిశ్చింతగా చచ్చిపోదామనుకున్నాను. కానీ, వెంటనే.. అన్నయ్యా మాటలూ.. వాడి రూపమూ, కళ్ళముందర తిరిగింది. ఫలితం ఘోరంగా ఉంటుందని గ్రహించాను. అందుకే.. నా బిడ్డల్ని నేనే పెంచాలని నిశ్చయించుకున్నాను. ఎలాగూ తండ్రిలేని బిడ్డలయ్యారు. అలాంటి వారిని.. తల్లి కూడా లేకుండా దిక్కులేనివారిని చేసే కంటే.. ఆ బిడ్డల సుఖశాంతుల కోసం బ్రతకటే మేలని తోస్తోంది. అందుకే దృఢంగా నిశ్చయించుకున్నాను. శరీరాన్ని ఎన్నివిధాల కష్టపెట్టగలనో.. అన్నివిధాల.. కష్టపడుతున్నాను. వంటలక్కగా, ప్రయివేట్లు చెబుతూ, మిషను కుడుతూ, విస్తళ్ళు కుడుతూ.. కాలానికి కళ్ళెం వేసి.. నా బిడ్డల భవిష్యత్తుకై దృఢంగా పునాదులు వేసుకోసాగాను. వారిరెక్కలు వారికొస్తే ఇంక నేనేమయినా.. ఫర్వాలేదు. అదే నా ధ్యేయం. మీకు, రాధ కంటే ముందుగా.. ఒకొడుకు పుట్టాడని విన్నాను. వాడికి నా ఆశీస్సులు. నీకూ, అన్నయ్యకూ.. నా నమస్కారములు. ఎప్పటికైనా.. నువు నా దగ్గరకు వస్తావనీ.. జానీ! అని పిలుస్తావనీ, నీ ఒడిలో వాలి.. క్షణమయినా.. ఈ ఐహిక బంధాల నుండి.. విముక్తురాల్ని అవుదామనీ.. ఆశతో ఎదురు చూస్తాను. నా గురించి.. మీకేమీ తెలియక పోయినా.. మీ గురించి.. అన్నీ తెలుసుకుంటూనే ఉన్నాను. తప్పయితే క్షమించు.

దురదృష్ట జాతకురాలు
జాని"

అన్నయ్యా! పిచ్చి జానీ! ఇంకెక్కడ నీ అన్నయ్యా! నిన్ను వెళ్ళగొటిన నాటినుంచీ.. మనోవేదనతో.. ఏమీ తోచక.. అహోరాత్రాలూ హాస్పిటల్లోనే గడుపుతూ.. అవసరమయితే.. ఆనందాన్ని అందిస్తాయనే భ్రాంతితో విషభాండాలు సేవిస్తూ సర్వం, మరచేందుకు విశ్వప్రయత్నం చేసేవారు. ఆయన నిన్ను ప్రేమించినంతగా నన్ను కూడా ప్రేమించలేదు జానీ! పైకి ఎంత గంభీరంగా తిరిగినా అనుక్షణం.. నీరూపే ఆయన కళ్ళముందర తిరుగుతోందని బాగా తెలుసు. అందుకే.. ఓరోజు నెమ్మదిగా నీ గురించి.. మాట్లాడపోతే.. మండిపడ్డారు.

అదంతా పైపై బింకమేనని.. నాకు బాగా తెలుసు. ఎందుకో.. ఆ ఆత్మవంచన? ఆరోజే.. తన మనసులోని.. భావాలను కార్యరూపంలో పెడితే, మనమిలా దిక్కులేని వారమయేవారం కాదు. కానీ అందుకు మనం నోచుకోలేదమ్మా. సంఘానికీ పరువుప్రతిష్ఠలకూ జడిసి.. ఆపని చేయలేక పోయారు. ఇక.. నేనంటావా? నీలాగే.. ఆడదాన్ని. ఏమీ చేయలేని. నిర్భాగ్యురాన్ని. అన్ని పోగొట్టుకున్న అభాగ్యురాల్ని జానీ! అంతులేని.. త్రాగుడుతో ఆయన ఆరోగ్యం దెబ్బతింది. ఎంత చెప్పినా వినలేదు. త్రాగుడూ, జూదం ఇంకా చెప్పాలంటే వ్యభిచారం.. అన్నీ ఆయన్ను వశపరచుకున్నాయి.

'నీ తర్వాత్రాత్రే.. ఇంటికి చేరే.. ఆ బిడ్డను చూసి కుమిలి కుమిలి ఏడవటం తప్ప. ఏమీ చేయలేని అసహాయురాల్ని. పగలంతా హాస్పిటల్లో.. కష్టపడి పనిచేసి రెండు చేతులా.. సంపాదించేవారు ఇంటికి వచ్చి నోట్లకట్టలు నా ముఖాన విసిరి బయటకు వెళ్ళిపోయేవారు ఇదేనా? జానీ! నేనాయన్నుంచి ఆశించింది? మనసారా ప్రేమించింది అందుకేనా? నాకు కావలసింది డబ్బేనా? అందుకేనా ఆయన్ను పెళ్ళి చేసుకున్నదీ?

పగలంతా పనితోనూ, రాత్రిళ్ళు అవిధంగానూ. గడిపే ఆయన బాబుని కన్నెత్తి కూడ చూసేవారు కాదు వాడలా పెరుగుతూనే ఉన్నాడు. తండ్రి ఉన్నా లేని దురదృష్టవంతుడు సుధ.

ఒకరోజు. రాత్రి పన్నెండు గంటలకు వచ్చి నాలుగు మెతుకులు కతికి తిరిగి బయట కెళ్ళబోయారు. అడ్డుపడ్డాను "నీకు తెలీదు అనూ నేనిక్కడ ఉండలేను నన్ను వెళ్ళనీ అన్నారు. ఊహూ! ఈరోజు మిమ్మల్ని బయటకు వెళ్ళనీను, అన్నాను తలుపుకు అడ్డుగా నులుచుని. 'ఏమిటీ దౌర్జన్యం?' ఆయన కళ్ళు నిప్పులు కురిశాయి అంత కోపంగా ఉండగా ఆయన్నెపుడూ చూడలేదు ఒక్కక్షణం అలానే ఉండిపోయాను. మరుక్షణం మెరుపులా ఒక ఆలోచన వచ్చింది బాబుని చూపిస్తే ఆ తండ్రి హృదయం కరుగదూ! ఆ ఆలోచన రాగానే గబగబా నిద్రలో అమాయకంగా నవ్వుకుంటున్న బాబుని తీసుకొచ్చి ఆయన పాదాల దగ్గర పడుకోబెట్టాను, అడ్డంగా. ఒక్కక్షణం వాడి ముఖంలోకి చూచి. నెమ్మదిగా కాలితో పక్కకు నెట్టి బయట కెళ్ళిపోయారు

'జానీ! ఆనాడు నేను పడ్డ బాధ' అబ్బ ఎవరూ పడి ఉండరు పిచ్చినాన్న అలాగే నిద్రపోతున్నాడు సుధ నెమ్మదిగా వాడిని మంచం మీద పడుకోబెట్టి వాడి వంక చూస్తూ ఉండిపోయాను అలా అలా ఉండగానే ఒక దృఢనిశ్చయానికొచ్చాను నా ఈ చిన్నారి బాబుని ఆదర్శవంతుడుగా. పెంచాలి సుఖాలకు పొంగి బాధలకు క్రుంగే దుర్బలుడుగా ఉండకూడదు అందుకే ఆరోజునుంచీ డబ్బు కూడబెటసాగాను ఆరోజుల్లో డబ్బే నా ప్రాణం అయింది ఆయన విసిరిన ప్రతినోట్లకట్టా. ఇనప్పెట్టెలో మూలుగసాగింది. కొన్నాళ్ళకు ఆయనకు క్షయ సంప్రాప్తించింది మందు త్రాగక అలవాట్లు మానక దాన్ని మరింత ముదుర్చుకున్నారు. మంచంలోంచి లేవలేని స్థితిలో నాకు లొంగారు ఏం చేయనూ? అప్పటికి అంతా అలవికానంతగా ముదిరిపోయింది అయినా మొండి ధైర్యంతో "మదనపల్లి," ఇంకా స్థలం మార్పుకోసం ఆయన్ను పిల్చి త్రిప్పినట్లు త్రిప్పాను "ఎందుకు అనూ! నీకే పిచ్చి! నేను బ్రతుకుతాననే! పిచ్చి అనూ, నాకై నేను కావాలని ఇలాంటి పరిస్థితి తెచ్చుకున్నాను నీకి చేసిన అన్యాయానికి నాకై నేను విధించుకున్న శిక్ష ఇది ఇంకా దైవసన్నిధిలో ఇంతకంటే పెద్ద శిక్ష ఉండవచ్చు నన్ను నన్ను కోరి చేసుకుని. చాల కష్టాలు అనుభవించావు నిన్నే విధంగానూ. సుఖపెట్టలేకపోయాను. క్షమించు అనూ! జానీ.. నేను బ్రతికుంటే క్షమించమన్నానని చెప్పు. అవకాశముంటే... ఆమెతో బాంధవ్యం కలుపుకో. బాధ పడకు!" అంటూ కన్ను మూశారు. జీవచ్ఛవంలా. నేను బ్రతికున్నాను. నా బాబుని డాక్టర్ చదివించాలనుకున్నాను. అందుకు కావలసిన డబ్బు నా దగ్గర ఉంది. అనుకున్నట్లుగానే డాక్టర్ చదివించాను నా కలల ప్రకారం వాడిని తీర్చిదిద్దాను అక్కడ "డిస్పెన్సరీ" అమ్మేసి మన శ్యాంతికై. పల్లె, పట్నంకానీ ఈ ఊర్లో బాబు చేత ప్రాక్టీస్ పెట్టించాను చేతనైనంత వరకూ ఒకరికి మేలేకానీ కీడు చేసి ఎరగడు నా బాబు. బయట కాలు పెడితే నమస్కరించి చల్లగా వర్ధిల్లు బాబూ! అననివారు లేరు. అలాంటి నా సుధ యాదృచ్ఛికంగా.. మిమ్మల్ని కలుసుకోవటం జరిగింది. ఆ సంగతి నాతో ముందుగా చెప్పలేదు లేకుంటే నిన్న నిన్ను తప్పకుండా బ్రతికించుకునేదాన్ని జానీ! జానీ" అంటూ ఎదురుగా జానకమ్మ ఉన్నదనే భ్రాంతితో తన కథలోని బాధనంతా వెడలగ్రక్కుకుని. కుమిలి కుమిలి ఏడ్చింది అన్నపూర్ణమ్మ.

గుమ్మంలో నిల్చుని. అంతా విన్న సుధాకర్ గబగబా లోపలి కొచ్చాడు. అమ్మా అంటూ.

"రాధ, సుధాకర్, ఆమెను మంచం మీదకు చేర్చి ఆమెకు సపర్యలు చేయసాగారు కాసేపట్లో తేరుకున్న అన్నపూర్ణమ్మ. తనకేసి ఆత్రంగా చూస్తున్న రాధ, సుధాకర్‌ల చేతులు కలిపి సంతోషంగా కళ్ళు మూసుకుంది.

మరి రెండు నెల్లో, రాధ సుధాకర్‌ల వివాహం అతివైభవంగా జరిగింది. వాళ్ళ సంతోషం పట్టపగ్గాలు లేకుండా ఉంది. అప్పుడప్పుడే.. అనారోగ్యం నుంచి కోలుకుంటున్నా దామె.


ఒకరోజు సుధాకర్, రాధ దరికొచ్చి. 'రాధా! దీని మీద సంతకం పెట్టు.. అంటూ ఒక లెటర్ ఆమె కందించాడు.

"ఏమిటండీ అది? నా ఆస్తి అంతా మీ పేర పెట్టుకుని బలవంతంగా సంతకం చేయించుకుంటారా? ఆగండి! అత్తయ్యతో చెబుతాను." అంటూ లేవబోయిన. రాధ భుజాల మీద చేతులేసి నొక్కి కూర్చోబెట్టాడు సుధాకర్.

ఇంతలో, అన్నపూర్ణమ్మ. కాఫీ కప్పులతో, అక్కడి కొచ్చింది. "చూడమ్మా! చెప్పిన మాట వినటంలేదు' అంటూ చెప్పబోయిన. అత్త మాటలకడ్డు తగిలింది రాధ, 'అది కాదత్తయ్యా' అంటూ

"ఏది కాదు! నీ ముఖం! వాడు చెప్పినట్లు చేయి. నాకు పనుంది నేను వస్తా" అని అక్కడనుంచి వెళ్ళిపోయింది అన్నపూర్ణమ్మ

నవ్వుతూ రాధ వంక చూశాడు సుధాకర్. బుంగమూతితో అతని వంక చూస్తూ. గబగబా దాని మీద సైన్ చేసింది రాధ.



[illegible]

"అమ్మయ్య! అమ్మాయిగారి కాళ్ళకు బంధాలు పడ్డాయి. ఇదేమిటో తెలుసా? మీ రిజిగ్నేషన్.. థై.. థై.." చిన్నపిల్లాడిలా గెంతుతూ.. బయటకు పరుగెత్తాడు సుధాకర్.

"అమ్మ దొంగా!" అంటూ ఆశ్చర్యపోయిన అంతలోనే నవ్వుకుంది రాధ.

*　　*　　*

"అబ్బ! అంతలా.. ఒక్కరివే నవ్వుకోకపోతే కాస్త మాకు కూడా చెబితే నీ సొమ్మేం పోయింది? కాస్త మేం కూడా కులాసాగా నవ్వుతాం కదా!" అంటూ అక్కడే కుర్చీ దగ్గరగా లాక్కుని కూర్చున్నాడు సుధాకర్. అతని చేతిలో ఒక కవరుంది.

"ఏమిటండీ ఆ ఉత్తరం?" ఆత్రంగా.. అడుగుతున్న భార్య వంకచూస్తూ.. "చెబితే ఏమిస్తావు?" చిలిపిగా చూస్తూ అడిగాడు సుధాకర్.

"ఏముంది? మీకిచ్చేందుకు? వాడి.. అంటూ ఏదన్నా మిగిలితేనా" నెమ్మదిగా లేచివచ్చి, అతని కాలర్ సవరిస్తూ అంది రాధ.

ఒక్కక్షణం ఇద్దరూ.. అలానే ఉండిపోయారు.

"ఏమిట్రా! అసుర సంధ్యవేళ దీపం వెలిగించకుండా.. ఆ చీకట్లో కూర్చున్నారు.' లైటు వేస్తూ అడిగింది అన్నపూర్ణమ్మ.

'అబ్బే! ఏం లేదమ్మా!' తడబడుతూ లేచి నిల్చున్నాడు సుధాకర్.

"ఆ ఉత్తరమేమిటీ! నేను చూడొచ్చా?" అడిగింది అన్నపూర్ణమ్మ. అవునమ్మా! అమ్మాయి పనిచేసే వాళ్ళు తనకేమీ అభ్యంతరం లేదని రాశారు.. అని ఉత్తరం తల్లి చేతికిచ్చాడు సుధాకర్.

"అయితే ఇంకేం? ముహూర్తాలు పెట్టిద్దాం" అంటూ అక్కడ నుంచి వెళ్ళిపోయిందామె.

"ఇప్పుడు చెప్పు! ఏమిస్తావు?" లాలనగా భార్య భుజాల మీద చేతులేసి.. అడిగాడు సుధాకర్.

అతని ముఖంలోకి.. చూచి.. "మీకో..ప్రత్యేక రూపాన్ని." అంది రాధ.

"అంటే..." అర్థంకాక. అలా చూస్తూండి పోయాడు సుధాకర్.

"పాపం! ఏమీ తెలియదు కదూ!" అంది రాధ నవ్వుతూ.

"ఏమిటే..రాధా!" అర్థమయినా..అర్థంకానట్టు ముఖం పెట్టాడు సుధాకర్.

"పండంటి.. బాబు..ని.." సిగ్గుతో ముఖం రెండు చేతులతో కప్పేసుకుంది రాధ.

"అమ్మ దొంగా.." అంటూ ముందరకొరిగాడు సుధాకర్. అప్పుడే ఉదయిస్తున్న చందమామ వాళ్ళని చూచి సిగ్గుతో.. తను కూడా..మబ్బుల్లో దాక్కున్నాడు.

(అయిపోయింది) ●

ముగ్గురు మూర్ఖులు



స్థలమహాత్మ్యం

'మహేష్'

'స్థలమహాత్మ్యం' అంటూ చూడామణి చిదంబ
రంతో యేదో [illegible] చెప్పుకొందికి
'స్థలమహాత్మ్యం అనేది మానవుంలో యెదో ఒక
కాలుకో లేక [illegible] గ్రామానికో పరిమితమై ఉండి
పోలేదు మొత్తం మన దేశానికే అలాంటి
యేదో ఉన్నట్లుగా ఉంది' అంటూ చూడామణి
చెప్పడం ప్రారంభించాడు
'ఇదివరకు మహారాజులు ఏరిపాలించారు
తరువాత నవాబులు వచ్చారు ఆ తరువాత మన
దేశాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకొన్నారు అంత
వరకూ దేశ పరిపాలన అంతా, ఏకవ్యక్తి
యిష్టాయిష్టాలమీదనే, [illegible] చాలావరకు
[illegible] జరుగుతుండేది [illegible] మనకు స్వాతంత్ర్యం
వచ్చింది మనదేశంలో [illegible] రాజరికం ఉం
డదు. ప్రజాస్వామ్యం నాలుగు పాదాలా నడు
స్తుంది అని అనుకొన్నాం కాని మొట్ట మొదట్లోనే
అది భ్రమ అని తేలిపోయిందికదా! అని తన
విచారాన్ని వెలిబుచ్చాడు చూడామణి.

'మొట్టమొదట్లోనే ప్రజాస్వామ్యం వస్తుందను
కోవడం భ్రమ అని యెలాగ తేలిపోయింది?' అని
చిదంబరం ప్రశ్నించగా చూడామణి తిరిగి చెప్ప
టం ప్రారంభించాడు
'స్వాతంత్ర్యం వచ్చేసరికి మనదేశంలో కాంగ్రెసు
తప్ప చెప్పుకోదగిన బలం కలిగిన రాజకీయపక్షం
మరొకటి లేదు అందుచేత కాంగ్రెసు అభిప్రా
యమే ప్రజాభిప్రాయంగా చలామణి అవుతుండేది
మనదేశానికి ఎవరు ప్రధాని కావాలి? అనే ప్రశ్న
వచ్చినప్పుడు అధిక సంఖ్యలో రాష్ట్ర కాంగ్రెసు
సంఘాలు సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును
సూచించాయి చాలా కొద్ది రాష్ట్ర కాంగ్రెసు
సంఘాలు మాత్రం జవహర్‌లాల్ నెహ్రూ పేరును
సూచించాయి నిజంగా ప్రజాస్వామ్యమే మన
దేశంలో అమలులో ఉన్నట్లయితే అప్పుడు పటేల్
ప్రధానమంత్రి కావలసిందికదా! కాని అలాగ
జరిగిందా?
'అప్పుడు మహాత్మా మోహనదాస్ కరంచందు
గాంధీ తన వ్యక్తిగతమైన అభిప్రాయాన్ని రాష్ట్ర
కాంగ్రెసు సంఘాల అభిప్రాయానికి వ్యతిరేకంగా
దేశం మీద రుద్దలేదా? మైనారిటీ ఓట్లను
మాత్రం సంపాదించిన జవహర్‌లాల్ నెహ్రూ
ప్రధాన మంత్రి కాలేదా? తరువాత అతను ప్రజా
స్వామ్యం యొక్క ప్రశస్తిని గురించి, ఆవశ్యకతను
గురించి ప్రజల డబ్బుతో ప్రపంచం అంతా తిరిగి
ఘనమైన ఉపన్యాసాలు చేయలేదా? ప్రజలు
వాటికి చప్పట్లు కొట్టలేదా? పత్రికలు వాటిని
పొగడలేదా?' అని చూడామణి ప్రశ్నించగా దానికి
చిదంబరం యేమీ జవాబు చెప్పలేక పోయాడు.

కొంచెంసేపు అయిన తరువాత చంద్ర[illegible]
ఇలాగ అన్నాడు.

'నువ్వు చెప్పిన ప్రకారం మొట్టమొదటిసారి
జవహర్‌లాల్ నెహ్రూ ప్రజాస్వామ్య పద్ధతికి విరు
ద్ధంగానే ప్రధాని అయ్యాడు అనుకొందాం కాని
తరువాత దేశంలో యెన్నికలు జరిగాయి పార్ల
మెంటు సభ్యులు తిరిగి నెహ్రూనే ప్రధానిగా
యెన్నుకొన్నారుగదా! మంత్రివర్గం అంతా దేశాన్ని
పాలించింది కాని నెహ్రూ ఒక్కడూ మాత్రమే

ముగ్గురు మూర్ఖులు

దేశాన్ని పాలించాడా?' అని చంద్రరావు చూడామణిని ప్రశ్నించాడు.

'మొట్టమొదటిసారి యెన్నికలు జరిగేసరికి దేశంలో పరిస్థితులు చాలా మారిపోయాయి. అప్పటికే నెహ్రూ తన రాజరికాన్ని బలపరచుకొన్నాడు ఇక నెహ్రూ కాలంలో కూడా మన దేశానికి ఒక మంత్రివర్గం ఉండేదని కదా! నువ్వు అంటున్నావు.

నెహ్రూమంత్రివర్గంలో సభ్యుడిగా పనిచేసిన కీ శే. యన్ వి. గాడ్గిల్ తాను రాసిన గవర్నమెంటు ఫ్రమ్ యిన్‌సైడ్ అనే పుస్తకంలో యిలాగ అన్నాడు

'వల్లభాయ్ పటేల్ బ్రతికి ఉన్నప్పుడు నెహ్రూ అతన్ని సంప్రతిస్తుండేవాడు తరువాత మౌలానా అజాద్‌ను నెహ్రూ అప్పుడప్పుడు సంప్రతిస్తుండేవాడు. మంత్రివర్గ సమావేశాల్లో చాలామంది మంత్రులు బిస్కట్లను తినడానికి, కాఫీ త్రాగడానికి మాత్రమే తమ నోళ్లను తెరచేవారు"!

'సర్దార్ పటేల్, రాజేంద్రప్రసాద్‌వంటివాయకులు ఉన్నప్పుడు మాత్రం నెహ్రూ కొంచెం జాగ్రత్తగా ప్రవర్తించేవాడు'.

'రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ సోమనాథదేవాలయాన్ని ఆవిష్కరించడాన్ని మంత్రివర్గంలో మౌలానా అజాద్, నెహ్రూ వ్యతిరేకించారు కాని రాష్ట్రపతి పదవికి రాజీనామా అయినా చేస్తాను కాని ఉత్సవానికి వెళ్ళడం మానను' అని రాజన్ బాబు పట్టుపట్టడంతో నెహ్రూ వెనకకు తగ్గవలసి వచ్చింది

'పటేల్, పంత్, రాజేంద్రప్రసాద్‌వంటినాయకులు చనిపోయిన తరువాత నెహ్రూ మాటను యెదిరించి మంత్రివర్గంలో యెవరూ ఉండలేకపోయారు తరువాత నెహ్రూమాటకు తిరుగు అనేది లేకుండా పోయింది అప్పుడే నెహ్రూ తన రాజరికాన్నే కాకుండా తన రాజవంశాన్నే సుస్థిరం చేసికొన్నాడు'.

'మరొక ప్రజాస్వామిక దేశంలో అయితే మంత్రివర్గం రాజీనామా చేయవలసినంత తీవ్రమైన సంఘటనలు మనదేశంలో యెన్నో జరిగాయి అన్నింటిమాటా యెందుకు? ఒక్క చైనావిషయమే తీసికో.

'హిందీ చీనీ భాయ్ భాయ్' అంటూ నెహ్రూఅనేకంలో కేకలు వేశాడు. చైనా విషయంలోనూ ముఖ్యంగా టిబెట్టు విషయంలోను యెవరైనా తనకు వ్యతిరేకంగా చెబితే దాన్ని కేవలం తృణప్రాయంగా తీసివేశాడు. తరువాత చైనామన దేశంలో కొన్ని వేల చదరపుమైళ్ళ ప్రాంతాన్ని ఆక్రమించుకొంది. మనదేశానికి తాను చేయగలిగిన అపకారాన్నంతా చైనా శక్తివంచన లేకుండా చేస్తూనే ఉంది. చైనా మనదేశం మీద దండయాత్ర చేయడం నెహ్రూ విధానాల వైఫల్యాన్ని [illegible]

మంత్రి పదవికి నెహ్రూ రాజీనామా చేశారా?

నెహ్రూ రాజవంశ పరిపాలనకు చిహ్నంగా కాశ్మీర్‌లో అతని బొమ్మతో నాణేలను వేయవలసిన అవసరం యేమి వచ్చింది? నెహ్రూ గాంధీకంటే గొప్పవాడా? బోసుకంటే గొప్పవాడా? పటేల్ కంటే గొప్పవాడా? వారికి ఎవరికీ జరగని గౌరవాన్ని సామంతనాయకులందరూ కలసి నెహ్రూకు యెందుకు చేశారు?"

'ఇదంతా జరిగిన తరువాత మనదేశంలో ఉన్నది ప్రజాస్వామ్యమని అనుకోవడానికియేమైనా అవకాశం ఉందా? నెహ్రూ రాజవంశమే యిప్పుడు మనదేశాన్ని పాలిస్తుంది' అని చంద్రరావుకు జవాబు యిచ్చాడు చూడామణి

'పోనీ! నువ్వు చెప్పినట్లుగా నెహ్రూ సమయంలో ఏకవ్యక్తి పరిపాలనే జరిగిందని అనుకొందాం కాని లాల్ బహదూర్‌శాస్త్రి నెహ్రూ తరువాత అధికారం లోనికి రాలేదా? ఇందిరాగాంధికూడా యెన్నికల్లో గెలిచి ప్రధానమంత్రి అయింది. అలాంటప్పుడు నెహ్రూ రాజవంశమే మనదేశాన్ని పరిపాలిస్తుంది అని యిలాగ చెప్పగలవు?' అని చంద్రరావు మళ్ళీ ప్రశ్నించాడు

'నెహ్రూ అంత ఆకస్మికంగా చనిపోతాడని యెవరూ అనుకోలేదు అందుచేత వెంటనే యేం చేయాలో సామంత నాయకులకు తోచలేదు. కాబట్టి లాల్‌బహదూర్‌శాస్త్రిని అప్పటికి ప్రధానిగా యెన్నుకోక తప్పలేదు

'అసలు నెహ్రూ తాను బ్రతికి ఉండగానే, తన కుమార్తె ఇందిరాగాంధికి పట్టాభిషేకం చేసి ఆముచ్చటకూడా చూడాలనుకొన్నాడు నెహ్రూ సింహాసనం మీద లేకపోతే పెద్ద పెద్ద సమస్యలు రావని సామంతనాయకులు భయపడ్డారు. కాబట్టి వారు ఇందిరాగాంధి పట్టాభిషేకానికి అంగీకరించలేదు అందుచేత యువరాణి పట్టాభిషేకంగా ఆమెను కాంగ్రెసు అధ్యక్షురాలినిగా చేసి కొంత వరకు నెహ్రూ తనముచ్చటను తీర్చుకొన్నాడు.

'నెహ్రూ కుమార్తె కావడం తప్ప, ప్రధానమంత్రి కావడానికి తనకు యేవిధమైన అర్హత లేదని ఇందిరాగాంధికి బాగా తెలుసును. అందుచేతనే 'నేను నెహ్రూ కుమార్తెను మీరందరూ వాక్య విధేయులై ఉండాలి' అని ప్రజలకు జ్ఞాపకం చేయడానికి గాను ఇందిరా గాంధి అప్పుడప్పుడు 'ఇందిరానెహ్రూగాంధి' అని సంతకం చేస్తూ ఉంది.

'సమీప భవిష్యత్తులోనే ఆమె కుమారుడు రాజీవ్‌కు యువరాజ పట్టాభిషేకం వంటిది యేదైనా జరిగినా, మనం ఆశ్చర్యపోనక్కరలేదు' అని చూడామణి అన్నాడు.

ఇంతట్లోకే బాగా పొద్దుపోవడం వలన ముగ్గురు మూర్ఖులు ఉపన్యాస వరుస ప్రారంభించారు. ●

శ్రీమతి వి అహల్యాదేవి, బళ్ళారి.

ప్ర: ఏమండీ వాణిశ్రీగారు, మనతెలుగు తారలు 10 సినిమాలలో నటించేటప్పటికి లావెక్కిపోతారు అదే తారలు హిందీవాళ్ళు ఆ విధంగా లావెక్కిపోరు కారణం ఏమిటి? ఉదాహరణకు (మరపురాని కథ) మీరు ఎంతో లావుగా వున్నారు. దీనికి తగిన వ్యాయామం చేస్తున్నారా?

జ: లావు ఎక్కడంగానీ, సన్నబడడం గానీ వాళ్ళ వాళ్ళ దేహపరిస్థితి ననుసరించి వుంటుంది. ప్రయత్నం చేస్తే కాస్త లావు తగ్గేందుకు ఎన్నో మార్గాలున్నాయి భోజనం విషయంలో జాగ్రత్తవహించడం, వ్యాయామం చెయ్యడం, నిద్ర తగ్గించడం. లావు తగ్గేందుకు నేను పై మూడింటిని అనుసరిస్తున్నాను.

వి పద్మావతి, గుంటూరు

ప్ర: ప్రస్తుతం వస్తున్న సెక్సు చిత్రాల సందర్భంలో తెరమీద ముద్దుల పై మీ వ్యక్తిగత అభిప్రాయం తెలియపరుస్తారా?

జ: "తెరమీద ముద్దులు" పై నా అభిప్రాయం ఆ పరిస్థితి వచ్చినప్పుడు చెప్తానండీ, పద్మావతిగారు.

పి పెంటయ్య, సంగారెడ్డి

ప్ర: అక్కయ్యా, నీ వంటే నాకెంతో యిష్టము. ఎందుకోమరి?

జ: ఎందుకో నాకేం తెలుసు.

బద్దినాగేశ్వరరావు, బి ఎస్‌సి, అనకాపల్లి


ప్ర: వాణిశ్రీగారూ! మీవయస్సెంత? పొడవెంత? బరువెంత?

జ: మీరేం సెన్సస్ ఆఫీసరా ఏం—కొంపదీసి.

ఎస్ రజీవ్, వాల్తేరు

ప్ర: కొందరు తారలు గ్లామరస్ పాత్రలకే ఎక్కువ యిష్టపడతారు—ఎందుకంటారు?

జ: గ్లామర్ లెస్ పాత్రలను ఎవ్వరూ కోరి వరించరు. గ్లామర్+యాక్షన్ కలిసిన పాత్రలనే ప్రతివాళ్ళూ కోరకుంటారు.



కె సత్యం, బి ఎస్‌సి బి ఇ, అనంతపురం

ప్ర: వాణిశ్రీగారూ, మీరు పెళ్ళెప్పుడు చేసుకుంటారు? పెళ్ళికొడుకు ఏవిధంగా వుండాలి. అంటే చదువు ఏమాత్రం వుండాలని. అంతే?

జ: ఎప్పుడో ఒకప్పుడు చేసుకుంటాను. పెళ్ళికొడుకు ఏరంగు, ఎంత పొడవు, ఏమాత్రం లావు, ఎంత చదువు వుండాలో మిమ్మల్నే అడిగి తెలుసుకుంటా. అంతవరకు వెయిట్ చేస్తారా. బ్రదర్.

సి హెచ్ ఎ రామకృష్ణ, గుంటూరు

ప్ర: సినీ జీవితంలో మీరు నేర్చుకున్న నీతి ఏమిటండీ?

జ: "నీతి" అనేది పుట్టుకతో రావల్సిందేగాని నేర్చుకుంటే వచ్చేదా!

బచ్చు సత్యనారాయణ అండ్ పసుపులేటి రామకృష్ణ, కొత్తగూడెం

ప్ర: ఈ రోజుల్లో నిర్మించే సెక్సీ చిత్రాలకు తారలు ఎంతవరకు బాధ్యులు? ఆ చిత్రాలపై మీ అభిప్రాయం?

జ: ఆవగింజంత బాధ్యులు. ప్రేక్షక అభిప్రాయమే మాకు శ్రీరామరక్ష.

రామిసెడ్డి శ్రీనివాస్, వరంగల్.

ప్ర: నటి వైజయంతిమాల భారతీయ స్త్రీ అయివుండికూడ ఒకవివాహితుని వివాహమాడటం సాటిస్త్రీకి ద్రోహం చెయ్యడం కాదా?

జ: వరించినవాడ్నే పెళ్ళిచేసుకుని తన పవిత్రప్రేమను నిరూపించుకుంది నటి వైజయంతిమాల. "లవ్ ఈజ్ బ్లయిన్‌డ్" అని తెలియదా!

కె వాణీదేవి, తెనాలి.


ప్ర. హింది డాన్—డాన్ అంటూ పాయింవాలమయేసరికి హిందీ సినిమాకు వెళ్ళేవాళ్ళని ఏమనాలి?

జ. 'భాషా సమన్వయ' పేరు "కళా రాధన" పేరు అని తెలియచేస్తుంది.

బహుమతిపొందిన ప్రశ్న

వెంగళ్ళల చంద్రశేఖరరావు, పూనా

ప్ర: మీరు వున్నట్టుండి ఒక్కసారిగా హీరోయిన్ అయిపోయారు? ఏమిటా కిటుకు?



జ: ఇందులో కిటుకూ లేదు — గిటుకూ లేదు. అంతా "వాడి లీల".

లక్ష్మీనివాసం

డబ్బువిలువ తెలియని మనుషులు ఈనాటి ప్రపంచంలో లేరు ఉన్నా, చాలతక్కువ అటు వంటి మనుషులకి గుణపాఠం చెబుతూ ప్రేక్షకులందరికీ ఆనందాన్ని పంచియిచ్చే చిత్రం వివేక్అండ్ పద్మిని కంబయిన్స్‌వారి లక్ష్మీనివాసం.

ఒక సంపన్నుడుంటాడు అతనికి



'లక్ష్మీనివాసం'లో పద్మనాభం.

భార్య, ఇద్దరు కొడుకులు ఒక కుమార్తె వుంటారు. అతను తప్పితే కుటుంబమంతా దుబారా మనుషులే. గొప్పకోసం పెద్ద కొడుకు వేలకువేలు వెదజల్లుతుంటాడు. రెండోకొడుకు నాటకాలని ఉద్ధరించడానికి సోడాషాపు వాళ్ళని పోషించడానికి డబ్బుని వృధా చేస్తుంటాడు. కుమార్తెకి కూడా బోలెడుడబ్బు కావాలి (ఏంచేస్తుందో తెలి యదు) భార్య చీరలకి, విరాళాలకి డబ్బుని మంచినీళ్ళ ప్రాయంగా చూస్తుంది. ఇంటి పెద్ద మరో స్నేహితుని సహాయంతో వీళ్ళని బాగుచేయాలనుకుంటాడు కంపెనీ దివాలాతీసినట్టు చెబుతాడు ఆఖరిభాగ్యగా అందరికీ ఎంతో కొంత ముట్టచెపుతాడు వాళ్ళు దానితోకూడా బోగొట్టుకుని నానా కష్టాలు పడతారు ఒక సినిమాకథకి కావలసినన్నిపాట్లూ పడ్డాక పొదుపు ఉద్య మాన్ని ప్రచారంచేసే ప్రభుత్వాన్ని సమ ర్థిస్తూ—ఒకచక్కని నీతిపాఠం నేర్పుతూ కథ ముగుస్తుంది.

ఖర్చును మరీ అతిగా చూపించడంవల్ల ప్రేక్షకులకి మంచివినోదం లభిస్తుంది! పెద్దహోటల్లో హోరీహోరీ దెబ్బలాట రహస్యంగా వుండటానికి వీల్లేదు కాని ఆ సన్నివేశంవల్ల కొంతకథ, కొంత ఫిల్ము కలిసివచ్చింది. ఆదినుంచి చివరివరకు వినోదాన్ని అందించడంతో చిత్రీకరణ కృషి ఫలించింది.

రెండవ కొడుకుగా పద్మనాభం పాత్ర ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తుంది. ఆపాత్ర అంతగా రాణించడానికి కారణం అతని నటన, పాత్రకి సంబంధించిన రచన అంజలీ దేవి ఇందులో ఒక కొత్తతరహా పాత్రని చక్కగా పోషించింది. యస్. వి. రంగా రావు, నాగయ్య, శోభన్‌బాబు, కృష్ణ, రామ్మోహన్, భారతి, వాణిశ్రీ విజయలలిత తదితర ముఖ్యపాత్రలని పాత్రోచితంగా నటించి చిత్రాన్ని రక్తి కట్టించారు.

అరుద్ర రచన, కె. వి. మహాదేవన్ సంగీతం ప్రత్యేక ఆకర్షణలు. పాటలన్నీ ఇంపుగావున్నాయి. వి. మధుసూదనరావు దర్శ కత్వంలో కథ పకడ్బందీగాను రసవత్తరం గాను సాగిన ఈచిత్రానికి నిర్మాత గోవింద రాజన్, సహనిర్మాత టి. వి. యస్. శాస్త్రి.

—సీకరాజు.

సినిమా

నిదానం, సహనం మూర్తీభవించిన తోట కృష్ణమూర్తి చాలకాలం తర్వాత చిత్ర నిర్మాణానికి పూనుకున్నారని తెలిసి వాహిని రికార్డింగ్ థియేటరు కెళ్ళాను ముఖ ద్వారంవద్ద నిల్చున్న కృష్ణ మూర్తి సాద రంగా ఆహ్వానించి తమ మొదటిపాట రికార్డింగ్ సుశీలపాడగా సౌండ్ ఇంజనీరు వి శివరాం రికార్డు చేసారనిచెప్తూ షూటింగు జూన్ మాసంలో ప్రారంభ మవుతుందని వ్యక్తపర్చారు తోట కృష్ణ మూర్తి మీకేమీ కొత్తగాదు 'నిత్యకళ్యాణం



'భాగ్యచక్రం'లో బి. సరోజాదేవి.

పచ్చతోరణం' లాంటి విజ్ఞానాత్మకమైన చిత్రాన్ని ప్రేక్షకులకి అందించిన నిర్మాత. ఈ సంస్థకు దేవానంద్ పిక్చర్స్ అని పేరు పెట్టారు. సంగీతాన్ని కోదండపాణికి అప్పగించారు. ఆర్టును కృష్ణ పరిశీ లిస్తారు. దర్శకత్వాన్ని బి. వి. ప్రసాద్ నిర్వహిస్తారు. ఈకొత్త చిత్రంలో హర నాథ్, గుమ్మడి, చలం. రాజశ్రీ, సూర్య కాంతం ముఖ్యభూమికల్ని ధరిస్తున్నారు. మరియొక ప్రముఖపాత్రను శోభన్‌బాబు పోషించవచ్చు. పూజరోజు జరిగిన పాట లోని పల్లవిని మీరు చవిచూస్తారా!

'వాలు గుకన్నులు నీ పైన
నా కనులు మనసు నీపైన'.

అని ప్రారంభమయ్యే యీ పాటను శ్రీమతి సుశీల కోదండపాణి నిర్దేశకత్వంలో కమ్మగా పాడింది. ఈ చిత్రానికి రామసూరి సహకార దర్శకులుగా వుంటున్నారు.

సమస్యాత్మకమైన సాంఘికం

'పావకోసం' చిత్రాన్ని నిర్మించిన రామానాయుడు 'దేశంకోసం' అనెడి సమస్యాత్మకమయిన సాంఘికాన్ని జులై 5వ ప్రారంభిస్తున్నట్లు, ఆరుద్ర వ్రాసిన యీ కథను బి. వి. ఆర్. శేషగిరిరావు డైరెక్టు చెయ్యనున్నట్లు యిది సెప్టెంబరుకు విడుదలచేసి, వుత్తేజపూరితమయిన



'చుట్టరికాలు'లో విజయశ్రీ.

శృంగార కావ్యానుగుణ్యంగా వుండే ఒక జానపద చిత్రాన్ని నిర్మించ నిశ్చయించినట్లు వెల్లడించారు. సంగీత దర్శకుడు ఎం. ఎస్. విశ్వనాథన్ అసాధారణ ప్రజ్ఞావంతుడని ప్రశంసిస్తూ, వాళ్ళు నిమిషాల్లో తమిళ 'పావకోసం' చిత్రానికి యెలా ట్యూన్ తయారుచేసారో వివరించారు. అందుకే ముమ్ముందు తాను నిర్మించనున్న చిత్రాలకు విశ్వనాథన్‌చేతనే మ్యూజిక్ యిప్పించదల్చినట్లు చెప్పారు.

* * *

పరిచయం:



రూపశిల్పి పీ్రరాజు

1947 లో సినిమా పరిశ్రమకు క్షౌరకారుగా పరిచయమయిన టి. పీ్రరాజుకు మేకప్ ఆర్టిస్టు మంగయ్యతో పరిచయం అయింది. ఆయన వద్ద రూపకల్పనలో గట్టి శిక్షణ పొందాడు. మంగయ్య చనిపోయిన తర్వాత పీతాంబరానికి అసిస్టెంటుగా చేరాడు పీ్రరాజు. తాను చేపట్టిన వృత్తిపై ఏకాగ్ర దృష్టిని సారించి, "పల్లెటూరు" చిత్రం ద్వారా చీఫ్ మేకప్‌మన్ అయ్యాడు. అప్పటి నుండి యిప్పటి వరకు పరిశ్రమలోని ప్రముఖ నటీనటులకు రూపాలంకరణ చేస్తూ, పల్వురి ప్రశంసలకు పాత్రుడయ్యాడు. ఇతనిలోని ఓర్పును, వృత్తిపై శ్రద్ధను పరిశీలించిన శ్రీమతి షావుకారు జానకి పీ్రరాజుచే ప్రత్యేకమయిన మేకప్ గదిని కట్టించింది.

శ్రీ కాంతారావు, రాజనాలలు తనకు గురువు, దైవము, మాతాపితలు అని పీ్రరాజు రోజుకొకసారయిన అనడం అలవాటు. ఇతనిచే ప్రస్తుతం "రాజయోగం" చిత్రాన్ని నిర్మించడానికి పూనుకున్నది కూడ కాంతారావు, రాజనాలగార్లే.

మంచిగా మెలుగుతూ, వృత్తిపై పరిపూర్ణ నమ్మకం కల్గి, ప్రతిపాత్రకు సముచితమయిన రూపకల్పన చేస్తూ సెభాష్ అనిపించుకునే పీ్రరాజు నిర్మాతగా యేమాత్రం నిలబడగలరో "రాజయోగం" చిత్రమే నిర్ణయిస్తుంది!

సినిమా

చలపతిరావు సమకూర్చిన తియ్యటి సంగీతానికి, దాశరథి రచించిన సాహిత్యం సమవుజ్జీ అయితే, ఎల్. ఆర్. ఈశ్వరి తన శ్రావ్యమయిన కంఠంతో సంగీత, సాహిత్యాల ఔచిత్యాన్ని యినుమడింప చేసేవిధంగా పాడిన.

'సన్నజాజి కొమ్మకింద
నిన్నుకోరే బొమ్మవుంది
నిన్నే నిన్నే కోరింది
రారాయిలా బలేమజా'

పాట రసికుల మనస్సుల్ని మజాలో గజిబిజి చేసేస్తుంది. ఈపాటను జూన్ 28 న విడుదలకానున్న జనరంజని పిక్చర్స్ 'చల్లనినీడ'లో వినబోతున్నారుగా! శ్రీయుతులు సుబ్బయ్యచౌదరి, చలపతిరావు నిర్మించిన యీచిత్రాన్ని తాతినేని రామారావు డైరెక్టుచేశారు. ఆంధ్రాలో రాయల్ ఫిలింస్ విడుదల చేస్తున్నారు.

* *

అపురూపమైన పాత్ర

త్యాగరాజు చండశాసనుడు. అతనికి ఒక అబ్బాయి, అమ్మాయి వుంటారు. అబ్బాయి జి. వి. జి. కృష్ణ; అమ్మాయి వాణిశ్రీ. శ్రీశైలం ప్రాజెక్టులో కూలీగా పని చేస్తుంటాడు అబ్బాయి. తన అన్నయ్యకు ప్రతిరోజు కారియర్ తీసుకెళ్తూ వుంటుంది వాణిశ్రీ. అక్కడ ఇంజనీరుగా పనిచేసే శోభన్‌బాబును వాణిశ్రీ చూస్తుంది. మొదటి చూపులోనే యిద్దరి మనస్సులు కలుసుకుంటాయి. ఈ యీడు-జోడును చూచి అపూర్వ కాంట్రాక్టరుగావుండే పి. జె. శర్మ, మరియొక పెద్దమనిషిగా చెలామణి అయ్యే కృష్ణారెడ్డి వాణిశ్రీపై నీలాపనిందలువేసి త్యాగరాజును రెచ్చగొడ్తారు. తన కూతురిపై యిలాంటి అపనింద వేసినందుకు త్యాగరాజు కళ్ళు ఎర్రచేసి గొడ్డలి తీసుకుని బయల్దేరుతాడు. ఎక్కడికి? దేనికి అనేటి ప్రశ్నలకు వాహిని పిక్చర్స్ "బంగారు పంజరం"లో సమాధానాలు దొరుకుతాయి. మీ ఎదుట వుంటుంది 'బంగారు పంజరం'. హృద్యంగమంగా చిత్రీకరిస్తున్నారు బి. ఎన్. రెడ్డి. ఆర్టును శేఖర్, కెమరాను మణి. సంగీతాన్ని రాజేశ్వరరావు, సాహిత్యాన్ని దేవులపల్లి కృష్ణశాస్త్రి నిర్వహిస్తున్న యీ చిత్రంయొక్క సంభాషణలను పాలగుమ్మి పద్మరాజు వ్రాసారు. ఈ చిత్రంలో వాణిశ్రీ ధరిస్తున్న పాత్ర ప్రేక్షకుల సానుభూతిని పొందగల అపురూపమయినపాత్రఅని రెడ్డిగారునిర్వచించారు.

* * *

రామారావుకు భారతికి పెళ్ళిచెయ్యాలని నిశ్చయిస్తారు సూర్యకాంతం, రమణారెడ్డి, రావికొండలరావులు. కాని రామారావుకు పెళ్ళంటే అయిష్టం. పెళ్ళిపందిరి రెడీగా వుంటుంది. పౌరోహితుడు మంత్రాలను ప్రారంభించి 'వరుడు రావాలి' అని పిలుస్తాడు. శ్రీ రామారావును యీడ్చుకుని వస్తారు పెళ్ళిపీటలపైకి. పాపం పసివాడు, ఏంచేస్తాడు...అమ్మో బాబోయ్ వద్దంటే వద్దు అని గోలపెడ్తాడు. ఓరి భగవంతుడా నేనేమి అన్యాయం చేసేనురా అంటూ అన్ని దేవతలను పిలుస్తుంటాడు. దర్శకుడు టి. వి. శ్రీనివాస్ 'కట్' అన్నారు. ఈ తమాషా సన్నివేశం విశాల్ కంబైన్స్ నిర్మిస్తున్న 'నిన్నే పెండ్లాడుతా' లో చూడగలరు మీరు. తన కుమారుడికి తండ్రి విఠలాచార్య, గురువు విశ్వనాథం దగ్గరేవుండి షాట్‌ను శుభంగా వుండే విధాన్ని నేర్పిస్తున్నారు. విజయ కృష్ణమూర్తి నిర్మిస్తున్న వీనులవిందయిన



'అత్తగారు—కొత్తకోడలు'లో హరనాథ్, జయంతి.



'బాంధవ్యాలు'లో లక్ష్మి.

సంగీతానికి నారాయణరెడ్డి నారికేళ పాకం లాంటి కవిత్వాన్ని కురిపించారు. వేణు తన అనుభవసారాన్ని కెమెరాను కదిపించడంలో ప్రదర్శిస్తూ, 'నిన్నే పెండ్లాడుతా' చిత్రాన్ని కన్నుల పండువు చేస్తున్నారు. జ్యోతి ఫిలింస్ ద్వారా ఆగస్టులో విడుదల కాగల యీ చిత్రం ఒకసంపూర్ణ హాస్య చిత్రం.

మురిపించే చిలిపి చేష్టలు

ప్రముఖ హాస్యనటుడు పద్మనాభంకు సంగీతమన్నా, సాహిత్యమన్నా, నాట్యమన్నా చాలాయిష్టం. అందుకే స్థాపించాడు అఖిలభారత సంగీత, సాహిత్యనృత్య అకాడమీ. అతని స్నేహితుడే శోభన్ బాబు. పద్మనాభం దగ్గర సంగీతాన్ని, నృత్యాన్ని నేర్చుకోవాలని వస్తుంది గీతాంజలి. వీరి ముగ్గురి చిలిపిచేష్టలు మనల్ని మురిపించి తీరుతాయి. చిన్నిబ్రదర్స్ నిర్మిస్తున్న 'కుంకుమ బరిణె'లో యిలాంటి హాస్య సంఘటనలు ఒకటారెండా వ్రాయడానికి, తినబోతూ రుచెందుకు ? శ్రీమతి అంజలీదేవి, కాంతారావు ఒక జంటగాను, రాజశ్రీ, శోభన్‌లు మరియొక జంటగాను కనపడే యీ చిత్రంలో గుమ్మడి గెస్టుగా నటిస్తున్నారు. చిత్రంలోని ముఖ్య భూమికను ఎస్. వి. రంగారావు ధరిస్తున్నారు. ఆదినారాయణరావు సంగీతం అందిస్తున్నారు.

ఇద్దరే హాస్యాగ్రణులు నిర్వహిస్తున్నారు. వేదాంతం రాఘవయ్య దర్శకత్వంలో యీ పౌరాణికం సర్వాంగ సుందరంగా నిర్మిత మౌతుంది. సహాయ పాత్రలను రాజనాల, విజయలలితలు పోషిస్తున్నారు.

*   *   *

విధర్భకు యువరాజు రామకృష్ణ విధి వశాత్తు కిలారి చేతిలో చిక్కుకుంటాడు. సమయానికి వచ్చి ఆదుకుంటాడు కాంతారావు. బయటపడ్డ రామకృష్ణ వస్తుంటే మార్గమధ్యంలో గీతాంజలిని యెవరో దుర్మార్గులు బలాత్కరించడాన్నిచూచి ఆమెను రక్షిస్తాడు. ఆ సమయానికే పిడుగు పడుతుంది. వర్షం ధారాపాతంగా కురుస్తుంది. ఇంత చీకటిలో యేమి చేసేందుకు తోచక, ప్రక్కనేవున్న పాడుపడ్డ గుహలోకి వెళ్తారు గీతాంజలి, రామకృష్ణలు. వాన కురుస్తుంటే యువహృదయాల్లో చలి, వేడి రెండూ జగడం వెయ్యడం ప్రారంభిస్తాయి. అప్పుడు తమకు తెలియకుండానే యేదో తియ్యటిపాటలో యిద్దరూ లీన మౌతారు. ఆపాటను విని మీరూ అలా అవుతారేమో! పాటను వ్రాసింది రాజశ్రీ.

సినివార్తా

పాడింది జానకి, శ్రీనివాస్‌లు. సంగీతాన్ని విప్పించింది సత్యం.

'ఈ సమయం ఏమిటి ఈ మైకం' అని గీతాంజలి ప్రారంభిస్తే 'కురిసేవానలో ఒకవింతవేడి దాగివుంది' అని రామకృష్ణ ఆమెను మోహనరూపాన్ని తన బాహు బంధాల్లో యిముడ్చుకుంటాడు. ఈరసవత్తరమయిన సన్నివేశంలో గీతాంజలి, రామకృష్ణ అగుపర్చిన హావభావాన్ని దర్శకులు సుబ్బరామదాస్ సహజంగా చిత్రీకరించారు. వీరాజా నిర్మిస్తున్న యీచిత్రంలో కాంతారావు, రాజనాల, రామకృష్ణ, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, బాలకృష్ణ, రాజశ్రీ, మీనాకుమారి, పుష్పకుమారి, మోహన ముఖ్యపాత్రలను పోషించారు.

స్వంతగొంతుతో పాట

ప్రముఖ హాస్యనటుడు రేలంగి మంచి గాయకుడుకూడ. ఇంతకుముందు యెన్నో చిత్రాల్లో పాడివున్నారు. కాని



'బంగారుపిచుకలు' లో నాగేశ్వరరావు, విజయనిర్మల.

మీకు తెలుసా?

ప్రముఖ దర్శక, నిర్మాత విఠలాచార్యకు హార్లిక్స్ త్రాగడం అలవాటు.

మేకప్ వీరాజా ఒకప్పుడు టైలర్‌గా వుండేవాడు.

క్యారెక్టరు నటుడు ధూళిపాళకు కారును స్వతంగా డ్రైవ్ చెయ్యడం అలవాటు.

నటి వాణిశ్రీకి గుర్రపుస్వారీలో మంచి ప్రవీణ్యం వుంది!

నటుడు శ్రీ టి ఎల్ కాంతారావుకు తీరిక దొరికినప్పుడల్లా తన భార్యా, బిడ్డలతో షికారువెళ్ళడం సరదా.

ప్రముఖ నటి శ్రీమతి జమునా రమణారావు ప్రతిఏటా మొదటి తారీఖున షూటింగుల్లో పాల్గొనరు. ఆరోజున ఆమె ఏడుకొండల స్వామిని సేవించడానికై తిరుపతికి వెళ్ళడం అలవాటు.

దర్శకుడు కె సుబ్బరామదాస్ బాగా పాడగలరు.

ప్రసిద్ధ నేపధ్యగాయకుడు పి. బి. శ్రీనివాస్ కారు వెంట పుస్తకాలుంటాయి.

మనకు జ్ఞాపకం లేకపోవచ్చు. అందుకే రేలంగి మరలా తన గొంతుతో ఒక కమ్మటిపాటను పాడుతున్నారు. ఎందులో తెలుసా? ఇంకెందులో, మరియొక ప్రముఖ హాస్యనటుడయిన పద్మనాభం నిర్మిస్తున్న 'శ్రీరామకథ' చిత్రంలో సూర్యకాంతంతో సరసలాడే యీపాటను అప్పలాచార్య వ్రాశారు. ఏమి వ్రాశారు?

రేలంగి :

దారూ, దారూ, నా బంగారు దారూ!
బంతివిలే మరు దంతివిలే
గిలిగింతల చామంతివిలే

సూర్యకాంతం :

నాధా, నాధా, నా బంగారునాధా!
ఏలగదా యీ వేళగదా
నా మోజుల రాజువు నీవేకదా.

పై సన్నివేశాన్ని దర్శకుడు పద్మనాభం చక్కగా చిత్రించారు.

ప్రేక్షకుల సానుభూతిని పొందే పాత్ర

గుమ్మడి కూతురు జయంతి. కానీ తన కూతురు ఆమె ప్రేమించిన వాడ్నే పరిణయమాడిందనే కోపంతో ఆమెకు దూరంగా వుంటాడు. జయంతి వితంతువయిన తర్వాత, ఆమెవద్ద వుండే ధనకనక, వస్తు, వాహనాల్ని తనవరం చేసుకోవాలని కుమార్తెను వెతుక్కుంటూ వచ్చి దస్తావేజాపై సంతకం తీసుకుంటాడు గుమ్మడి. జయంతి తననాన్నను అడగవలసిన వాళ్ళ అడిగి మరీ పంపిస్తుంది. ఈ హృదయాన్ని కదిలించే సన్నివేశాన్ని దర్శకుడు పేకేటి శివరాం చిత్రించిన విధానం ప్రేక్షకుల కంట తడి పెట్టించి జయంతి పాత్రపై సానుభూతిని కురిపిస్తుంది. శ్రీ తోట సుబ్బారావు నిర్మిస్తున్న 'చుట్టరికాలు' చిత్రం జూన్ 21న జ్యోతిఫిలింస్ ద్వారా ఆంధ్రాలో విడుదలౌతుంది. ముఖ్యపాత్రలను జగ్గయ్య,




'చల్లని నీడ'లో హరనాథ్, జమున.

జయంతి, గుమ్మడి, శోభన్‌బాబు, రేలంగి, లక్ష్మి, అల్లు రామలింగయ్య, బాలకృష్ణ, రమాప్రభ పోషించారు. ఘంటసాల సంగీతాన్ని, చిట్టిబాబు కెమెరాను నిర్వహించారు.

* * *

'పంతాలు పట్టింపులు' చిత్రంలో వాణిశ్రీ, గీతాంజలి, గుమ్మడి ప్రదర్శించిన నటనను మెచ్చుకుంటూ దర్శకుడు తిలక్ ఆఖరిరోజు షూటింగులో వాళ్లను అభినందిస్తూ తన చిత్రంలోని విచిత్రమయిన సన్నివేశాలను వివరించారు. ఏమిటీ విశేషాలు, ఏమిటి పంతాలు అని మీకూ తెలుసుకోవాలని వుందిగా? అయితే సావధానంగా పరిశీలించండి.

తెలుగుదేశంలో వినోద, విజ్ఞానాలను అందచేసే సాధనం సినిమాలు, నాటకాలు మాత్రమే కాదు—దొమ్మరాటలు అని నిరూపించింది ఈ చిత్రం. ఆ దొమ్మరి వాళ్లలో నిండి, నిబిడీకృతమై వున్న పిచ్చి నిజాయితీని వాణిశ్రీ, గీతాంజలి పాత్రల ద్వారా దర్శకుడు ప్రతిబింబింప చేశారు. కాళ్ళే కదుపులోపే వాళ్ళ గారడీ చేస్తారు.



ఉండే గుండెలతోనే ప్రేక్షకులకు వినోదపు విందును అందజేస్తారు.

నిజానికి యీ దేశదిమ్మరులు మన సమాజంలో యింకా అట్టడుగునే వున్నారు. వీరికి విమోచనంలేదా? లేక వీరికి సుఖమయ జీవితం లభ్యమౌతుందా అనేది సమస్యను ఆధారంగా చేసుకుని శంభూ ఫిలింస్ 'పంతాలు—పట్టింపులు' చిత్రాన్ని నిర్మించారు.

ప్రేక్షకులకు కొత్తదనాన్ని చూపెట్టాలనే తలంపుతో రచయిత పినిసెట్టి, కవులు శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, పెండ్యాల, లక్ష్మణ్ గోరే, ఎ. కె. శేఖర్ సత్యం, చౌదరి యీ దృశ్యకావ్యాన్ని రూపొందించడానికి సహాయపడి, యీ

సినిమా

చిత్రాన్ని ప్రేక్షక జనరంజకంగా వుండే విధంగా దర్శకుడు తిలక్—గుమ్మడి శోభన్, వాణిశ్రీ, గీతాంజలి, రమణారెడ్డి, పెరుమాళ్ళు; వల్లం నరసింహారావు, ప్రసాద్, రమాప్రభ, ఛాయాదేవి, లీలాగాంధి, లక్ష్మీకాంతం మొదలగువారు సహజంగా నటింప చేసి ఆ పాత్రలను ప్రేక్షకులకు ప్రతిభావంతంగా పరిచయం చేసారు.

చిత్రంలోని కిటుకు

కృష్ణకుమారిని సునందిని సెట్టులో కలిసాను. ఆరోజు ఆమె సర్వలక్షణ సమన్విత అయిన రాకుమార్తె వేషంలో



'అమాయకుడు'లో జమున, కృష్ణ.

హుషారుగా, కూనిరాగాలు పాడుకుంటూ వుండే సమయంలో రాజసం వుట్టిపడే దుస్తుల్లో కాంతారావు ప్రత్యక్షమయ్యాడు, తన నాయకుడ్ని ఆనందానురాగాలలో తృప్తి పర్చాలని అతని చేరువకు పోతుంది. కానీ, అతడేమో శిల్పం కొట్టిన రాయిలాగ నిలబడివుంటాడు, ఏమిటీ, యీ మౌనం, నన్ను పెళ్ళిచేసుకోరా, నేను చేసిన అపరాధమేమిటి అని కాంతారావును గుచ్చిగుచ్చి అడుగుతుంది. కడకు కన్నీరు ధారాప్రవాహంగా కృష్ణకుమారికి రాసాగిందేగానీ కాంతారావు అసలు విషయం బయటపెట్టడు. 'ఇదేమిటండీ విఠలాచార్య గారూ, నిన్న సెట్టుకు వచ్చినప్పుడు నాయకీ, నాయకులు ప్రేమపాఠాలు చెప్పుకుంటూ మైమరచిపోయారు. మరి యీరోజు యిలా ఖిన్న మనస్కులై వున్నారే'మని ప్రశ్నించాము. 'అదేనండి యీ చిత్రంలోని కిటుకు. నాయకుడు కాంతారావు మండనాకరాజుచే శపించబడ్డాడు. ఆ శాపం ఎలా, ఎందుకు కాంతారావుపై ప్రయోగించబడిందనే అంశాన్ని చెప్తే సస్పెన్సు ఉండదు, అందుకే...' అని విఠలాచార్య ముగించారు.

శ్రీ పి. మల్లికార్జునరావు నిర్మిస్తున్న యీ చిత్రంలో వేణు కెమెరా నిర్వహించాడు. కోదండపాణి సంగీతం నిర్వహిస్తున్న యీ చిత్రాన్ని విఠలాచార్య డైరెక్టు చేస్తున్నారు.

—శ్రీనివాస్

సినిమా డైరీ

- సాయిరాబాను, దిలీప్‌కుమార్లు నటించిన సన్నివేశాలను దర్శకుడు ఏ. భీమ్‌సింగ్ "పాలాడన్ ముత్తు" (తమిళం) హిందీ చిత్రానికిగాను ప్రసాద్ స్టూడియోలో చిత్రీకరించారు.
- ఎం. ఎస్. ఆర్. ప్రొడక్షన్స్ అధినేత మున్నూరి శేషగిరిరావు జావర్ సీతారామన్ కథను కొన్నారు. సముద్రాల జూనియర్‌చే సంభాషణలు వ్రాయిస్తున్నారు.
- "ముద్దుపాప" నిర్మాతలు కె. ఎస్. గోపాలకృష్ణన్ దర్శకత్వంలో సావిత్రి, రామారావు నాయకీ, నాయకులుగా ఒక తెలుగు చిత్రాన్ని నిర్మిస్తున్నారు.
- టైగర్ ప్రొడక్షన్స్ నిర్మాతలు పహిల్వాన్ కాంతారావు, హుస్సేన్‌లు యీసారి కూడ ఒక క్రయిం చిత్రాన్ని "అసాధ్యుడు" యూనిట్‌తోనే జూలై నుండి ప్రారంభిస్తారు.
- విజయభట్ మూవీస్ నిర్మించే సాంఘికానికి పాలగుమ్మి పద్మరాజు రచన సాగిస్తున్నారు. వాణిశ్రీ, నాగేశ్వరరావులు నాయకీ, నాయకులుగ నటిస్తున్నారు. శ్రీయుతులు భట్, ఏకాంబరేశ్వరరావులు నిర్మిస్తున్న యీ చిత్రానికి తాతినేని రామారావు దర్శకులు.
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బంగారు నంది నందుకున్న చక్రవర్తి చిత్ర "సుడిగుండాలు" జూన్ 28న ఆంధ్రాలో శ్రీఫిలింస్ ద్వారా విడుదలవుతుంది.
- సూళ్ళూరుపేటలో ప్రకృతి నాటక కళాపరిషత్తుకు అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేసారు.
- మద్రాసులోని విజయ స్టూడియోలో పినప్ పిక్చర్స్ "సతి" హిందీ చిత్రం షూటింగులో రాజేంద్రకుమార్, వైజయంతిమాల, సిమి పాల్గొన్న దృశ్యాలను శ్రీధర్ డైరెక్టు చేసారు.
- పినస్ సంస్థ నిర్మించిన "లక్ష్మీనివాసం" జూన్ 7న ఆంధ్రాలో నవయుగా ద్వారా విడుదలవుతుంది.
- జనరంజని పిక్చర్స్ "చల్లనినీడ" జూన్ 28న రాయల్ ఫిలింస్ ద్వారా విడుదలౌతుంది.
- శ్రీదేవి కంబైన్స్ "చుట్టరికాలు" జూన్ 21న జ్యోతి ఫిలింస్ ద్వారా విడుదలౌతుంది.
- కల్పనాచిత్ర "అత్తగారు—కొత్తకోడలు" జూన్ 14న పూర్ణా పిక్చర్సు ద్వారా విడుదలౌతుంది.
- ప్రముఖ నటుడు రాజకపూర్ నిర్మించే కొత్త చిత్రంలో వారి కుమారుడు [illegible] నాయకుడిగా నటిస్తున్నాడు.
- ఢిల్లీలోని విశ్వ సంస్కృత విద్యాలయం వారు ప్రముఖ నటుడు శ్రీ కొంగర జగ్గయ్య బహుముఖ ప్రజ్ఞాప్రాభవానికి మెచ్చి "కళా వాచస్పతి" బిరుదాన్ని యిచ్చి సత్కరించారు.
- నటి వాణిశ్రీకి 102 డిగ్రీల జ్వరం వున్నా, ఖాతరు చెయ్యకుండా దేవర్ ఫిలింస్‌లోను, వాహిని పిక్చర్స్ షూటింగుల్లోను పాల్గొనడం మూలంగా జ్వరం యెక్కువై గత నాల్గురోజులుగా షూటింగుల్లో పాల్గొనలేని పరిస్థితిలో పడింది.

పుస్తకాలు

Tradition and Modernity in Telugu and Urdu Literature

సంపాదకులు: ఎస్. శిన్నయ్య, అలమ్ ఖుంద్‌మిరి. ప్రచురణ: Indian Committee for cultural Freedom, Hyderabad, Chapter, 3-4-537, Narayanguda, Hyderabad-27. ధర: రూపాయిన్నర.

భారత సంస్కృతీ స్వాతంత్ర్య సంఘం—హైదరాబాదు శాఖవారు సమర్పించిన, పదిమంది రచయితల విమర్శనాత్మక వ్యాసముల ఆంగ్ల సంకలనం, ఈ పుస్తకం. రచయితలు పదిమందీ ఆయారంగాల్లో విఖ్యాతులు. ఆరుగురు తెనుగు సాహితీ రీతులను గురించీ, నలుగురు ఉర్దూ సాహిత్య రీతులను గురించీ చర్చించారు. అందరి రచనల్లోనూ నిర్భీకతా, జిజ్ఞాస, భావుకతా స్పష్టంగా కనిపించడం ముదావహం. కాని సాహిత్యాన్ని గూర్చి ప్రామాణికములని కొన్ని క్రొత్త సిద్ధాంతములు చేయబూనడం అల్పానుభవాన్ని మాత్రమే సూచిస్తుంది. తమ ముందుమాటలో, సంపాదకులలో ఒకరైన శిన్నయ్యగారు "సంప్రదాయవాదులు, సమకాలీన సాహిత్యాన్ని నీతిరహితమైనదిగా పతనోన్ముఖమైనదిగా భావిస్తా"రని, కనుపించని సంప్రదాయవాదుల మీద ధ్వజమెత్తి, మనుస్మృతిలో చెప్పిన వర్ణవ్యవస్థ, స్త్రీ బాల్యవివాహాలు, బహుభార్యాత్వం, పురుషార్థాలు ఇప్పుడు ఆచరణీయాలా అని ప్రశ్నిస్తున్నారు. రచయిత నిశ్చితమైన అభిప్రాయములు కలవాడుగా ఉండాలని సెలవిచ్చి, మళ్లీ, "పిడివాదమూ, ఒకదానికి అంటిపెట్టుకుని వుండడమూ బాధ్యతా రాహిత్యాన్ని సూచిస్తుంది." అంటారు. రచయితకు స్వాతంత్ర్యం, స్వేచ్ఛ వుండాలంటారు వారు. కాని ఆ స్వేచ్ఛకుగల పరిమితి ఏమిటో శ్రీ శిన్నయ్య గుర్తించినట్లు లేదు. వారి దృష్టిలో ప్రాచీనాంధ్ర సాహిత్యం, సంస్కృత ప్రభావజనితం. ఆధునికాంధ్ర సాహిత్యం, పాశ్చాత్య ప్రభావ జనితం. అంతే కాదు, ఆధునిక ఆంధ్ర ఉర్దూ సాహిత్యాలకు గురజాడ ఇక్బాల్ కవులు శ్రీకారం చుట్టినవారు. ఆంధ్ర సాహిత్యానికి సంబంధించినంత వరకూ శ్రీశ్రీ, రమణారెడ్డి ప్రభృతుల వాదాన్నే శిన్నయ్యగారు చిలుకపలుకుగా వల్లిస్తున్నారు తప్ప, వారి వాదనలో క్రొత్తదనం కాని, సత్యవివేచన కాని లేదు. విశ్వనాథ మార్గమూ వద్దు. శ్రీశ్రీ మార్క్సు మార్గమూ వద్దు. మనకు మనమే ఒక స్వతంత్రమైన ఆలోచనా మార్గాన్ని ఏర్పరచుకొందాం, ఇంకా శిన్నయ్యగారు ఈ స్వతంత్రాలోచనా పద్ధతి కలపడలేదు.

"ఈక కలంనుంచి షేఫర్ కలందాకా" అన్న తమ వ్యాసంలో గోరాశాస్త్రిగారు వెయ్యిసంవత్సరాలుగా సాగుతూ వచ్చిన ఆంధ్రసాహితీ స్రవంతిని గూర్చి పురాణ మార్గంలోనే సింహావలోకనం చేశారు. చెప్పిన పద్ధతిలోకాని, విషయంలోకాని నూత్నత్వంలేదు. "సమకాలీన తెనుగు సాహిత్యంలో విమర్శనారీతులు" అన్న శ్రీ డి. అంజనేయులు వ్యాసం, ఏ విషయంలో చూసినా అసమగ్రంగానే వుంది. కొందరు ఆంగ్ల విమర్శకులను ఉదహరించి రామలింగారెడ్డిగారి కవితత్త్వవిచారమున ప్రస్తావించడం తప్ప అంజనేయులుగారు, విశ్వనాథ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, నండూరి బంగారయ్య, డాక్టర్ జి. వి. కృష్ణారావ్ ప్రభృతులను మర్చిపోయారు. విమర్శను గురించిన వ్యాసంలో ఆరుద్ర, తిలక్, రాయప్రోలు, కృష్ణశాస్త్రిగార్లను స్మరించడం పాఠపరిచయాలను మరొక్కసారి జ్ఞాపకం చేసుకోవడం తప్ప మరేమీకాదు. యువకు లనేకమంది చక్కని విమర్శనములను వెలయిస్తుండగా, డాక్టర్ శ్రీపాద, ఆర్. ఎస్. సుదర్శనం, అమరేంద్ర వంటివారు మార్గదర్శకులై వుండగా వారిని వదలివేయడం క్షంతవ్యంకాదు. "ఆంధ్రసాహిత్యంలో ఆధునికత, సంప్రదాయం" అనేవ్యాసంలో కె. రామలక్ష్మిగారు, కొందరు రచయిత్రులను రాచకొండను, కొడవటిగంటిని ప్రస్తుతించిపరామర్శించడంతప్పమరేమీచేయ

ఆటలు

క్రీడోపాధ్యాయులకి తగిన గుర్తింపు అవసరం



విశ్వవిద్యాలయ జీవితంలో ప్రముఖ పాత్ర వహించే ఆటల విషయంలో మద్రాసు విశ్వవిద్యాలయం ఒక ముఖ్యమైన నిర్ణయాన్ని తీసుకున్నది. సైదాపేటలో ఉన్న వై.ఎం.సి.ఎ.కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో వచ్చే విద్యా సంవత్సరంనుంచీ ఆటలలో ఒక డిగ్రీ కోర్సుని ప్రవేశపెట్టడానికి గ్రాంట్ విషయమై మద్రాసు విశ్వవిద్యాలయం నిర్ణయాన్ని తీసుకున్నది.

ఆటల విషయాల్ని బోధించడంలో నిపుణుడైన హెచ్. సి. బక్ కాలంనుంచి దేశంలోని విద్యార్థులనే కాకుండా సిలోన్ విద్యార్థులని కూడా ఆకర్షించడంలో ప్రఖ్యాతి గాంచిన ఈ కళాశాలకి యిది ఆనంద దాయకమైన విషయం.

విద్యార్థులని విద్యాభ్యాసంలో ముఖ్యభాగమైన ఆటలలో ఆరితేరేవిధంగా రూపొందించే క్రీడోపాధ్యాయులకి తగిన గుర్తింపు లభించడం లేదు. ఆరోగ్యవంతం అయిన శరీరం లేకుండా ఎంత తెలివితేటలు ఉన్నా అంతగా ప్రయోజనం లేదు. తెలివికితోడు ఆరోగ్యం కూడా అమరితే విద్యార్థికి అంతకంటే కావలసిందేమిటి? ఆరోగ్యకరమైన క్రీడలలో విద్యార్థులకి తర్ఫీదు యిచ్చే క్రీడోపాధ్యాయులకి తగిన గుర్తింపు లభించడం ఎంతైనా అవసరం.

ప్రాథమిక పాఠశాల నుంచీ విద్యార్థులకి ఆటలని డ్రిల్‌మాష్టర్లు నేర్పుతారు. కాని విద్యార్థులకి మాత్రం ఆటల పీరియడ్ ఎప్పుడో చివర ఉంటుంది కాబట్టి దానికి హాజరు కాకుండా తప్పించుకోడానికి పిదో మార్గాన్ని కనిపెడతారు. కాని చదువు కంటే తమపై ఎంతో ప్రభావాన్ని కలిగి ఉన్న ఆటలను తాము విస్మరిస్తున్నామని వాళ్లకి అప్పుడు తెలియదు. వాళ్లలో చాలా భాగం పుస్తకాల పురుగులుగా తయారవడం మనకి తెలిసిందే. పిల్లలని వ్యాయామక్రీడలలో పాల్గొనే విధంగా చేయడమే కాకుండా వారికి యిష్టమైన సిద్ధైనా ఒక ఆటలో పాల్గొనేవిధంగా వారిని ఒత్తిడి చేయాలి. ఈ విషయంలో తల్లిదండ్రుల బాధ్యత ముఖ్యంగా ఉండాలి, మిగతాది ఉపాధ్యాయులది.

ఈ విషయంలో అలక్ష్యానికి విద్యా సంస్థలని కూడా తప్పుకోవాల్సిందే. కాలేజి ఫీజుతో బాటు ప్రతి విద్యార్థినుంచీ ఆటల కోసం కొంత వసూలు చేస్తారు. అయితే ప్రతి విద్యార్థి ఆటలలో పాల్గొంటున్నాడా అన్న విషయం పట్టించుకునేది మాత్రం లేదు.

ఆటలు నేర్పే ఉపాధ్యాయులచే రూపొందింపబడిన మద్రాస్ స్టేట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఒక కోరికని కోరింది. కాలేజీలలో క్రీడలు నేర్పే వారిని కనీసం లెక్చరర్‌లుగా గుర్తించమని ఆ సంఘం కోరింది. విద్యా సంస్థలు వారికి ఒక హోదాని కల్పిస్తే తప్ప క్రీడా సంబంధమైన విషయాలలో వారి మాటకు విలువ ఉండదు.

మద్రాసులోని కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గుర్తింపబడటం వల్ల విద్యార్థులలో ఆటల విషయంలో ముమ్ముందు ఆసక్తి కలుగుతుందని ఆశించవచ్చు. ఇతర విశ్వవిద్యాలయాలు కూడా యిలాంటి విధానాలని అవలంబించి దేశంలోని యువతరం శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందేందుకు దోహదం చేస్తాయని ఆశిస్తున్నాను.

—కె. ఎస్. నరసింహన్

పుస్తకాలు

లేక పోయారు టి ఎస్ ఇలియట్ వ్రాసిన "Tradition and individual Talent" అన్న వ్యాసాన్ని, చదివి అర్థంచేసుకొని, తమఇష్టా నిష్ఠ ములతో సంబంధం లేకుండా, సంప్రదాయం సాహిత్యంలో ఎట్లా ప్రతిఫలిస్తుందో రచయిత రచనా మార్గాన్నెట్లా ప్రభావితం చేస్తుందో తెలుసుకుని ఆ తర్వాత ఆమె ఆ వ్యాసరచన చేసి వుండవలసింది ఈ దృష్ట్యా పరిశీలిస్తే, "ఆంధ్రకవిత్వంలో ఆధునికత" అన్న అమరేంద్రగారివ్యాసం కూడా అసమగ్రంగా, కేటలాగ్ ఇచ్చినట్లుగా వున్నది అయినప్పటికీ తెనుగును గురించి ఆంగ్లంలో వున్న వ్యాసాల్లో కెల్లా అది కాస్త గ్రుడ్డిలోమెల్ల పేర్లగణాంకాక, గుణాన్ని విశ్లేషించి చూపితే వారి వ్యాసం సుందరంగా వుండి వుండేది "ఆంధ్ర సాహిత్యంలో ఆధునికత" అన్న బుచ్చిబాబు గారి వ్యాసం ఆకీర్తిశేషుని ప్రతిభకు గీటురాయికాదు ఉర్దూకవిత్వంలో ఆధునికత, ఉర్దూ కథానికలో ఆధునికత, సమకాలీన ఉర్దూ సాహిత్యంలో విమర్శస్థితి, అన్న వ్యాసాలు ఉర్దూభాషతో పరిచయం లేనివారికి సదభిప్రాయం కల్గించేవిగా వున్నాయి ఏమైనా, ఈ ఆంగ్లసంపుటి కరదీపిక వంటిదేతప్ప, మహాకాంతిగోళంమాత్రం కాదు ఆంగ్ల రచనంకూడా సాఫీగాలేదు విషయంలో ఆధునికతను గురించి సంపాదకులు ఎంతటి వ్యగ్రభావాన్ని ప్రదర్శించారో, ఆంగ్ల వాక్య విన్యాసంలో కూడా అంతటి ఆధునికతనూ రచయితలు ప్రదర్శిస్తే బావుండేది తెలుగు, ఉర్దూ భాషా సంపదను ఆంగ్ల దర్పణంలో ప్రతిఫలింప చేసే ప్రయత్నం హార్దికంగా అభినందనీయం కాని అది దోషరహితంగా వ్యక్తిగత ఇష్టానిష్ఠ విరహితంగా సాగినప్పుడే సర్వులకూ శుభప్రదం.

—శ్రీరామచంద్రమూర్తి.

సరోజినీదేవి

రచన శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, క్రౌను సైజు 139 పేజీలు వెల 2 రూ దేశీబుక్ డిస్ట్రిబ్యూటర్సు, శరత్ బిల్డింగ్సు, విజయవాడ 2

భారత మహిళలలో అగ్రస్థానాన్ని ఆక్రమించి, విదేశీయుల మెప్పులను పొంది, అత్యున్నత పదవులు పొందిన నారీమణి సరోజినీ దేవి ఈమెచరిత్ర యిదివరలోనే అనేక భాషల్లో గ్రంథరూపంగా వెలువడింది చాలా రచనల్లో ఆమె కవయిత్రి అనీ జాతీయ నాయకురాలనీ మాత్రం చెప్పబడింది కాని ఆమె బహుముఖ సేవను గురించి తెలుసుకొనుటకు అవి ఉపయోగించవు చరిత్ర రచనలో సిద్ధహస్తులైన శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు ఆమెను గురించిన పెక్కు విషయాలను సంగ్రహించి యీ గ్రంథం రచించారు ఇందులో సరోజినీ దేవి వంశవృత్తాంతం మొదలుకొని మహాప్రస్థానం వరకు వుండే చరిత్రాంశాలూ, సంఘటనలూ ఉన్నవి. ఆమె గుణ, శీల స్వభావాదులు, చేసిన మహిళాసేవ, ఐక్యతకోసమైన కృషి, పంచ భారతీయుల సేవ, కాంగ్రెసులో వహించిన అపూర్వమైన పాత్ర, స్వాతంత్ర్యం కోసమైన పోరాటం, ఆంధ్రస్త్రీలకు సందేశం, బాపూజీతోడి ఛలోక్తులు మున్నగు విషయాలూ, ఆమె జీవితంలో జరిగిన సంఘటనలూ పాఠకుడికి ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయి. చక్కని భాషలో చిక్కని శైలిలో పొందికగా సాగింది యీ ఉత్తమ రచన అందువల్లనే యిది ఎప్పుడో ఆంధ్రభాషా సమితివారి బహుమానాన్ని కూడా సంపాదించి మూడుసార్లు ముద్రణ భాగ్యాన్ని పొందింది. సరోజినీదేవిని గురించి సంగ్రహరూపంలో సమగ్రంగా తెలుసుకోవాలంటే ఈ గ్రంథాన్ని చదవడమే మేలు ఇది బహుళ ప్రచారాన్ని పొంది ఎన్నో కూర్పులు అచ్చొత్తించగలదని నమ్మిక.

—అంగీరస

సాహితీప్రియ

ప్రతినెలా ఉత్సాహంగా వెలువడుతున్న సచిత్ర మాసపత్రిక కొలకలూరి సీరియల్‌తోపాటు సంపాదకీయం, ప్రఖ్యాత రచయితల కథలు, గేయాలు, వ్యాసాలు, ప్రశ్నావేదిక, చిత్రసాహితి మొదలైన సాహిత్య విలువగల శీర్షికలుంటున్నాయి గౌరవసంపాదకుడు శ్రీ కొలకలూరి సంపాదకుడు శ్రీ వి విజయరాఘవన్ 30 పేజీలు పత్రికవెల 40పైసలు. వివరములకు సాహితీప్రియ, గుల్జార్‌పేట, అనంతపురం. (ఆం ప్ర)

బాలసాహితి

(14వ పేజీ తరువాయి)


మంత్రిని చూశారు, ఆ వ్యక్తి మల్లన్న మంత్రి దుస్తులను ధరించిన మరొక సైనికుడు మాత్రమే.

సకలు మల్లన్న మంత్రిని మాత్రమే తాము బంధించ గలిగామని దక్షిణదేశపు సైనికులు గ్రహించేసరికి అసలు మల్లన్న మంత్రి దగ్గరి దారి గుండా చక్రవర్తి నగరాన్ని చేరుకొన్నాడు.

తరువాత చక్రవర్తి సైనికులతో కలసి తన రాజ్యానికి తిరిగివచ్చాడు మల్లన్నమంత్రి. తమ సైన్యంలో చేరిన దక్షిణదేశపు సైనికులనందర్నీ బంధించి మల్లన్న మంత్రి వారిని తగినట్లుగా దండించారు.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

తలనొప్పి?




అవేదన్



తీసుకొని చిటికిలో పోగొట్టండి

SQUIBB
SARABHAI CHEMICALS

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కుకు చిహ్నం. దీని లైసెన్సు ...దారుడు శారాభాయ్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్,



ఆశ్చర్యకరమైన "ఎపెప్" కల అవేదన్ తలనొప్పి, జలుబు, ఫ్లూ యితర శరీర నొప్పులను త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా నివారణచేస్తుంది.

Shilpi SC 51A/67 Tel


తప్పక చూడండి!
ఇంటింటా, ప్రతినిత్యం జరిగే సంఘటనలతో "ఇది మన యింటి కథా"
అని పించే భ్రమతో "ఆహా! ఎంత కరుణామయ గాథ" అని అందరూ
చెమ్మగిల్లిన కళ్లతో చూచి, చివరకు ఆనంద బాష్పాలతో
ప్రశంసించే కథావస్తువు!
యస్.రంగారావు సమర్పించు శ్రీదేవి కంబైన్స్
చుట్టరికాలు
మాటలు: పాలగుమ్మి పద్మరాజు, సంగీతం: ఘంటసాల
కెమెరా: చిట్టిబాబు ఆర్ట్: వాలి, ఎడిటింగ్: బి.గోపాలరావు
నిర్వహణ: యస్.వి.సత్యనారాయణ-తోట రంగారావు
దర్శకత్వం: పేకేటి శివరామ్ B A, నిర్మాత: తోట సుబ్బారావు
ఆంధ్ర: జ్యోతి సీడెడ్: నవభారత్ నైజాం: దివ్యదత్తా